వాకిలి
గత వారంలోకలాన్ని తెరిస్తే

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 38, పేజీలు : 12 వెల : 6.50

## నాగాలాండ్‌లో బిజెపి కూటమికి ఎన్సీపి మద్దతు

9లో

## ఉక్రెయిన్‌పై 81 క్షిపణులతో రష్యా భారీ దాడి



### జైల్లో ఉన్న సిసోడియా

# మళ్లీ అరెస్టు

### బెయిల్ పిటిషన్ విచారణ దశలో మరోకేసుకింద అరెస్టు చేసిన ఇడి

**న్యూఢిల్లీ, మార్చి 9:** మద్యం కుంభకోణంలో సిబిఐ అరెస్టుచేసి ప్రస్తుతం తీహార్‌జైలులో ఉన్న మనీష్ సిసోడియాను మరో కేంద్ర దర్యాప్తుసంస్థ అరెస్టు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆయన్ను అరెస్టుచేస్తున్నట్లు ప్రకటించారు. వాస్తవానికి సిసోడియా బెయిల్ పిటిషన్ విచారణకు రానున్నతరుణంలో ఈ కీలకపరిణామం చోటుచేసుకుంది. రెండురోజులపాటు ఆయన్ను జైలులోనే విచారించిన ఇడి అధికారులు ఆయన్ను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త మద్యం విధానం రూపకల్పనలో చేతులు మారిన కోట్లాది రూపాయలను దారిమళ్లించారన్న అభియోగాలపై ఆయన్ను రెండురోజులపాటు ప్రశ్నించారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా రద్దుచేసిన ఈ పాలసీపై సిబిఐ ఇడి దర్యాప్తులకు సైతం ఆదేశాలు జారీచేయడంతో ఈ కుంభకోణంలో మహామహులందరి పేర్లు బయటికి వస్తున్నాయి.

సిబిఐ కోర్టునుంచి బెయిల్ పొందేందుకు పిటిషన్లు దాఖలుచేసిన తరుణంలో ఇడి అరెస్టు సిసోడియాకు మరింత సమస్యాత్మకం కానున్నది. శుక్రవారం ఆయన్ను మనీలాండరింగ్ కేసుల విచారణకోర్టులో హాజరుపరుస్తారు. అదేరోజు సిబిఐ కోర్టులో ఆయన బెయిల్‌పిటిషన్ విచారణకు రానున్నది. ప్రస్తుతం సిసోడియా తీహార్ జైలులో ≫2



గురువారం అహ్మదాబాద్‌లోని మోతెరా స్టేడియంలో సందడి చేసిన ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్

# సందడే సందడి..

### మోతెరా స్టేడియంలో భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించిన ఉభయ దేశాల పిఎంలు మోడీ, ఆల్బనీస్

**అహ్మదాబాద్, మార్చి 9:** భారత్,ఆస్ట్రేలియాలమధ్య అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభం అయిన నాలుగోటెస్టును రెండుదేశాల ప్రధాన మంత్రులు అర్థగంటసేపు వీక్షించారు. ప్రధాని మోడీతోపాటు భారత్ పర్యటనకు వచ్చిన ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ ఆల్బనీస్‌కూడా స్టేడియంకు వచ్చారు. ఇద్దరూ కలిసి మ్యాచ్ టాస్‌కి ముందు మైదానంలోప్రత్యేక వాహనంలో తిరుగుతూ ప్రేక్షకులకు అభివాదంచేసారు. వాస్తవానికి మోడీ, ఆంటోనిలు ఇరుజట్ల కెప్టెన్లతోకలిసి టాస్ వేస్తారన్న వార్తలు వచ్చాయి. కామెంట్రీ బాక్స్‌లోకూర్చుని కాసేపు మ్యాచ్ కామెంట్రీ కూడా చెప్తారన్న పుకార్లు వచ్చాయి. కానీ ఇద్దరూ టాస్‌కి ముందు మైదానంలోకి వచ్చారు. తర్వాత గ్యాలరీలోకూర్చుని కాసేపు మ్యాచ్‌ని వీక్షించారు. మ్యాచ్ మొదలైన అర్థగంట తర్వాత నరేంద్రమోడీ స్టేడియంనుంచి వెలుపలికి ≫2

# విశ్వనగరంగా విజయవాడ

### ● ఎత్తైన అంబేద్కర్ విగ్రహంతో పెరగనున్న నగర ప్రతిష్ట ● విగ్రహం తయారీకి 352 టన్నుల ఉక్కు,112 టన్నుల ఇత్తడి ● స్మృతివనంలో అత్యాధునిక కన్వెన్షన్ సెంటర్ ● విజయవాడలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణంపై సిఎం జగన్ సమీక్ష



**విజయవాడ,మార్చి 9,ప్రభాతవార్త ప్రతినిధి:** విశ్వవ్యాప్తంగా విజయవాడ నగరానికి ప్రత్యేక గుర్తింపును తీసుకుని వచ్చే రీతిలో భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మిస్తున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. అనుకున్నది అనుకున్నట్లు అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 నాటికి ఈ విగ్రహాన్ని విజయవాడ స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసే దిశలో నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. విగ్రహంతో పాటుగా స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. అత్యంత త్వరితగతిన ఈ విగ్రహం, స్మృతివనం విజయవాడ నగరానికే కాదు,రాష్ట్రానికి వన్నె తీసుకుని వచ్చే దిశలో తీర్చిదిద్దుతామన్నారు. విజయివాడలోని స్వరాజ్‌మైదానంలో 125 అడుగులు అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మిస్తున్నారు.విగ్రహ పీఠంతో కలిపి మరో 10అడుగులకు పైనే ఉండే విధంగా విగ్రహం రూపుదిద్దుకుంటుంది.ప్రపంచ నగరాల స్థాయిలో విజయవాడను చేర్చే విధంగా ఈ విగ్రహ నిర్మాణం జరుగుతుంది.

విస్తారమైన స్మృతివనం,రెండువేల మందికిపైగా కూర్చునే విధంగా ఇండోర్ ఆడిటోరియంను (కన్వెన్షన్ సెంటర్),గ్రంథాలయం,పలు స్మృతి అంశాల ప్రదర్శన, బహిరంగ సభా నిర్వహణకు అనువైన ప్రాంతాలను ఏర్పాటు చేసే ప్రణాళికను మైదానం ఏర్పాటు చేసే దిశలో ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తోంది. సమావేశంలో స్మృతివనంలో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అధికారులు సిఎం జగన్‌కు వివరించారు.పనులు అత్యంత వేగవంతంగా జరుగుతున్నాయని వారు సిఎం జగన్‌కు వివరించారు. అన్ని స్లాబు వర్కులు ఈ నెలాఖరు నాటికి పూర్తవుతాయని తెలిపారు. విగ్రహానికి సంబంధించి దాదాపుగా పనులు పూర్తి అయ్యే స్థితికి వచ్చాయని, ఎందుకంటే ఈ విగ్రహానికి సంబంధించిన విగ్రహ విడిభాగాలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. విగ్రహ విడి భాగాలు ఇప్పటికి సిద్ధంగా ఉన్నందున వీటిని ఒక్కొక్కటిగా అమర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పనిని ప్రారంభించి 13 దశల్లో విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. విగ్రహ నిర్మాణానికి 352 మెట్రిక్ టన్నుల ఉక్కు,112 మెట్రిక్ టన్నుల ఇత్తడిని వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విగ్రహం తయారీతో పాటు దాని చుట్టూ సివిల్ వర్క్స్, సుందరీకరణ, మైదానాన్ని ప్రధాన రహదారితో అనుసంధానం చేసే పనులను అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. విగ్రహం నిర్దేశిత లక్ష్యానికి పూర్తవుతుందని అధికారులు స్పష్టం చేసారు. అధికారుల వివరణకు స్పందన సిఎం జగన్ మాట్లాడుతూ అంబేద్కర్ చరిత్రగతిలో శాశ్వతంగా నిలిచిపోయే శాశ్వతమైన ప్రాజెక్టు అన్నారు. అందువలన విగ్రహ నిర్మాణంతో సహా మిగిలిన నిర్మాణాలు అంతే నాణ్యతతో ఉండాలన్నారు.స్మృతి వనంలో ఏర్పాటవుతున్న కన్వెన్షన్ సెంటరు కుడా అత్యంత ప్రధానమైనదన్నారు.నిర్మాణంలో నాణ్యతతో పాటుగా సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. అధికారులు పనులను సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు.పనుల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. అంబేద్కర్ ఎత్తయిన విగ్రహం, స్మృతివనం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను విశేషంగా ఆకర్షించే దిశలో ఉండాలన్నారు.రాజధాని విజయవాడ నగరం నడిబొడ్డున మనం నిర్మిస్తున్న ఈవిగ్రహం అధికసంఖ్యలో అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షిస్తుందన్న ఆంకాంక్షను సిఎం జగన్ వ్యక్తంగా చేసారు.భారత దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించడంతో పాటు చదువు విలువను, పరిశ్రమ విలువను తెలిపిన మహానీయుడు అంబేద్కర్ అన్నారు. ఆయన స్మృతులను విజయవాడ నగరంలోను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. పరిశోధక విద్యార్థులకు అంబేద్కర్ స్మృతివనం అధ్యయనానికి, ≫2



సిఎం జగన్‌నుంచి బిఫారాలు అందుకున్న అధికార పార్టీకి చెందిన ఏడుగురు ఎంఎల్‌సి అభ్యర్థులు

### ఎమ్మెల్సీ ఎన్నికలకు

# నామినేషన్లు దాఖలు

### వైఎస్సార్సీ అభ్యర్ధులకు బిఫారాలు అందజేసిన సిఎం జగన్

**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఎమ్మెల్యే కోటా నుంచి శాసనమండలికి పోటీ చేసే ఏడుగురు అభ్యర్దులకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి బిఫారాలను గురువారం అందజేసారు.రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్దుల ఎంపికకు కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 6వ నోటిఫికేషన్ విడుదలైంది.మార్చి 13 వరకు నామినేషన్ల స్వీకరణ,14న పరిశీలన,16వ తేది నామినేషన్లు ఉపసంహరణకు తుది గడువుగా కమిషన్ పేర్కొంది,మార్చి 23వతేదిన పోలింగ్, అదే రోజు కౌంటింగ్ కుడా జరుగనుంది. మార్చి25వ తేదితో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది. వైఎస్సార్సీ అభ్యర్థులుగా పెనుమత్స సురేష్, కోలా గురువులు, ఇజ్రాయిల్, మర్రి రాజశేఖర్, జయమంగళ వెంకటరమణ, పోతుల సునీత, చంద్రగిరి యేసురత్నంలను సిఎం జగన్ ప్రకటించారు. గురువారం వీరు నామినేషన్ దాఖలుచేసే ముందు సిఎం జగన్‌ను ఆయన మజిలీ కార్యాలయంలో కలుసుకున్నారు.అభ్యర్దులు ఏడుగురు సిఎం జగన్‌ను కలుసుకున్న తరువాత వారిని అభినందించిన ఆయన బిఫారాలను అందజేసారు. అనంతరంవారు మండలి ప్రాంగణానికి చేరుకుని ఎన్నికల అధికారికి నామినేషన్‌లు దాఖలుచేసారు.నామినేషన్ సందర్భంగా అభ్యర్థులతో ప్రభుత్వ సలహాదారులు సజ్జల, మంత్రి అంబటి, ఎంపీలు అయోధ్య రామిరెడ్డి పిల్లి సుభాష్‌చంద్రబోస్, లావు శ్రీకృష్ణదేవరాయలు,నందిగం సురేష్, ఎమ్మెల్యేలు గోపిరెడ్డి,నంబూరి శంకర్‌రావు,ఉండవల్లి శ్రీదేవి,దూలం నాగేశ్వరరావు,ఎమ్మెల్సీలు ఉమ్మారెడ్డి వెంకటశ్వర్లు,తలసిల రఘురామ్,జంగా కృష్ణమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### నేడు జంతర్‌మంతర్ వద్ద

# యధావిధిగా కవిత దీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి ,హైదరాబాద్, మార్చి9:** మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో భారత్ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుక్రవారం ఢిల్లీలో నిర్వహించ తలపెట్టిన దీక్షకు పోలీసులు అనుమతిచ్చారు. జంతర్ మంతర్ వద్ద దీక్షకు సాంకేతిక కారణాలతో పర్మిషన్‌రద్దు చేస్తున్నట్లు మధ్యాహ్నం పోలీసులు కవితకు సమాచారం అందించారు. దీంతో జాగృతి ప్రతినిధులు పోలీసులతో సంప్రదింపులు జరపగా... చర్చల అనంతరం దీక్షకు ఒకే చెప్పారు. ఈ మేరకు మౌఖికంగా అనుమతి ఇచ్చారు. పోలీసుల అనుమతి లభించడంతో జంతర్ మంతర్ వద్ద కవిత దీక్ష యధావిధిగా జరగనుంది.

### వార్డు, గ్రామ సచివాలయాల్లో

# 13,995 పోస్టులు ఖాళీ

**విజయవాడ,మార్చి 9,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని వార్డు,గ్రామ సచివాలయాల్లో 13, 995 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీటిని భర్తీ చేసేందుకు సన్నాహకాలను ప్రారంభించింది. వార్డు, గ్రామ సచివాలయాలను మరింత బలీయంగా తీర్చిదిద్దే క్రమంలో ఆయా విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని భావిస్తోంది.అంతేకాకుండా ఇప్పటి వరకు జాబ్‌చార్ట్ ఖరారు కానీ పోస్టులకు విధులపై దశాదిశను నిర్దేశనం చేయనున్నది. సాంఘిక సంక్షేమం పరిధిలోని సంక్షేమం-విద్య సహాయకులను ఎలా వినియోగించుకోవాలో నిర్ణయించే దిశలో చర్యలుచేపట్టింది. వ్యవసాయం, ఉద్యానం, విద్యుత్తు, అంగన్ వాడీ పోస్టుల జాబ్ చార్టులను సిద్ధం ≫2

### నైపుణ్యాభివృద్ధి స్కాంలో మరో కీలక నిందితుడు

# భాస్కర్ అరెస్టు

**విజయవాడ,మార్చి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఎపీఎస్ఎస్‌డీసీ) కుంభకోణంలో మరో కీలక నిందితునిగా ఉన్న సీమెన్ ఇండస్ట్రియల్ సాఫ్ట్‌వేర్ ప్రైవేటు లిమిటెడ్ మాజీ ఉద్యోగి జివిఎస్ భాస్కర్‌ను ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఆయన నివాసంలో సిఐడి అదుపులోకి తీసుకుంది. అనంతరం ఆయన్ని కోర్టులో హాజరు పరిచి ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తీసుకుని వస్తున్నారు.విజయవాడలోని సిఐడి కోర్టులో ఆయనను హాజరు పరుస్తారు., జివిఎస్ భాస్కర్‌తో పాటు ఈ కేసులో ఇప్పటి వరకు 8 మందిని సిఐడి అరెస్ట్‌చేసింది. ప్రాజెక్టు వ్యయాన్ని భారీగా పెంచేసి రూ.371కోట్ల ప్రజాధనాన్ని గత ప్రభుత్వ హయాంలో దారి మళ్లించినట్లు ఆరోపణ ≫2



గురువారం మదనపల్లెలో చేనేతలతో మాట్లాడుతున్న నారాలోకేష్

### టిడిపి అధికారంలోకి రాగానే

# చేనేతల సమస్యలు పరిష్కరిస్తాం

### జిఎస్‌టి ఎత్తివేసేలా కేంద్రంతో పోరాడుతాం

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్

**మదనపల్లె, మార్చి 9 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేనేత సమస్యలు అన్నీ పరిష్కారం చేయడంతో పాటు జిఎస్‌టి ఎత్తివేసేలా కేంద్రంతో పోరాడుతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తెలిపారు. నారాలోకేష్ చేపడు తున్న యువగళం పాదయాత్ర గురువారం అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెకు చేరింది. యువగళం పాదయాత్ర ఉదయం రూరల్ మండలంలోని కాశీరావుపేట నుంచి సిటిఎం మార్గం ద్వారా పట్టణ సమీపంలోని దేవతానగర్ వరకు సాగింది. మార్గమధ్యంలోని సిటిఎం వద్ద 500 కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా అక్కడ శిలాఫలకాన్ని ప్రారంభించారు.

అనంతరం ఎనుములవారిపల్లె వద్ద చేనేత కార్మికులతో ఏర్పాటు చేసిన సదస్సులో నారాలోకేష్ కార్మికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ముఖ్యంగా సమస్యలతో పాటు వారు చెల్లిస్తున్న పన్నులు, జిఎస్‌టి, పెన్షన్, మగ్గాలకు విధిస్తున్న పన్ను, ముడిసరుకుల ధరలు, సబ్సిడీలపై అడిగితెలుసుకొన్నారు. అనం ≫2

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఐక్య సంఘటన!

### టిడిపి వామపక్ష ప్రయత్నాలు ఫలించేనా?

### పిడిఎఫ్ అభ్యర్థులకు జనసేన మద్దతు

### ఏపిటిఎఫ్ అభ్యర్థులకు టిడిపి మద్దతు

### వైఎస్సార్సీ ఒంటరి పోరాటంలో నెగ్గుకొస్తుందా?

### ఈ నెల 13న ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు

**ఆర్.బోగేశ్వర్‌రెడ్డి /అనంతపురం**

రాష్ట్రంలో ఈ నెల 13న జరిగే పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఐక్య సంఘటన ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఐక్య సంఘటన ద్వారా అధికార వైఎస్సార్సీ అభ్యర్థులను ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఓడించాలని సరికొత్త వ్యూహరచన చేస్తున్నారు. ఎపిటిఎఫ్, ఎస్‌టియు, యుటిఎఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాల కింద పని చేసే ఉపాధ్యా ఓట్లు చీలకుండా ఆ ఓట్లు అన్ని టిడిపి, పిడిఎఫ్, ఏపిటిఎఫ్ (257) పక్షాన ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు ఆ ఓట్లు పడే విధంగా ఐక్య సంఘటన ఏర్పాటు చేసేందుకు చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలు ఓ కొలిక్కి తీసుకొచ్చి అందరి ఆమోదంతో నిర్ణయాన్ని బహిరంగంగా ప్రకటించాలని ముఖ్యులు భావిస్తున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కొందరు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిడిఎఫ్ నాయకులు సమాలోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తదితరులు కూడా ఈ చర్చల్లో కీలక పాత్ర వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఐక్య సంఘటన ఏర్పాటు అయితే మొదటి రెండవ ప్రాధాన్యత ఓట్లు ఓ పథకం ప్రకారం వేసే విధంగా ప్లాన్ రూపొందించి ప్రచారం చేయాలని నేతలు భావిస్తున్నట్లు సమాచారం. ఉదాహరణకు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఎన్నికల్లో టిడిపి సానుభూతి పరులు మొదటి ప్రాధాన్యత ఓటును టిడిపి అభ్యర్థికి వేసి రెండో ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థులకు వేయాలని ఓ ప్రతిపాదన.

అలాగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో పిడిఎఫ్ అనుకూల ఓటర్లు మొదటి ఓటును పిడిఎఫ్ అభ్యర్థికివేసి రెండవ ఓటును టిడిపి అభ్యర్థికి వేయాలని ప్రతిపాదన. ఇదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి జరిగేఎన్నికల్లో రెండో ప్రాధాన్యత ఓటును టిడిపి మద్దతు దారులు, పిడిఎఫ్ మద్దతు దారులు రెండవ ఓటును ఏపిటిఎఫ్ (257) అభ్యర్థికి వేయాలని ప్రతిపాదిస్తున్నారు. పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ≫2

# నాపై చర్యలొద్దు.. సిబిఐని ఆదేశించండి

### హైకోర్టులో ఎంపి అవినాష్‌రెడ్డి పిటీషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి9:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో సిబిఐ లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో ఇప్పటికే పలువురిని ప్రశ్నించిన సిబిఐ నిజానిజాలే లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ కేసులో ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపి వైఎస్ అవినాష్ శుక్రవారం ఉదయం 11 గంటలకు సిబిఐ ఎదుట విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అవినాష్‌రెడ్డి తెలంగాణ హైకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. తనను సిబిఐ అధికారులు విచారించే సమయంలో ఆడియో,వీడియో చిత్రీకరణ జరిపేలా ఆదేశించాలని పిటీషన్‌లో ఆయన కోరారు. తీవ్రమైన చర్యలు తీసుకోకుండా సిబిఐని ఆదేశించాలని అవినాష్‌రెడ్డి పిటీషన్‌లో పేర్కొన్నారు. విచారణ సందర్భంగా తనతో పాటు న్యాయవాదిని కూడా అనుమతించాలని, సిబిఐ నమోదు చేసిన వాంగ్మూలం ప్రతిని ఇచ్చేలా ఆదేశించాలని ఆయన కోరారు. 160 సిఆర్‌పిసి నోటీస్ ఇచ్చారు కాబట్టి సిబిఐ ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని పిటీషన్‌లో అవినాష్‌రెడ్డి కోరారు. దస్తగిరి అక్కడ... ఇక్కడ విని చెప్పిన మాటల ఆధారంగానే సిబిఐ విచారణ కొనసాగుతోందని,నాకు వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యాధారాలు లేకపోయినప్పటికీ ఈ కేసులో నన్ను ఇరికించే ప్రయత్నం జరుగుతోందని అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు.

వివేకా హత్య కేసులో దర్యాప్తు అధికారి పనితీరు పక్షపాతంగా ఉందని, వివేకా హత్య ఎలా జరిగిందో ముందుగానే నిర్ణయించుకుని అదే కోణంలో విచారణ చేస్తున్నారని, తప్పుడు సాక్ష్యాలు చెప్పేలా విచారణాధికారి కొందరిపై ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. విచారణలో చెప్పిన విషయాలను కూడా విచారణ అధికారి మార్చేస్తున్నారని ఆయన పిటీషన్‌లో వెల్లడించారు.




అహ్మదాబాద్‌లో గురువారం భారత్, ఆస్ట్రేలియా నాలుగవ టెస్ట్ మ్యాచ్‌కు వచ్చిన ఉభయ ప్రధానులు మోదీ, అల్బెనీస్

# ఒకరిద్దరి చేతుల్లోనే దేశ సంపద

## భారీ బహిరంగసభలో ఛత్తీస్‌గఢ్ సిఎం భూపేష్ భఘేల్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి పాలనలో దేశ సంపద ఒకరిద్దరి చేతుల్లోకే వెళ్లిందని ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ భఘేల్ విమర్శించారు. నిరంకుశ పాలన నుంచి పేదలు, రైతులు, నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు విముక్తి కలగాలని తెలిపారు. ప్రజా సంక్షేమ తెలంగాణ ఏర్పాటు దిశగా కాంగ్రెస్‌పార్టీ అడుగులు వేస్తోందన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్ర 23వ రోజు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం కొనసాగింది. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో భారీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. ఈ భారీ బహిరంగ సభలో ఛత్తీస్ ఘడ్ సిఎం భూపేష్ భఘేల్, కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్, ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావ్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎంపి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ బహిరంగ సభలో సిఎం భూపేష్ భఘేల్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చినా నిరుద్యోగులకు ఎలాంటి ఉపాధిఅవకాశాలు లభించలేదన్నారు. కెసిఆర్ కుటుంబానికి మాత్రం తెలంగాణలో ఉపాధి లభించిందని ఎద్దేవా చేశారు. కుటుంబ పాలనకు బిఆర్ఎస్ పార్టీ మోడల్‌గా మారిందన్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో రైతులకు మద్దతు ధర కల్పించి వారి జీవితాల్లో కాంగ్రెస్ వెలుగులు నింపిందన్నారు. దేశ, రాష్ట్రాల భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రాల్లో అధికారంలోకివస్తే అన్ని వర్గాల ప్రజలకు, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు. ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావ్ ఠాక్రే మాట్లాడుతూ సోనియాగాంధీ కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో తెలంగాణ ఇస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సబ్బండ వర్గాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాలను ముందుకు తీసుకెళ్లేందుకు సోనియా తెలంగాణ ఇచ్చారన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అన్యాయాలు, అక్రమాలే కనిపిస్తున్నాయన్నారు. దేశంలో మోదీ, రాష్ట్రంలో కెసిఆర్‌లు ఇద్దరూ దొందూ దొందే అని ఎద్దేవా చేశారు.

# విశ్వనగరంగా విజయవాడ

≫ అవగాహన కల్పించే పలు అంశాలతో అందుబాటులో ఉంటుందన్నారు.కులరహిత సమాజం కోసమే బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.భారత దేశాన్ని విశ్వప్రపంచం అత్యంత శ్రేయస్కరంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారన్నారు.రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతాంశాలను అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు.కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకొల్పేందుకు బాబా సాహెబ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితోనే పేదరిక నిర్మూలన అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్ని ఆదర్శనీయంగా తీసుకున్నాయన్నారు. రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు.మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ వర్గాల హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికీ ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు.ఎస్సీ,ఎస్టీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు.తప్పుచేసిన వారు తమ వారైనా సరే.సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు. అణగారిన వర్గాల పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారం. హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టపరిధిలో 15శాతం వరకు కేసులు తగ్గాయన్నారు. తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు.ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహరించిందన్నారు.అయితే తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటుం దన్నారు. డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ప్లానింగ్ ఎక్స్ఆఫీషియో సెక్రటరి జి.విజయ్‌కుమార్, సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ హర్షవర్ధన్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ జి.సృజన,విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నేడు హైదరాబాద్‌లో బిజెపి భరోసా దీక్ష

**హైదరాబాద్ మార్చి 9 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ మహిళా గోస- బిజెపి భరోసా పేరుతో మహా దీక్షకు సిద్ధమైంది. సిఎం కెసిఆర్ పాలనలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టడంతో పాటు గత తొమ్మిది సంవత్సరాలలో కెసిఆర్ కుటుంబం మహిళలను చేసినమోసాలను, ద్రోహాన్ని తెలంగాణ సమాజంతో పాటు యావత్ దేశానికి తెలిసేలా చేయడమే లక్ష్యంగా ఈ దీక్ష చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. గురువారం గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన మహిళా మోర్చా నేతలతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మహిళా గోస బిజెపి భరోసా దీక్ష చేయాలని నిర్ణయించారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతితో పాటు మహిళా మోర్చా నాయకులంతా ఈ దీక్షలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ 2014 నుండి కెసిఆర్ కుటుంబమే అధికారంలో ఉందన్నారు. అంతకుముందు యుపిఏ హయాంలో కెసిఆర్ కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు. కానీ ఏ రోజు మహిళా బిల్లుపై నోరు మెదపలేదన్నారు. పార్లమెంటులో మహిళా బిల్లుపైగాని, మహిళా సమస్యలపైగాని స్పందించలేదన్నారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:09/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 252816
2nd Prize Rs.7000/- 56013
3rd Prize Rs.3500/-
06006 08264 22223 44736 44898
69987 75552 83297 92522 95621
4th Prize Rs.200/-
0876 2234 4039 4090 6365 6953 8826
8874 9359 9822
5th Prize Rs.100/-
1156 1647 3951 4840 5571 5959 6066
6082 7343 9993
6th Prize Rs.50/-
0211 1330 2882 4613 6335 7745 9008
0238 1658 2891 4669 6474 7762 9282
0350 1686 2898 4767 6665 7766 9435
0483 1734 3103 4790 6744 7801 9580
0621 1815 3275 4791 6745 7844 9693
0636 1862 3288 4792 6747 8004 9694
0660 1987 3299 4867 6776 8006 9794
0737 2106 3307 4940 7130 8103 9850
0862 2168 3329 5079 7356 8425 9875
1056 2233 3501 5516 7358 8432 9933
1070 2523 3534 5582 7421 8464
1081 2544 3610 5596 7429 8482
1109 2600 3690 5605 7431 8514
1195 2664 4025 6007 7465 8597
1303 2866 4068 6325 7498 8811

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 189935
2nd Prize Rs.7000/- 38894
3rd Prize Rs.3500/-
05292 10976 19143 25240 40050
44000 49793 59404 91762 96430
4th Prize Rs.200/-
1324 1540 1944 4135 5093 5714 8899
9409 9694 9726
5th Prize Rs.100/-
0399 0703 1700 2994 3826 3834 4347
8272 8587 9882
6th Prize Rs.50/-
0115 1592 3358 4871 6241 8287 9259
0118 1623 3414 4919 6279 8321 9288
0288 1749 3441 5049 6294 8356 9484
0342 1816 3510 5072 6305 8449 9494
0587 1952 3987 5082 6353 8474 9522
0635 1966 4103 5134 6385 8680 9554
0645 2242 4159 5201 6484 8690 9654
0742 2301 4189 5324 6767 8697 9880
1015 2358 4379 5570 6786 8749 9903
1127 2363 4392 5588 6984 8759 9997
1214 2496 4419 5653 7073 8781
1304 2756 4512 5837 7253 8871
1358 2851 4567 5839 7316 8909
1421 2940 4789 5974 7367 8940
1457 3057 4869 6233 7602 9211

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:09/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 451748
2nd Prize Rs.7000/- 68884
3rd Prize Rs.3500/-
02383 10417 11520 13991 32016
35975 44460 47123 60989 98790
4th Prize Rs.200/-
0985 1845 2450 2591 4316 4786 5341
7357 7832 9375
5th Prize Rs.100/-
0145 2538 3006 4035 4736 7226 8553
9913 9949 9986
6th Prize Rs.50/-
0055 1570 2785 5130 6670 7634 9557
0144 1577 2922 5329 6712 7650 9560
0301 1734 2951 5362 6863 8029 9605
0547 1819 3214 5673 6906 8265 9615
0592 2106 3236 5696 6914 8341 9628
0705 2115 3579 5852 6939 8380 9629
0736 2211 3768 5883 7026 8502 9638
0793 2314 3806 5958 7127 8519 9768
0835 2447 3832 5989 7137 8982 9789
1012 2475 3860 5997 7138 9069 9960
1164 2551 3912 6112 7165 9153
1350 2597 4340 6233 7436 9222
1423 2610 4436 6384 7455 9303
1433 2675 4495 6448 7507 9424
1555 2783 5058 6549 7579 9527

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 637392
2nd Prize Rs.7000/- 39865
3rd Prize Rs.3500/-
16113 25226 26316 31286 37529
78177 81867 83980 87397 94776
4th Prize Rs.200/-
0957 2633 2957 4105 4139 4650 6131
7587 9310 9785
5th Prize Rs.100/-
0133 0475 3778 4066 4567 6082 6513
8017 9066 9533
6th Prize Rs.50/-
0120 1784 3602 5136 6722 8146 9373
0181 2053 3616 5187 6765 8275 9515
0294 2116 3634 5460 6809 8296 9519
0337 2189 4058 5580 6837 8419 9561
0686 2332 4079 5663 7015 8558 9622
0703 2436 4152 6041 7193 8651 9702
0723 2615 4187 6121 7243 8680 9852
0740 2663 4203 6185 7341 8733 9898
0748 2927 4354 6324 7378 8819 9904
0785 2947 4536 6411 7428 8941 9972
0965 3013 4587 6468 7488 9070
0994 3147 4609 6539 7623 9141
1046 3318 4674 6555 7632 9318
1049 3359 4794 6585 7925 9351
1077 3375 4841 6638 8131 9359

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:09/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 156324
2nd Prize Rs.7000/- 37848
3rd Prize Rs.3500/-
10656 36440 44718 64743 67735
67979 78863 87501 88898 91375
4th Prize Rs.200/-
3499 3953 4178 4787 7287 7956 9256
9424 9631 9916
5th Prize Rs.100/-
3469 4099 4156 4336 5579 5898 6251
6984 7922 8464
6th Prize Rs.50/-
0119 2079 3507 4421 5510 7025 8913
0164 2222 3692 4530 5774 7028 8926
0268 2267 3710 4651 5833 7039 9132
0548 2329 3719 4756 5837 7257 9206
0550 2425 3774 4831 5992 7430 9281
0608 2491 3884 4968 6052 8068 9575
0614 2603 3894 5056 6101 8111 9616
0835 2699 4026 5105 6137 8166 9761
0894 2743 4114 5137 6222 8179 9812
1073 2917 4131 5235 6271 8188 9894
1180 3260 4166 5387 6467 8260
1324 3344 4172 5403 6508 8330
1413 3379 4264 5411 6816 8364
1928 3436 4278 5462 6956 8484
2078 3473 4330 5484 6987 8772

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 469587
2nd Prize Rs.7000/- 58467
3rd Prize Rs.3500/-
01241 12338 15739 35542 37162
42848 42898 43984 46532 71302
4th Prize Rs.200/-
0109 3322 3457 4520 4904 4995 6484
6624 7683 7697
5th Prize Rs.100/-
1250 2759 4414 4772 5534 6047 6553
7018 7040 7689
6th Prize Rs.50/-
0031 1191 2999 4392 5381 6921 8809
0126 1233 3010 4393 5637 6943 9262
0236 1572 3159 4404 5670 7083 9278
0244 1627 3423 4436 5812 7170 9510
0248 1698 3605 4443 5900 7176 9642
0258 1839 3630 4456 5966 7274 9659
0397 1977 3646 4700 5986 7384 9672
0589 2141 3654 4847 6051 7650 9894
0645 2252 3808 4925 6232 7878 9949
0713 2400 3833 4930 6449 7956 9988
0937 2462 4017 4935 6540 8001
0974 2677 4061 4973 6547 8019
1137 2756 4211 5047 6621 8097
1170 2781 4337 5183 6893 8654
1180 2836 4372 5204 6906 8718

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:09/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 335112
2nd Prize Rs.7000/- 10463
3rd Prize Rs.3500/-
06472 28037 43292 49669 54988
60881 75658 77013 85882 91462
4th Prize Rs.200/-
0561 1242 6293 6927 7407 7607 7651
9220 9228 9617
5th Prize Rs.100/-
1047 1173 2346 7223 7653 8118 8121
8129 8232 8675
6th Prize Rs.50/-
0158 1933 3772 4905 6593 7952 9330
0243 1962 3840 4993 6708 8054 9448
0313 1994 3913 5141 6772 8080 9572
0364 2046 4116 5145 7016 8146 9647
0544 2228 4127 5374 7144 8152 9775
0629 2249 4214 5462 7153 8154 9871
0644 2580 4252 5535 7498 8235 9879
0851 2614 4336 5582 7518 8352 9959
0946 2672 4365 5646 7573 8385 9977
1189 2841 4397 6027 7706 8421 9999
1258 2939 4436 6160 7734 8477
1502 3302 4472 6298 7769 8879
1547 3479 4579 6326 7870 8901
1656 3639 4640 6568 7913 9012
1711 3709 4832 6584 7923 9153

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 578418
2nd Prize Rs.7000/- 18045
3rd Prize Rs.3500/-
13880 46735 53549 60000 62678
64399 82504 86020 99199 99254
4th Prize Rs.200/-
1289 1798 3249 3683 5462 6437 7736
7879 8682 9124
5th Prize Rs.100/-
1749 2317 3524 4779 4825 6452 6489
8027 9134 9759
6th Prize Rs.50/-
0147 1516 3056 5037 6929 8301 9133
0226 1576 3176 5558 7010 8427 9177
0256 1638 3713 5805 7086 8447 9236
0657 1660 3810 5990 7417 8471 9241
0722 1682 3875 6047 7476 8659 9316
0781 2036 3878 6123 7543 8676 9459
0790 2127 3968 6209 7575 8775 9775
0928 2181 4200 6296 7685 8780 9841
0945 2401 4342 6332 7733 8820 9928
1010 2668 4510 6454 8015 8865 9991
1075 2699 4541 6628 8049 8899
1109 2712 4726 6706 8053 9024
1221 2804 4750 6823 8097 9060
1308 2891 4829 6864 8177 9079
1384 2966 4880 6895 8190 9122

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:09/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 844335
2nd Prize Rs.7000/- 22712
3rd Prize Rs.3500/-
14485 15282 17587 45824 55523
72179 74633 89246 98951 99840
4th Prize Rs.200/-
0907 3051 4206 4560 5464 6967 7659
8253 9220 9621
5th Prize Rs.100/-
0249 2314 3477 3513 3557 4925 5379
6655 7013 7294
6th Prize Rs.50/-
0059 1744 2839 3850 5500 6825 8462
0149 1894 2876 3915 5526 6896 8521
0169 2058 2902 4157 5543 7103 8630
0189 2145 2960 4232 5546 7188 8947
0317 2148 2977 4356 5689 7226 9244
0485 2233 3081 4475 5701 7349 9274
0817 2526 3098 4497 5742 7669 9436
0876 2540 3140 4557 5809 7794 9753
0987 2542 3207 4585 5841 7866 9958
1023 2606 3438 4682 6018 7890 9973
1254 2627 3495 4868 6024 8125
1533 2644 3582 4897 6087 8202
1568 2781 3594 4904 6520 8365
1591 2802 3713 5127 6618 8373
1617 2836 3734 5172 6778 8422

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 662646
2nd Prize Rs.7000/- 48424
3rd Prize Rs.3500/-
00401 05222 15332 25082 25722
31149 44716 54229 84951 87486
4th Prize Rs.200/-
1390 1707 2645 3181 4053 4678 5273
6559 7872 7897
5th Prize Rs.100/-
0294 1919 2751 4435 4919 5295 5677
6604 8326 9360
6th Prize Rs.50/-
0186 1487 3229 4274 5439 6809 9018
0262 1551 3269 4381 5572 6830 9131
0310 1830 3428 4428 5600 6833 9181
0476 1857 3680 4484 5639 6851 9208
0554 1942 3685 4536 5676 6983 9257
0590 2148 3718 4555 5809 7199 9271
0680 2154 3752 4796 5824 7205 9282
0704 2313 3872 4821 5984 7332 9420
0715 2540 3887 4830 6017 7557 9774
0889 2547 3963 4978 6050 7822 9844
0927 2702 4100 5010 6279 7833
1081 2713 4126 5052 6338 7987
1249 2721 4163 5099 6449 8349
1298 2814 4187 5149 6469 8551
1333 2826 4218 5265 6641 8898

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:09/03/23

SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 173834
2nd Prize Rs.7000/- 51245
3rd Prize Rs.3500/-
16381 16789 27320 38449 49131
51808 62914 73712 84894 95640
4th Prize Rs.200/-
0784 1036 1094 3787 4611 5870 5895
6269 8057 8373
5th Prize Rs.100/-
0624 1177 3003 4236 4810 4963 5354
7137 8190 8285
6th Prize Rs.50/-
0015 1178 2879 4925 5898 7379 8944
0024 1317 3148 5011 5986 7734 9057
0244 1574 3368 5018 6006 7884 9066
0270 1628 3571 5115 6198 8003 9075
0500 1721 3830 5120 6305 8039 9345
0680 1878 3904 5246 6327 8092 9363
0707 1915 3996 5282 6606 8110 9537
0768 2190 4035 5346 6663 8145 9606
0802 2207 4123 5381 6712 8187 9634
0876 2353 4462 5579 6803 8648 9786
0936 2421 4517 5654 6841 8652
0938 2483 4535 5701 7013 8699
0943 2583 4637 5736 7115 8761
0986 2600 4691 5738 7267 8783
1014 2795 4913 5844 7312 8854

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 315130
2nd Prize Rs.7000/- 94392
3rd Prize Rs.3500/-
15586 26531 37355 37944 48546
59301 59930 61926 72648 83930
4th Prize Rs.200/-
2022 2309 3169 3295 6014 7302 7827
7831 8353 8414
5th Prize Rs.100/-
1937 2218 3061 3101 4830 8341 9351
9628 9781 9959
6th Prize Rs.50/-
0028 1413 3506 4947 6572 8220 9297
0064 1521 3517 4971 6643 8287 9307
0165 1603 3730 5146 6784 8322 9525
0557 1906 3774 5228 7167 8361 9600
0583 2334 3876 5360 7196 8382 9626
0712 2397 4058 5515 7220 8453 9627
0754 2554 4239 5533 7230 8470 9868
0796 2789 4311 5723 7356 8534 9960
0800 2956 4322 5940 7419 8663 9980
0910 3033 4424 6142 7482 8717 9994
0963 3065 4538 6332 7548 8837
1058 3292 4716 6365 7724 8954
1117 3336 4763 6380 7813 9007
1231 3393 4881 6421 7847 9046
1335 3471 4942 6505 7852 9262



రాష్ట్రపతి ముర్ముకు విమానాశ్రయంవద్ద స్వాగతం పలుకుతున్న పంజాబ్ సిఎం మాన్, తదితరులు

# సందడే సందడి..

≫ వచ్చేసారు. మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత్ జట్టుకి మోదీ స్టేడియంలో ఉన్నప్పుడే ఆసీస్ ఫస్ట్ వికెట్‌తీసే ఛాన్స్ వచ్చింది. కానీ వికెట్ కీపర్ కెఎస్‌భరత్ అవకాశాన్ని చేజార్చాడు. ఫాస్ట్‌బౌలర్ ఉమేష్ యాదవ్ బౌలింగ్‌లో ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఇచ్చిన క్యాచ్‌ని భరత్ నేలపాలుచేసాడు. దాంతోమోదీ నిరాశతో స్టేడియం బయటికి వెళ్లిపోయారు. మ్యాచ్‌కి ముందు భారత ఆటగాళ్లను ప్రధానిమోదీకి కెప్టెన్ రోహిత్‌శర్మ పరిచయం చేయగా రోహిత్‌కి టీమిండియా టెస్టు క్యాప్‌ని మోదీ అందజేసారు. కాగా స్టేడియంకు వచ్చిన ఇద్దరుప్రధానులను బిసిసిఐ ఘనంగా సత్కరించింది. బిసిసిఐ తరుపున అధ్యక్షుడు రోజర్‌బిన్నీ ఆసీస్ ప్రధానికి ప్రత్యేక మెమెంటోను అందచేసారు. బిసిసిఐ కార్యదర్శి జైషా ప్రధాని మోదీకి జ్ఞాపికను అందించారు. ఇరుదేశాలమధ్య 75 ఏళ్ల స్నేహబంధానికి గుర్తుగా ఇరువురుప్రధానులు గురువారం మోతెరా స్టేడియంలో సందడిచేసారు. మ్యాచ్‌కు ముందు ఇరుదేశాలప్రధానులు ఇరుజట్ల కెప్టెన్లకు కెప్టెన్సీ టోపీలను అందజేసారు. రెండుజట్లలోని సభ్యులను ఇరుదేశాల ప్రధానమంత్రులకు జట్టు కెప్టెన్లు పరిచయంచేసారు.

# చేనేతల సమస్యలు పరిష్కరిస్తాం

≫ తరం ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో చేనేతలకు అభివృద్ధి శూన్యం అన్నారు. 50ఏళ్లు నిండిన ప్రతి చేనేత కార్మికునికి పెన్షన్ మంజూరు చేస్తామన్నారు. మూడు సంవత్సరాల 9నెలల జగన్ పాలనలో చేనేతల సంక్షేమాన్ని ముఖ్యమంత్రి పూర్తిగా విస్మరించారన్నారు. చేతగాని ప్రభుత్వంలో చేనేతలు పడుతున్న కష్టాలు కళ్లారా చూస్తున్నామన్నారు. నేతన్న నేస్తం పేరుతో కార్మికులకు కడుపుకొడుతున్నారన్నారు. ఈ పథకం ద్వారా 90శాతం మంది కార్మికులకు అనర్హత పేరుతో నేతన్న నేస్తానికి మంజూరు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో 12లక్షల మంది చేనేతలు ఉంటే కేవలం 86వేలమందికి మాత్రమే నేతన్ననేస్తం ఇవ్వడం పట్ల ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే కార్మికుల కోరిక మేరకు నీరుగట్టువారిపల్లె పట్టుచీరలకు బ్రాండ్ ఉండేలా గుర్తింపు తెస్తామన్నారు. గతంలో చంద్రబాబునాయుడ ఇచ్చిన పథకాలన్నీ జగన్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ముఖ్యంగా చిత్తూరు, అన్నమయ్య జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిలు భూ కబ్జాలకు పాల్పడుతూ దోచుకోవడమే పనిగా పెట్టుకొన్నారన్నారు. డీజల్, పెట్రోల్ ధరలతో పాటు నిత్యవసర ధరలు ఆకాశానంటుతున్నాయన్నారు. అనంతరం ముస్లిం మైనార్టీలు, వాల్మీకి భోయలు, పాల ఏకరి సంఘం నాయకులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఎన్నో ఏళ్ళుగా ఎస్టి రిజర్వేషన్ కోసం పోరాడుతున్న వాల్మీకుల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. 2024ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాగానే అందరి సమస్యలు చేపట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపి అభ్యర్థి గంటా నరహరి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, తెలుగుయువతరాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, టిడిపి నాయకులు శ్రీరామనేని జయరామ్‌నాయుడు, రాటకొండ బాబురెడ్డి, డిఆర్.తులసీప్రసాద్, బోడిపాటి శ్రీనివాస్, ఎస్ఎ.మస్తాన్, ఆర్‌జె.వెంకటేష్, మార్పూరి సుధాకర్‌నాయుడు, భవాని ప్రసాద్, మోడెం సిద్దప్ప,పఠాన్‌ఖాదర్‌ఖాన్ అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ అరెస్టు

≫ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తన సహచరుడిని జైలులోనే ఉంచాలన్న ఏకైక లక్ష్యంతోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కేంద్రం అరెస్టులుచేయిస్తోందని ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఆరోపించారు. మనిష్ సిసోడియాను ముందు సిబిఐ అరెస్టుచేసింది. ఆనాటికి సిబిఐ ఎలాంటి ఆధారాలు సేకరించలేకపోయింది. దాడుల్లోకూడా ఆయనవద్ద ఎలాంటి నగదును రాబట్టలేక పోయింది. అయితే శుక్రవారం ఆయన అరెస్టుకేసులో బెయిల్ పిటిషన్ విచారణకు వస్తోంది. మనీష్ శుక్రవారం ఎట్టిపరిస్థితుల్లోను విడుదలవుతారన్న నమ్మకం కేజ్రీవాల్ వ్యక్తంచేసారు. అందువల్లనే గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేసారని కేజ్రీవాల్ ఆరోపించారు.

# 13,995 పోస్టులు ఖాళీ

≫ చేస్తోంది. ఆ దిశలో ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది.ఈ సందర్భంలోనే ఖాళీగా ఉన్న సుమారు 15 వేల పోస్టుల్లో పశుసంవర్ధకశాఖ సహయకుల పోస్టులు 4,765,ఉద్యానశాఖ సహయకుల పోస్టులు 1496,ఎనర్జీ అసిస్టెంట్లు 1127 పోస్టులు,మహిళా పోస్టులు 1,092, గ్రామ సర్వేయర్ అసిస్టెంట్లు 982, పంచాయతీ అసిస్టెంట్లు 731,సంక్షేమ-విద్య అసిస్టెంట 543,వార్డు సౌకర్యాల అసిస్టెంట్ 459,వార్డు ప్లానింగ్ సెక్రటరీ 436 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఈ ఖాళీలన్నింటిపైన ప్రభుత్వం దృష్టి పెట్టింది.వీటన్నింటికి భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చే దిశలో చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది.

# భాస్కర్ అరెస్టు

≫ లున్నాయి,ఈ స్కామ్‌లో జివిఎస్‌భాస్కర్ ప్రధాన పాత్రను పోషించారని సిఐడి దర్యాప్తులో వెల్లడించింది. టిడిపి ప్రభుత్వం సీమెన్స్ కంపెనీ ముసుగులో డొల్ల కంపెనీలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం రూపకల్పనలో భాస్కర్ కీలకంగా వ్యవహరించినట్లు అభియోగం.సీమెన్స్ ఇండియా లిమిటెడ్‌కు అప్పట్లో ఎండీగా ఉన్న సుమన్ బోస్‌తో కుమ్మకై అప్పటి ప్రభుత్వంలోని కీలక వ్యక్తులు ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ఆరోపణలున్నాయి.ఈ తంతు అంతా భాస్కరే నడిపారని సీఐడీ అభియోగం,ఇక ప్రాజెక్ట్ వ్యయాన్ని థర్డ్‌పార్టీ పరిశీలన నేపంతో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైన్(సీఐటీడీ)కు నివేదించారు.ఇక్కడ కుడా భాస్కర్ సహా నిందితులతో కలిసి అనుకూల నివేదిక తెప్పించుకున్నారని సిఐడి అభియోగం, భాస్కర్ తన కుట్రను నడిపేందుకు వీలుగా భార్య అపర్ణను ఎపీఎస్ఎస్‌డీసీగా తీసుకున్నారు. ఆమెద్వారా స్కామ్ నడిపించారు. ఈ స్కామ్‌లో ప్రధాన నిందితుడిగా ఉన్న గంటా సుబ్బారావుతో భాస్కర్ స్కామ్ నడిపించారని సీఐడీ వాధిస్తోంది. ప్రస్తుతం నోయిడా నుంచి భాస్కర్‌ను సిఐడి విజయవాడ తరలిస్తుంది. ఇదే కేసులో మూడు రోజుల కితమే ఇదే కేసులో సిఐడి మాజీ ఐఆర్డీఎస్ ఆఫీసర్ అర్జా శ్రీకాంత్‌ను విచారణకు రావాలని ఆదేశించింది.దాంతో ఆయన నేడు విచారణకు హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఐక్య సంఘటన!

≫ జరిగే ఎన్నికల్లో టిడిపి మద్దతు దారులు మొదటి ఓటును టిడిపి అభ్యర్థికి వేసి రెండో ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థికి నాగరాజుకు ఓటు వేయాలని ప్రతిపాదిస్తున్నారు. అదే విధంగా పిడిఎఫ్ మద్దతు దారులు మొదటి ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థి నాగరాజుకు వేసి, రెండో ప్రాధాన్యత ఓటును టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి వేయాలని ప్రతిపాదిస్తున్నారు. ఈ ప్రతిపాదనలు కార్యరూపంలోకి తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయ, వామపక్ష నాయకులు టిడిపి ముఖ్యులతో చర్చిస్తున్నారు. ఈ ప్రతిపాదనలు ఏ మేరకు సక్సెస్ అయి ఐక్య సంఘటన ఏర్పడుతుందో వేచి చూడాలి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఐక్య సంఘటన తరహాలో ప్రయత్నాలు జరుగుతున్నాయి. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడు ఇటీవల కాలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎపిటిఎఫ్(257) అభ్యర్థులకు అధికారికంగా మద్దతు ప్రకటించారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్థానానికి ఎపిటిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న డా.వేపాడ చిరంజీవిరావుకు, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ స్థానానికి ఏపిటిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న ఎల్‌సి.రమణారెడ్డికి టిడిపి మద్దతు ప్రకటిస్తున్నట్లు అచ్చెన్నాయుడు ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల చిత్తూరులో జరిగిన సమావేశంలో ఎల్‌సి రమణారెడ్డికి టిడిపి నాయకుల సమక్షంలోనే మద్దతు ప్రకటించారు. అదే విధంగా పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపిటిఎఫ్ (257) తరుపున పోటీ చేస్తున్న ఒంటేరు శ్రీనివాసరెడ్డికి కూడా టిడిపి బహిరంగంగానే మద్దతు ప్రకటించింది. ఈ విధంగా రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా టిడిపి సన్నాహాలు చేస్తోంది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఐక్య సంఘటన ఏర్పడేందుకు వ్యతికిస్తున్న సందర్భాలు ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా అనంతపురం, కడప, కర్నూలు జిల్లా ఓటర్లు ఉన్న పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎన్నికల్లో కొంత ప్రతిష్టంభన ఏర్పడుతున్నట్లు తెలియ వచ్చింది. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో కొందరు ఏపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఐక్య సంఘటన ఏర్పాటు ప్రతిపాదనకు వ్యతిరేకిస్తున్నట్లు తెలియ వచ్చింది.

ఎన్నో ఏళ్ల పోరాట చరిత్ర ఉన్న ఏపిటిఎఫ్ ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓ రాజకీయ పార్టీకి బహిరంగంగా మద్దతు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నట్లు తెలిసింది. ఈ విధంగా టిడిపి, పిడిఎఫ్ ఏపిటిఎఫ్ మధ్య ఓట్లు చీలకుండా ఐక్య సంఘటన ఏర్పాటు అయ్యేందుకు ప్రయత్నాలు జరుగుతున్నార అక్కడక్కడ ప్రతిష్టంభన ఏర్పాడుతోంది. చర్చల ద్వారా కొలిక్కి తీసుకురావాలని టిడిపి, వామపక్ష పార్టీల నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే సినీ నటుడు పవన్‌కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలరాదన్న కారణంతో రాష్ట్రంలో పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్ కూడా ఒక ప్రకటనలో ప్రకటించడం గమనార్హం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఐక్య సంఘటన ఏర్పడితే ప్రతిపక్షాలు సక్సెస్ అయినట్లేనని ఇది అధికార వైసీపీకి పెద్ద షాక్ లాంటిదేనని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. ఈ నెల 13వ తేదిన రాష్ట్రంలో తూర్పు, పశ్చిమ రాయలసీమ, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు, తూర్పు, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ శాసనమండలి స్థానాలకు మొత్తం ఐదు చోట్ల ఎన్నికలు జరుగు తున్నాయి. ఈ ఐదు స్థానాల్లో అధికార వైసిపి ఒంటరి పోరుకు సిద్ధమై తమ అభ్యర్థులను బరిలోదించి ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఇందుకు వైఎస్సార్సీ సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించాలని ఒకవైపు వైఎస్సార్సీ జోరుగా ప్రయత్నాలు చేస్తుంటే.. ! ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీల కుండా ఐక్య సంఘటన ద్వారా సత్తా చాటాలని టిడిపి, జనసేన, వామపక్ష పార్టీలు ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నాయి. గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయ ఓటర్లు ఎవరివైపు మొగ్గ చూపుతారో వేచి చూడాల్సిందే.

## వారం - వర్జ్యం

**10-3-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
తదియ రా.08-20; చిత్త తె.06-01
వర్జ్యం మ.01-28 ల 03-07
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** గృహ లాభం. శుభ కార్యాల కోసం అధిక ధనం ఖర్చు చేస్తారు.

**వృషభం:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగం లభిస్తుంది. రుణాలు తీరుస్తారు.

**మిథునం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగులు సంయమనం పాటించండి.

**కర్కాటకం:** ఉద్యోగులకు బాగుంటుంది. వ్యాపారులకు ఆర్థిక లాభాలుంటాయి.

**సింహం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తవుతాయి.

**కన్య:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వీయానుభవంతో తెలుసుకుంటారు.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. జాయింటు వ్యవహారాలు పరిష్కారం.

**వృశ్చికం:** కుటుంబ సౌఖ్యం. ఉన్నతాధికారులతో సహనంతో ప్రవర్తించండి.

**ధనుస్సు:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. మానసిక ఆందోళన.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కుంభం:** ధార్మిక చింతన అలవడుతుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఎవర్‌గ్రీన్ రంగం ఇంజినీరింగ్

- సృజనాత్మకతతో అపార ఉపాధి అవకాశాలు
- వెల్లూరు విట్ డీన్ ఆచార్య రమేష్‌బాబు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి9, ప్రభాతవార్త:** మారుతున్న కాలానికి అనుగుణంగా సమాజ అవసరాలు తీర్చేలా విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని వెల్లూరు( తమిళనాడు)లోని విట్ స్కోప్ డీన్ ఆచార్య కె.రమేష్‌బాబు సూచించారు. వర్సిటీలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు గురువారం' రీసెంట్ ట్రెండ్స్ ఇన్ కంప్యూటింగ్ టెక్నాలజీస్' అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న ఆచార్య రమేష్‌బాబు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అనేది ఎవర్‌గ్రీన్ రంగంగా నిలుస్తుందన్నారు. ఈ కోర్సు దశాబ్దాల నుంచి మనుగడ సాగిస్తుందన్నారు. విద్యార్థులు, నైపుణ్యంను, సృజనాత్మకతను పెంపొందించు కోవాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ అనేది నిరంతరం ఉంటుందని దానిలో వచ్చే మార్పులను అవగాహన చేసుకోవాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోడైతే కంప్యూటర్ సైన్స్‌లో ఉన్నతంగా రాణించవచ్చునన్నారు. ప్రస్తుతం ఉన్న ఐటి, బ్లాక్‌చైన్, బయో ఇన్ఫర్‌మేటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ వంటి కోర్సులకు అధికంగా డిమాండ్ పెరుగుతుందన్నారు. వాటిపై నాలెడ్జ్ సాధించిన వారికి అపార ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. వీటిల్లో వచ్చే వేతనాలు సైతం అత్యధికంగానే ఉంటాయని పేర్కొన్నారు. దీనికి కారణం వ్యాపార, ఉత్పత్తి రంగాల్లో రోజుకో క్రొ ఆవిష్కరణ వస్తుందన్నారు. కొత్త కొత్త ఉత్పత్తి వినియోగదారుల ముందు ఉంటోందని పేర్కొన్నారు. వీటి తయారీ వెనుక ఎంతో శ్రమ, పరిశోధన ఇమిడి ఉంటాయని వాటికి సంబందించిన రీసెర్చ్ అ ండ్ డెవలప్‌మెంట్ నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ మానవ మేథస్సుతోనే సాంకేతికత వృద్ధి చెందుతుందని అవసరాలకు తగినట్లుగానే సాంకేతికతను వినియోగించుకోవాలని సూచిం చారు. వాటికి బానిసలుగా కాకూడ దన్నారు. వర్సిటీలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఉద్యో గాలతో వెళ్ళేలా చర్యలు తీసుకుంటున్నా మన్నా రు. అందులోబాగంగా నిరంతరం ఆయా రంగా ల్లో నిష్ణాతులైన వారిని ఆహ్వానించి సదస్సులు నిర్వహిస్తున్నామని, వాటిపై అవ గాహన పెంచుతున్నా మన్నారు. ఇటువంటి కార్యక్రమా లను విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఏదైనా కష్టపడితే సాధించవచ్చు అంటారు కానీ అందులో ఇష్టం కూడా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఆదిశగా నూతన సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టిసారించి ఉజ్వల భవితకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య, డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై పూర్తి అవగాహన ఉండాలి

- ఓటర్ స్లిప్‌తోపాటు గుర్తింపు కార్డు తప్పనిసరి - ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ - రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



**అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో :** ప్రిసైడింగ్ అధికారులు ఈనెల 13వ తేదిన జరిగే శాసనమండలి ఎన్నికల నిర్వహణకి సంబంధించి నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అయిన అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ప్రిసైడింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారులకు నిర్వహిస్తున్న రెండవ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రిసైడింగ్ అధజకారులు ఎన్నికల నిర్వహణకు సంబంధజంచిన మెటీరియల్‌లోని అంశాలను క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకోవాలన్నారు. శిక్షణా సమయంలోనే అధికారులు తమకున్న సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల మెటీరియల్ తీసుకుని వెళ్లే సమయంలో వారికి అందిస్తున్న మెటీరియల్‌ని రిసెప్షన్ కౌంటర్‌లోనే సరి చూసుకోవాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రిసైడింగ్ అధికారులతోపాటు ఇతర సిబ్బంది సైతం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అలాగే ప్రతి పోలింగ్ స్టేషన్లలోనూ మైక్రో అబ్జర్వర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బంది ముందురోజే పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారన్నారు. కాబట్టి వారు వారి పోలింగ్ కేంద్రాల్లోనే ఉండాలని, ఎక్కడ బయట తిరగరాదని తెలిపారు. ఓటింగ్ కంపార్ట్‌మెంట్ ఎక్కడ ఉంచాలో చూసుకోవాలని అక్కడ తగిన వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఉదయం ఏడున్నర గంటలకల్లా పోలింగ్ ఏజెంట్లను పోలింగ్ కేంద్రాలకు పంపాలని అభ్యర్థులకు చెప్పడం జరిగిందన్నారు. అంతకు ముందే పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వహణకు సం బంధించి అన్ని విధాలా సన్నద్ధమై ఉండా లన్నారు. పోలింగ్ ఏజెంట్లు వచ్చాక వారికి బాలెట్ బాక్సులు చూపించి, ఖాళీగా ఉందని ధ్రువీకరించి, డిక్లరేషన్‌లో వారితో సంతకం తీసుకుని సీల్ చేయాలన్నారు. ఈ నెల 13వ తేది ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఆ రోజు సాయంత్రం నాలుగు గంటల తర్వాత వచ్చే ఓటర్లను అనుమతించాల్సిన అవసరం లేదన్నారు. అదే సమయంలో అంతలోపు క్యూలో నిలబడి ఉన్న ఓటర్లకు టోకెన్లు ఇచ్చి వారికి మాత్రమే ఓటింగ్‌కు అనుమతించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితా, ఎలోటు వేయాలో తెలిపే పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఓటర్లుఓటర్ స్లిప్పుతోపాటు ఎన్నికల కమిషన్ గుర్తింపు కార్డును కూడా తప్పనిసరిగా తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. గ్రాడ్యుయేట్స్ ఓటు వేయడం కోసం రెండు కాంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాలెట్ బాక్సు ఒకటే ఉంటుందన్నారు. ఓటర్ కంపార్ట్‌మెంట్‌కి వెళ్లి తనకు నచ్చిన అభ్యర్థికి ప్రాధాన్యత క్రమంలో అంకెలు వేసి, బ్యాలెట్ పేపర్‌ను సక్రమంగా మడిచి బ్యాలెట్ బాక్సులోకి వేయాల న్నారు. ఓటు పోలింగ్ కేంద్రంలోని వచ్చే టప్పుడు తనతోపాటు సెల్‌ఫోన్ తీసుకు రాకూడదని తెలిపారు. పిఓ ఇచ్చిన పెన్‌తో బ్యాలెట్ పేపర్‌లో ప్రాధాన్యత అంకెలను వేసి తిరిగి ఆ పెన్నును అధికారికి అప్పగించేలా సిబ్బంది తగిన జాగ్రత్త వహించాలన్నారు. పోలింగ్ పూర్తయ్యాక ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సీలింగ్, ఇతర మెటీరియల్ ప్యాకింగ్ చేసుకోవాలన్నారు. అలాగే బ్యాలెట్ పేపర్ అకౌంట్, పేపర్ సీల్ అకౌంట్, పిఓ డైరీ, సక్రమంగా సిద్ధం చేసుకోవాలన్నారు. బ్యాలెట్ పేపర్లు ఎన్ని ఉన్నాయి..? ఎన్ని వాడారు.. వాడనివి ఎన్ని పరిశీలించి బ్యాలెట్ పేపర్ అకౌంట్‌తోపాటు సరి చూసుకోవాలన్నారు. పిఓ డైరీ సక్రమంగా పూరించి ఉండాలన్నారు. ఫార్మాట్‌లన్ని సక్రమంగా పూరించాలన్నారు. డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్, ఎన్నికల శిక్షణ అధికారి నరసింహారెడ్డి, ఎన్నికల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, డిఆర్‌ఓ గాయత్రిదేవి, కళ్యాణదుర్గం, గుంతకల్లు ఆర్డీఓలు ఏ.నిశాంత్‌రెడ్డి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దేశప్రగతికి ఆర్థిక క్రమశిక్షణ దోహదం

## - ఏఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి9, ప్రభాతవార్త:** ఆయా దేశాల అభివృద్ధిలో ఆర్థిక ప్రగతే కీలకంగా ఉంటుందని, ఆర్థిక క్రమశిక్షణ కలిగిఉంటే ఏదేశమైనా అభివృద్ధిలో పయనిస్తుందని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 75ఏళ్ళ భారతదేశ ఆర్థిక వ్యవస్థ -ఆర్థికవృద్ధి- పంపిణీ సమన్యాయం' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ నేటి సమాజంలో సామాజిక సమన్యాయం చూడాలంటే అది కేవలం ఆర్థిక సమన్యాయంతోనే సాధ్యమౌతుందన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాన్ని పెంపొందిండానికి పటిష్టమైన ఆర్థిక విధానం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన నిష్పత్తిలో కనీస అవసరాలను పెంపొందించడమే సమన్యాయ పంపిణీ లక్ష్యంగా ఉండాలని సూచించారు. ఇటువంటి ప్రక్రియ విఫలం చెందితే దాని దుష్పరిణామాలు సమాజంపై పడతాయన్నారు. ప్రముఖ ఆర్థిక వేత్తలు జాన్‌రాల్స్, రాబర్ట్ నాజిక్‌లు స్వేచ్ఛాయుత ఆస్థిహక్కు సమన్యాయం పంపిణీలో ఒక భాగమేనని అభిప్రాయపడ్డట్లు పేర్కొన్నారు.

భారతప్రభుత్వం ఎగుమతులను పెంచి దిగుమతులను తగ్గించుకోవడం ద్వారా కోవిడ్ కారణంగా క్షీణించిన దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు చేసిన ప్రయత్నాలు సానుకూల ఫలితాలు ఇస్తున్నాయని వివరించారు. కీలకోపన్యాకులుగా పాల్గొన్న భువనేశ్వర్‌లోని బిర్లా గ్లోబల్ వర్సిటీ పూర్వ వీసి ఆచార్య సుధాకర్ పాండా మాట్లాడుతూ ఆర్థిక ప్రణాళికల అమలుతోనే భారతదేశ అభివృద్ధి మెరుగుపడుతూ వస్తున్నదన్నారు. కరోనా వంటి సమయంలో దేశంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచి విద్యా వైద్య, ఆర్థిక రంగాల్లో తన సత్తాను చాటిందన్నారు. 75ఏళ్ళ నుంచి ప్రభుత్వాలు ఆర్థిక ప్రణాళికలను రూపొందిస్తూ అభివృద్ధి సాధిస్తూ వచ్చాయనా న్నరు. నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్థిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు పంచవర్ష ప్రణాళికలను రూపకల్పన చేశారని గుర్తుచేస్తూ అందులో వ్యవసాయం, పరిశ్రమలు వంటి వాటిని అభివృద్ధి చేసుకుంటూ వచ్చారన్నారు. ఇందిరాగాంధీ హయాంలో బ్యాంకులను సామాన్యులకు అందుబాటులో ఉంచాలని జాతీయీకరణ చేశారన్నారు. ఎన్‌డిఏ హయాంలో వాజ్‌పేయి, మోడిలు మేక్‌ఇన్



బిర్లా గ్లోబల్ వర్సిటీ పూర్వ వీసి ఆచార్య సుధాకర్ పాండాను సన్మానిస్తున్న ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్

ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, జన్‌ధన్ యోజన వంటి వాటిని అమలుచేశారన్నారు. సదస్సు డైరెక్టర్, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి, సిడిసి డీన్ ఆచార్య కమిడి మధుబాబు మాట్లాడుతూ సదస్సులో ఎంచుకున్న లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి, పాలకమండలి సభ్యులు ఆచార్య సరస్వతీ రాజుఅయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చెన్నాయుడు సమావేశంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం



**కర్నూలు న్యూసిటి, మార్చి 9, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా టిడిపి కార్యాలయంలో జరిగిన అచ్చెంనాయుడు సమావేశంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం ఏర్పడిందని తెదేపా నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో అచ్చెంనాయుడు మాట్లాడుతూ పట్టభద్రుల తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని ఖచ్చితంగా గెలిపించాలని ఆయన కోరారు. జిల్లాల వారిగా పర్యటనలు నిర్వహించి ముఖ్యమైన నాయకులు కలిసి వారి అభిప్రాయాలు సేకరించి దిశనిర్దేశనం చేయాలన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే ముందుండి సహకరించాలని జగన్ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా ఇంతవరకు ఎన్నో వాగ్దానాలు నేరవేర్చలేదని ఈ విషయాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం నింపి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విజయానికి దోహదపడేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులకు, యువతను మోసపూరిత వాగ్దానాలుచేసి మభ్యపెట్టిందన్నారు. అనంతరం సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బిటి నాయుడు, ఎన్‌ఎండి ఫరూక్, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ, మాజీ ఎమ్మెల్యేలు బిసి జనార్ధన్‌రెడ్డి,బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, భూమా బ్రహ్మానందరెడ్డి, ఏరాసు ప్రతాపరెడ్డి, జయనాగేశ్వర్‌రెడ్డి, అకెపోగు ప్రభాకర్, గౌరుచరితారెడ్డి, తిక్కారెడ్డి, సుజాతమ్మలు టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుతో వైసీపీకి కనువిప్పు కలగాలని పేర్కొన్నారు.

# క్షేత్ర పాలకునికి షోడశాభిషేకాలు



గురుదక్షిణామూర్తి ఉత్సవం దృశ్యం

## పారవశ్యంలో భక్తులు

### కిట కిట లాడిన ఆలయం

**శ్రీకాళహస్తి,మార్చి 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

**ఇక్కడి క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు.ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:** ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు.ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు.అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు.

అనంతరం పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్,శ్రీనివాసరాజు, సురేష్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజ రైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# టిటిడికి ఐడిబిఐ బ్యాంకు బ్యాటరీ వాహనం విరాళం

**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** అఃలాండకోటి బ్రహ్మాండనాయకుడు... వడ్డీకాసుల వేంకన్న దర్శనార్థమ్ కలియుగవైకుంఠమ్ తిరుమలకు వచ్చే వృద్ధులు, దివ్యాంగ భక్తుల రవాణాకు వీలుగా బ్యాటరీ వాహనాన్ని ఐడిబిఐ బ్యాంకు విరాళంగా అందించింది. ఆ బ్యాంకు ఛైర్మన్ రాకేష్‌శర్మ 7.67లక్షల రూపాయలు విలువైన 6 సీట్లు కలిగిన బ్యాటరీ వాహనాన్ని ఆలయం ముందుకు తీసుకువచ్చారు. ఈ వాహనానికి టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఐడిబిఐ బ్యాంకు ఛైర్మన్ శర్మ పూజలు చేశారు. అనంతరం వాహనతాళాలను డిఐ జానకిరామిరెడ్డికి అందజేశారు.



# 'శోభకృత్' ఉగాదికి దివ్యదర్శనం టోకెన్లు!

## - ఎలాంటి దర్శన టిక్కెట్లు లేకుండా కాలినడక భక్తులకే అవకాశం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దాదాపు మూడుసంవత్సరాల క్రిందట కరోనా వైరస్ లాక్‌డౌన్‌తో ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుని దర్శనార్థమ్ కాలినడకన విచ్చేసే భక్తులకు రద్దయిన "దివ్యదర్శనం"టోకెన్లు పునరుద్దరించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇందుకు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తూ, ఆఫ్‌లైన్‌లోగానీ,ఆన్‌లైన్‌లో గానీ ఎలాంటి దర్శన టిక్కెట్లు,టోకెన్లు లేకుండా తమ మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమలకు వచ్చే భక్తులకు ఈ టోకెన్లు అవకాశం కలగనుంది. ఇప్పటికే రోజువారీగా ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు రోజుకు 25వేలు, ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో రద్దీలేని రోజుల్లో రోజుకు 15వేల సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు, వారాంతం, రద్దీరోజుల్లో రోజుకు 25వేల టోకెన్లు కేటాయిస్తున్నారు. ఈ టోకెన్లు అందుకున్న సామాన్యభక్తులు తమ దర్శన సమయానికి రెండు గంటల ముందు తిరుమలకు చేరుకుంటే నాలుగైదు గంటల్లోపే ఏడుకొండలస్వామి దర్శనం సంతృప్తిగా చేసుకునేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇదేగాక ఆన్‌లైన్‌లో ఆర్జితసేవలు,సిఫార్సులేఖలపై ఆఫ్‌లైన్‌లో ఏరోజుకారోజువి 300 రూపాయలు ప్రత్యేక దర్శన టిక్కెట్లు, వృద్ధులు, దివ్యాంగులకు దర్శన టోకెన్లు తదితరాలు కలిపి మరో ఐదువేలమంది వరకు భక్తులు వస్తున్నారు. ఇవేవీ కూడా దొరకని సామాన్యభక్తులకు ,తమ కష్టాలు తీరాయనో, తమ ఆపదలు తొలగిపోయాయని ముడుపుకట్టి కాలినడకన వచ్చే భక్తులకు ప్రత్యేకంగా ఎలాంటి దర్శన టోకెన్లుగానీ, టిక్కెట్లు లేనివారికి "దివ్యదర్శనం"టోకెన్లు జారీచేయాలనేది టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆలోచన. దీనివల్ల సామాన్యభక్తులు మరికొంతమంది వరకు అదనంగా ఈ దివ్యదర్శనంలో స్వామివారిని దర్శించుకునే వీలుకలుగుతుంది. వీరికి వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లోనుంచి ప్రవేశం కల్పిస్తారు.

**దివ్యదర్శనం"పై పలువురు భక్తుల ఆసక్తి!** 2020 వ సంవత్సరానికి ముందు (కరోనా వైరస్ లాక్‌డౌన్‌కు ముందు)పరిస్థితుల్లో తిరుమలకు వచ్చే భక్తులకు పలురకాలుగాదర్శనాల టిక్కెట్లు అమలయ్యేవి. అంతేగాక ఈ టిక్కెట్లపై లడ్డూప్రసాదాల జారీ కూడా రకరకాలుగా ఉండేది. దీనివల్ల కంపార్టుమెంట్లలో గంటలుగంటలు సామాన్యభక్తులు వేచివుండేవారు. వీరికి అప్పట్లో 4 లడ్డూలను 70రూపాయలకే అందించిన సందర్భాలు ఉన్నాయి. ఇంకా కాలినడకన వచ్చిన "దివ్యదర్శనం"టోకెన్లు కలిగిన భక్తులకు 40రూపాయలకే 2లడ్డూలు అందుకున్నారు. అంతేగాక దర్శన సమయం కూడా కొండపైకి చేరుకున్న రెండుమూడుగంటల్లోపే ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శనం చేసుకునేవారు. ఈ దివ్యదర్శనంలో భక్తులు కేవలం లడ్డూలకోసమే నడచివచ్చేవారనే విమర్శలు అప్పట్లో వెల్లువెత్తాయి. అయితే చివరకు టోకెన్లు రద్దుచేసినా కాలినడకన వచ్చే భక్తుల సంఖ్య మాత్రం తగ్గలేదు. ఆ తరువాత టిటిడి పాలకమండలి తీసుకువచ్చిన సంస్కరణలు, మార్పులతో తిరుమలకు వచ్చిన అన్ని దర్శనాల భక్తులకు ప్రతిఒక్కరికీ ఒక ఉచితలడ్డూ అందజేయాలని నిర్ణయం తీసుకుని ప్రస్తుతం అమలవుతోంది.అయితే కరోనా లాక్‌డౌన్ తరువాత ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అన్ని దర్శనాలు పునఃప్రారంభించడం, దేశవిదేశాల నుంచి తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ఈ నేపథ్యంలో దివ్యదర్శనం టోకెన్లు జారీచేయాలని పలువురు భక్తులు "డయల్ యువర్ ఇఒ"కు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఇఒ ఏవి ధర్మారెడ్డి కూడా సానుకూలంగానే స్పందించారు. సామాన్యభక్తులకు వీలైనంత వరకు సాధ్యమైన సదుపాయాలు కల్పించే దిశగానే ఆయన పక్కా ప్రణాళికలతో ముందుకు వెళుతున్నారు. ఈ సమయంలో టోకెన్లు జారీపై సమగ్ర నివేదిక తయారుచేసి, విధివిదానాలు ఖరారుచేస్తామని వెల్లడించారు. ఎలాంటి దర్శనం టిక్కెట్లు, టోకెన్లు లేకుండా తిరుమలకు వచ్చేభక్తులకే ఈటోకెన్లు జారీచేసేలా టిటిడి యాప్‌లో సాఫ్ట్‌వేర్ రూపొందించే దిశగా చూస్తున్నామన్నారు. వీలైనంత త్వరగా 22వతేదీ తెలుగునూతన సంవత్సరం శోభకృత్ ఉగాది పర్వదినం ముందుగానీ ఆ రోజునుంచిగానీ అమలయ్యే సూచనలు ఉన్నట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలో ఎలక్షన్లు అన్నీ సెలక్షన్లే!

- అధికారులు వైఎస్సార్సీ అనుచరులుగా మారిపోయారు
- కనీసం ఎమ్మెల్సీ ఎన్నికలైనా పారదర్శకంగా జరగనివ్వండి
-కలెక్టర్‌కు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి వినతి



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 9 ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు జరిగిన ఎన్నికలను ఎలక్షన్లుగా కాకుండా కేవలం సెలక్షన్లుగా చేసుకుని గెలిచామని జబ్బలు చరుచుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జి.భానుప్రకాష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు.గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ గతంలో తిరుపతి కార్పొరేషన్ ఎన్నికలు,తరువాత జరిగిన పార్లమెంట్ ఉప ఎన్నిక,అలాగే టౌన్ బ్యాంక్ ఎన్నికల్లో వేలాది దొంగ ఓట్లు సృష్టించి,రిగ్గింగ్ చేసుకుని గెలిచారని దుయ్యబట్టారు.సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి ఐఏఎస్,ఐపిఎస్ అధికారులు వైసిపి ప్రభుత్వానికి తాము సహచరులమని మరచిపోయి అనుచరులుగా మారిపోయారని ఆరోపించారు.గతంలో వైఎస్ఆర్ సిఎంగా ఉన్న సమయంలో ఈ విధంగా చేసినందుకే ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు జైలుకు వెళ్లారు.ఆ సంఘటన ఇప్పుడు పునరావృతం అవుతుందని అన్నారు.గతంలో పార్లమెంట్ ఉప ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ పక్క జిల్లాల నుండి వేలాది మంది దొంగ ఓటర్లను బస్సుల్లో తిరుపతిలో దింపి అధికారులను,పోలీసులను వారి తొత్తులుగా మార్చుకుని ఏ విధంగా అయితే దొంగ ఓట్లు వేసుకుని గెలిచారో,అదే పరిస్థితి నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొనసాగుతోంది.దీనికి నిదర్శనమే ఖాళీ స్థలంలో 10 ఓట్లు నమోదు,వైసిపి కార్యాలయంలో 36 దొంగ ఓట్లు,ఒకే ఓటరు కానీ..అతనికి తండ్రులు 11 మంది.ఇలా చిత్ర విచిత్రంగా ఆటో డ్రైవర్లు,తోపుడు బండ్లపై కూరగాయలు అమ్మేవారు కూడా పట్టభద్ర ఓటర్లేనని ఎద్దేవా చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సుమారు రూ.12.60 లక్షల విలువ గల ఒక పనికి నిట్ నెం.110/TO/Tenders/2022-23, తేది: 07.03.2023 ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరములు ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in నందు చూడగలరు. టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 14.03.2023 వరకు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) విభాగము, బాపట్ల.
DIPR.No. 8040/CL/Advt/1/1/2022-23 తేది: 09.03.2023

వార్త


ప్రసంగం అంటే నాగరికతయే. ప్రసంగం పరిచయాన్ని కాపాడుతుంది. నిశ్శబ్దం వేరు చేస్తుంది.

-థామస్ మాన్

# అమలు చేయలేని చట్టాలెందుకు?

చేసింది చెప్పుకోవడం సులభం. కానీ చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. హామీలిచ్చి మాటమార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. కేవలం కొందరు మాత్రమే ఇచ్చిన మాట నిలబెట్టుకొని ప్రజలహృదయాల్లో స్థానం సంపాదించుకొని చిరస్థాయిగా నిలిచిపోయారు. అందుకే మాట ఇచ్చేముందు అన్ని కోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులున్నాయా? తదితర అంశాలను పరిశీలించుకొని మాట ఇవ్వాలి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటను నిలబెట్టుకోలేకపోతున్నారు. అందుకు ప్రధాన కారణం అమలులో త్రికరణశుద్ధి లేకపోవడమే. చట్టాలు చేసేటప్పుడు, నిబంధనలను విధించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. అందుకే ఈ వ్యవస్థ అంతకంతకు పెరిగిపోతున్నది. కరోనా రక్కసి ప్రభావం నుండి విద్యారంగం ఇంకా బయటపడలేదనే చెప్పొచ్చు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది విద్యార్థులు ప్రధానంగా నిరుపేదల పిల్లలు బడిబాట మానివేసి బాలకార్మికుల అవతారం ఎత్తారు. వారిని తిరిగి బడిబాట పట్టించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. మొన్న ఉత్తర భారతదేశం నుంచి వచ్చి తెలుగు రాష్ట్రాల్లో బాలకార్మికులుగా పనిచేస్తున్న దాదాపు యాభై, అరవై మంది పిల్లలకు విముక్తి కల్పించి వారి వారి రాష్ట్రాలకు పంపారు. గతంలో కూడా ఎన్నోసార్లు ఇలా బాలకార్మికులను ఆ వెట్టిచాకిరి నుంచికాపాడి స్వస్థలాలకు పంపిన సంఘటనలు ఎన్నో వెలుగుచూశాయి. కంప్యూటర్, వాట్సాప్ ఫోన్లు కొనలేక, కొన్నా సాంకేతిక పరిజ్ఞానం లేక ఇవన్నీ ఉంటే ఆయా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో చాలామంది విద్యార్థులు చదువులకు స్వస్తి చెప్పి వ్యవసాయ పనుల్లోనో, పరిశ్రమల్లోనో ప్రధానంగా ఇటుకబట్టీల్లో కార్మికులుగా జీవనం గడుపుతున్నారు. దేశవ్యాప్తంగా దాదాపు రెండు కోట్ల మందికిపైగా అదనంగా ఈ కరోనా సమయంలో బాలకార్మికవ్యవస్థలో చేరుకున్నట్లు సమాచారం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చట్టాలు చేయడం, ప్రకటనలు చేయడం, ఆ తర్వాత ఆచరణలో ఆ శ్రద్ధ కన్పించకపోవడం జరుగుతున్నది. చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాతచట్టాలకు పదును పెట్టి, కొత్త చట్టాలు తీసుకువచ్చామని ఎన్నిసార్లు పాలకులు ప్రకటించుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలున్నట్లు ఏదోఒక మార్గంలో,ఏదోఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు వచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో విఫలం కావడంతో ఆ ఊబి నుంచి బయటకు వచ్చినా తిరిగి అక్కడికే చేరుకుంటున్నారు. ఇది ఎన్నోఏళ్ల నుంచి జరుగుతున్నా అధికారులకు తెలిసినా పాలకులకు నమ్మించేందుకు కాగితాల మీద ఏదో రాసుకొని కాలం గడుపుతున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. బాలకార్మికులను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ) అధికరణ కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేతవయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. చివరకు తల్లిదండ్రులు కూడా తమ ఆర్థికఅవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన భారంపనుల్లో నియమించరాదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. అయినా నేటికీ కోట్లాది మంది బాలబాలికలతో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయిస్తున్నారు.దేశవ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేసే బాలకార్మికుల సంఖ్య తక్కువేమీకాదు. వెట్టిచాకిరిలో మగ్గిపోతున్న బాలబాలికలను ఎందరినో బయటకు తీసుకువచ్చి వారి వారి రాష్ట్రాలకు పంపడంలో కొందరు పోలీసు అధికారులు ఎంతో కృషి చేస్తున్నారు. కానీ ఆ కూపం నుండి బయటకు వచ్చిన వారికి సరైన పునరావాసం కల్పించకపోవడంతో పాత పనులవైపే మొగ్గుచూపుతున్నారు. తల్లిదండ్రులే తమ పిల్లలను నాలుగు డబ్బుల కోసం ఇలాంటి పనుల్లో చేరుస్తున్నారనే వాదనను తోసిపుచ్చలేం. పాలకులు మనసుపెట్టి ఒక విషయాన్ని ఆలోచించాలి. లేత వయసులో చదువు సంధ్యలతో ఆడుతూపాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక వేదనకు గురవుతుంటారో వేరే చెప్పక్కర్లేదు. ఏ తల్లిదండ్రులు అయినా పిల్లలను మనస్ఫూర్తిగా ఆపనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థిక పరిస్థితేనన్నది సత్యం. ఆ పిల్లలు చేయరాని, చేయకూడని, చేయలేని పనులెన్నో చేస్తూ ఎన్నో బాధలు అనుభవిస్తున్నారనేది తల్లిదండ్రులకు కూడా తెలియందికాదు. అయినా వారి ఆర్థిక పరిస్థితులు వారిని నోరువిప్పనీయడం లేదు. తల్లిదండ్రులకు దూరమై వారి ప్రేమావాత్సల్యాల కోసం ఆ పసిహృదయాలు ఎంత వేదన పడుతుంటాయో చెప్పడానికి మాటలు దొరకవు. అటు తల్లిదండ్రులకు,ఇటు పిల్లలకు ఇష్టంలేని వ్యవస్థలోకి బలవంతంగా ప్రవేశించకతప్పడం లేదు. ఇందుకు కేవలం ఆ కుటుంబాన్నిపట్టి పీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకు అయినా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.అంతేకానీ మూలాలు వదిలిపెట్టి చట్టాలు చేశాం,అమలు చేస్తున్నాం,సమావేశాలు, సమీక్షలు చేస్తున్నాం, లక్ష్యాన్ని చేరుకుంటున్నాం అంటూ ప్రకటనలు ఇచ్చుకోవడం మనలను మనం మోసం చేసుకోవడమే.

పంచదార పేరు చెప్పినంత మాత్రాన నాలుకకు దాని రుచి తగలదు. కనుక దైవానుభవం లేకుండానే నానా ప్రసంగాలు చేయకూడదు.



తుకారాం

చారిత్రాత్మక, విప్లవాత్మక సంఘటనలు ఏవీ రాతవల్ల సంభవించలేదు. నోటి మాట ద్వారానే అవి సాధ్యం.



హిట్లర్

## ప్రజావాక్కు



### బాల్య వివాహాలను అరికట్టాలి

**బాలికలు** ఆరోగ్యంగా పెరిగినట్లయితే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారు. చిన్నవయసులో జరిగే వివాహాలు, గర్భదారణవలన అనేక ఆరోగ్యసమస్యలువస్తాయి.కాబట్టి అమ్మాయికి 18 ఏళ్ల వరకు పెండ్లిచేయకుండా అంటే బాల్య వివాహాలు జరగకుండా చూడటం కూడా సమాజ బాధ్యత. ఇందుకోసం ప్రభుత్వంతోపాటు,స్వచ్ఛందసంస్థలు, ఉపాధ్యాయులు, మేధావులు ఇతోధికంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమాజంలో నెలకొన్ని ఉన్న కట్నాలు వంటి దురాచారాల వలనతల్లీదండ్రులు ఆడపిల్లల్ని కనడానికి భయపడుతున్నారు. ఆడపిల్ల పుట్టిందని తెలియగానే వడ్లగింజ గొంతులో వేసి చంపేయడం, ఏముల్లపొదలోనో పారేయడం వంటి అమానత్వ సంఘటనలకు నేటికీ పాల్పడుతున్నారు. ఇంకా వైద్య శాస్త్రంలోని టెక్నాలజీని వాడుకొని కడుపులో ఉన్నబిడ్డ ఆడా మగా అని తెలుసుకొని ఆడబిడ్డల్ని చంపేసేవారు ఎందరో ఉన్నారు. ఫలితంగాజీవసమతుల్యతలోఆడపిల్లలు తగ్గిపోయికేవలం మగపిల్లలుమాత్రమేఉంటే సమాజంలో సమతుల్యత లోపిస్తుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళంజిల్లా

### షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వండి!

రాష్ట్ర శాసనమండలికి పట్టభద్రుల, ఉపాధ్యాయుల, స్థానిక సంస్థల ప్రతినిధుల నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికల్లో పాలకపార్టీ ప్రజావ్యతిరేక పోకడలకు నిరసనగా ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరూ తమ తీర్పునివ్వాలి. ఒకసారి షాక్‌ట్రీట్‌మెంట్ ఇస్తేపాలకులు భూమ్మీదకు దిగివస్తారు. ఎటువంటి ప్రలోభాలకు, సంకుచిత ఆలోచనలకు తావివ్వకుండా మీఓటు హక్కును సద్వినియోగం చేసుకోగలరు. అధికార దుర్వినియోగంతో ప్రజాస్వామ్య వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న పాలకులకు మీ తీర్పు కనువిప్పుకావాలి.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### రాయలసీమలో నీటి కొరత

రాయలసీమలో గుక్కెడు నీటి కోసం తపిస్తుంటారని, ఉపాధి లేక గ్రామాలకుగ్రామాలు వలసపోతున్నాయని గతఇరవై సంవత్సరాలుగా కథనాలు వస్తున్నా దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం విషాదం. తత్ఫలితంగా రాయలసీమలో అభివృద్ధి అనేది నేతి బీరకాయ చందంగా మారింది. నీటి వృధాను అరికట్టేందుకు మినీ జలాశయాలు విరివిగా నిర్మించాలని మూడు దశాబ్దాల క్రితమే మన శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. అయితే ఇవి ఇప్పటివరకు కార్యాచరణకు నోచుకోలేదు.

-ఎన్.సత్యనారాయ, శ్రీకాకుళం

### బాధ్యులు ఎవరు?

విశాఖ విమానాశ్రయంలో నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్‌రెడ్డి గారిపై దాడి జరిగితే ఇంత వరకు కేసు విచారణ దశకు చేరుకోలేదు. అంటే కేంద్ర జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్.ఐ.ఎ పనితీరు పూర్తిగా లోపభూయిష్టం అని చెప్పాలి. ఇంకా న్యాయస్థానం స్వాధీనం చేసుకున్న వస్తువులుకోర్టుముందుఉంచమని అడుగుతుందంటే అసలుఈ సంస్థ ఉనికే ప్రశ్నార్థకం. ఘటనలో బాధితుడిని కోర్టులో ప్రవేశ పెట్టే విషయంపైనా సదరు సంస్థలకు స్పష్టత లేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలు రాజకీయ ఒత్తిళ్లకు లొంగిపనిచేస్తున్నాయా అన్న అనుమానం సామాన్యుడికి సైతం కలుగుతుంది.రాజధాని కేసులను సత్వరమే పరిష్కరించమని అడుగుతున్న పాలకులు ఇటువంటి కేసుల విషయంలో దాగుడుమూతలు ఆడటం,కేసులవిచారణ ముందుకుసాగకుండాచేయడంపలుఅనుమానాలకు తావిస్తోంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ఇస్రో శాస్త్రవేత్తల సత్తా

ఇప్పటివరకు శాటిలైట్లుప్రయోగించడమే చూశాం.ఇప్పుడు శాటిలైట్లు కూల్చివేత కూడా చూస్తున్నాం. భూకక్ష్యలో పరిభ్రమిస్తున్న మెఘా- ట్రోపికస్-1 ఉపగ్రహాన్ని విజయవంతంగా ధ్వంసం చేసి ఇస్రో శాస్త్రవేత్తలకు సత్తాను చటారు. వాతావరణంలో మార్పులు,పర్యావరణ అధ్యయనం కోసం 2011లో ప్రయోగించిన వెయ్యి కిలోలు బరువున్న ఈ బాహుబలి శాటిలైట్ పనితీరు 2021 తర్వాత నిలిచిపోయింది. చైనా ఉపగ్రహాలు తరచూ భూ వాతావరణంలోకి ప్రవేశించి ప్రమాదకరంగా మారుతున్న తరుణంలో భారతఉపగ్రహాల వల్ల అలాంటి పరిస్థితులు తలెత్తకుండా నివారించాలని ఇస్రోశాస్త్రవేత్తలు నిర్ణయించి శాటిలైట్‌ను విజయవంతంగా ధ్వంసం చేశారు. ఈ ఉపగ్రహాన్ని ధ్వంసం చేయడంద్వారా గతితప్పినకాలం చెల్లిన ఉపగ్రహాలను కూల్చేసే సత్తాకలిగినఅమెరికా,రష్యా,చైనాల సరసన ఇస్రోకూడా చేరింది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వైద్యసదుపాయాలు పటిష్టం చేయాలి

తెలుగురాష్ట్రాల్లో అనేక ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీశైలం, తిరుపతి, మంత్రాలయం, బ్రహ్మంగారి మఠం,యాగంటి, మహానంది, కాళహస్తి, ద్వారకాతిరుమల, అన్నవరం ఇలా అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈపుణ్యక్షేత్రాలకు దేశంలో అన్నిప్రాంతాల నుంచి యాత్రికులు వస్తుంటారు. యాత్రికుల కోసం మెరుగైన వైద్య సదుపాయాలు కూడా ప్రభుత్వం కల్పించాలి.

-ఎస్. రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ర్యాగింగ్ రోగానికి మందే లేదా?

**ర్యాగింగ్ వేధింపులను ఎదుర్కొనేవారు మౌనంగా భరించవద్దు. ఆ సమస్యను తల్లిదండ్రులతోనో, సన్నిహితులతోనూ పంచుకుంటే పరిష్కారం దొరుకుతుంది. ఆత్మహత్యలే అంతిమ మార్గం కారాదు. మనస్సు నుంచి ఆత్మహత్యల ఆలోచనను తరిమివేయాలి. ఆత్మవిశ్వాసం పెంచుకోవాలి. ఉన్నత చదువులు, మహోన్నత ఆశయాలు, లక్ష్యాల ముందు క్షణికావేశానికి లోను కారాదు. ప్రపంచంలో అతి విలువైనది ఏదైనా ఉందా అంటే అది ప్రాణం ఒక్కటే. కావున అంత విలువైన జీవితకాలాన్ని చేజార్చుకోవద్దు. జీవన ప్రయాణంలో పారిపోవద్దు. పోరాడుదాం. సమస్యలను పరిష్కరించుకుందాం. ఒత్తిళ్లను తరిమేద్దాం అనే దీమాతో ముందుకు సాగాలి. ప్రభుత్వాలు ర్యాగింగ్, ఆత్మహత్యల ఘటనల సందర్భంలో కుల, మత, రాజకీయ, ప్రాంతీయ కోణంలో చూడకుండా ఈ అమానవీయ పైశాచిక మృగ సంస్కృతిని తుదముట్టించి, మరో సంఘటన పునరావృతం కాకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలి.**

మేకిరి దామోదర్

విద్యాలయాలు విలువలకు నిలయాలు. చదువులు సంస్కారాలద్దాల్సిన చోట ర్యాగింగ్ విష సంస్కృతి జడలు విప్పి యువత జీవితాలతో చెలగాటమాడుతున్న సంఘటనల నేపథ్యంలో వీటికి ఎవరు బాధ్యత వహించాలి? యజమానులా, ప్రభుత్వాలా, సమాజమా. ఒసారి తాజా పరిస్థితులను పరిశీలిద్దాం. ఉన్నత వృత్తి విద్య, వైద్య కళాశాలలో ర్యాగింగ్ విషసంస్కృతి, వేధింపుల కబంధహస్తాల్లో ఎందరో యువతీ, యువకులు అర్ధాంతరంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎన్నో ఆశలు, ఆశయాలు, లక్ష్యాలతో ఉన్నత చదువుల కోసం వచ్చి ర్యాగింగ్ బారినపడుతున్నారు. తప్పు చేసిన వాళ్లకు శిక్షలు పడే సంగతేమో కానీ భరించలేని బాధితులు వాళ్లకు వాళ్లే శిక్షలు వేసుకుంటున్నారు. వాళ్ల తల్లిదండ్రులకు వారిపై ఆధారపడ్డ బంధువులకు కడుపుకోతను మిగుల్చుతున్నారు. ఆయా రంగాల్లో సమాజానికి ఎంతో చేయూతను ఇవ్వాల్సిన యువతరం వారి బంగారు భవిష్యత్తును బలి చేసుకుంటున్నారు. ఇలా ఈ మధ్య ఇద్దరు అమ్మాయిలు వైద్య, ఇంజినీరింగ్ విద్యార్థులు ర్యాగింగ్ వేధింపులు భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు ఎంతో ఆదర్శంగా ఉండాల్సిన బాధ్యతలను విస్మరించి, ర్యాగింగ్ చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేయడం ముమ్మాటికి మంచి పద్ధతికాదు. శృతిమించుతున్న సీనియర్ల ఆగడాలు, బరితెగింపులు వ్యాఖ్యలు, వికృత చేష్టల గురించి కళాశాల యాజమాన్యాలు, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంవల్ల ఇటు తల్లిదండ్రులకు చెప్పుకోలేక సీనియర్ల ఆగడాలు తట్టుకోలేక ఆత్మహత్యలకు లోనవుతున్నారు. ఇటువంటిపరిస్థితుల్లో ఈ సమాజం, ప్రభుత్వాలు లోపాన్ని సరిదిద్దడంలో ఉదాసీనత వీడాలి. ప్రజల ఆరోగ్యాలకు భరోసా ఇచ్చే వైద్యులను కనిపించే దేవుళ్లుగా ప్రాణబిక్ష పెట్టే ప్రాణప్రదాతలుగా గౌరవిస్తారు. ఇలాంటి పవిత్రమైన బాధ్యతాయుతమైన వైద్య విద్యార్థులు ఎంతో ఓర్పును, నేర్పును కలిగి ఉండాలి. తమ తోటి వైద్య విద్యార్థుల పట్ల కిరాతకంగా, అమానవీయంగా ప్రవర్తించే వాళ్ల భవిష్యత్తులో వైద్యపట్టాలు పుచ్చుకున్నాక, రోగులకు సాంత్వన, ఆరోగ్య భరోసా, నమ్మకం ఏర్పలచగలరా! ఈ పైశాచిక విష సంస్కృతి మూలంగా ఉన్నత చదువులు చదివి ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి, సమాజానికి ఎంతో సేవలు చేయాలనే సదాశయాలను మరిచి తమ జీవితాలను అంతం చేసుకుంటున్నారు. గడిచిన ఐదేళ్ల కాలంలో సీనియర్ల దౌర్జన్యాలను, తీవ్రమైన పనిభారాన్ని వైద్యవిద్యార్థులు తట్టుకోలేక 119 మంది ఆత్మహత్యలకు పాల్పడినట్లు జాతీయ వైద్యమండలి (ఎన్.ఎం.సి) గణాంకాలు చెప్తున్నాయి. సీనియర్ల వికృత చేష్టలు, కళాశాలలో, వసతి గృహాల్లో పరాకాష్ఠకు చేరి హద్దులు దాటిపోతుంది. గుంజీలు తీయించడం, గోడకుర్చీలు వేయించడం, ఆహారం, మద్యం తెమ్మనడం, ఒత్తిళ్లు, శారీరక హింసలు చేస్తూ ఉన్నట్లు ఇంతకుముందే ఈ బాహ్య ప్రపంచానికి సామాజిక మాధ్యమాల్లో వైరలైన విషయం అందరికీ తెలిసిందే. వాటి నుంచైనా కఠినశిక్షలు, కౌన్సిలింగ్ చేసిజాగ్రత్తలు తీసుకుంటే నేడు ఈ పరిస్థితులు దాపురించేవికావు. ఇంకొందరి మరణాలు జరిగేవి కావు. ఈ నిర్లక్ష్యం ఇంకెన్నాళ్లు? ఇంకెంతమంది ఈ



ర్యాగింగ్ భూతానికి బలవాలి!అని బాధిత కుటుంబాలు, సమాజం దిగ్భ్రాంతికి గురవుతోంది. ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో వసతి గృహాల్లో, భోజనశాలల్లో తదితర చోట్ల సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉంచాలి. వాటిని ఎప్పటికప్పుడు పనిచేసేలా ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలి. జాతీయ వైద్య కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి వైద్య కళాశాలలో ర్యాగింగ్ నిరోధక బృందాన్ని ఏర్పరిచి పర్యవేక్షణ పెంచాలి. ఇవి ఉత్సవ విగ్రహం కారాదు. ర్యాగింగ్ బాధితులు ఫిర్యాదు చేయడానికి వీలుగా ఫిర్యాదు పెట్టెలను, ఫోన్ నెంబర్లను కనబడేలా ఉంచాలి. కొత్త,పాత విద్యార్థుల మధ్య ప్రత్యక్షంగా పరిచయాలు చేయాలి. ర్యాగింగ్ చర్యలకు పాల్పడితే శిక్షలు, జరిమానాలు, కఠినచట్టాల గూర్చి అవగాహన పరచాలి. అనునిత్యం కౌన్సిల్ నిర్వహిస్తూ గాడి తప్పుతున్న విధానాలను, గురుతర బాధ్యతలను, ఒకరినొకరు గౌరవించుకునే విధానాన్ని నైతిక విలువలను కళాశాలలో పెంపొందించాలి. అన్ని చోట్ల సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలి. ర్యాగింగ్‌కు పాల్పడిన, తోడ్పడిన వారిని వైద్యవిద్యకు అనర్హులుగా ప్రకటించాలనే చట్టాన్ని ఈ మధ్య జరుగుతున్న వరుస అమానవీయ ఆత్మహత్య సంఘటనలతో అమలు చేయాలనే డిమాండ్ ముందుకొస్తున్నదని విద్యార్థులను హెచ్చరించాలి. విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుందని మానవీయ దృక్పథంతో ఉపేక్షించడం వల్ల వీరి ఆగడాలు మితిమీరిపోతున్నాయి. మితిమీరుతున్న వరుసల సంఘటనల దృష్ట్యా ర్యాగింగ్ నిరోధక కమిటీలు, నిఘా బృందాలు, కళాశాల యాజమాన్యాలు, ప్రభుత్వాలు ఉదాసీనత వీడి కఠిన చర్యలకు పూనుకోవాలి. ర్యాగింగ్‌ను ఆత్మహత్యలను తగ్గించడానికి ఎప్పటికప్పుడు కళాశాలలో విద్యార్థుల మధ్య కౌన్సిలింగ్ శిబిరాలు నిర్వహించాలి. ర్యాగింగ్ శృతిమించి పరాకాష్ఠకు చేరి హత్యలు, ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయి. కావున ర్యాగింగ్‌కు ఆస్కారం ఉన్న కళాశాలలపై, కార్యాలయాలపైన, వసతి గృహాలైన, పబ్లిక్ ప్రదేశాలైన ర్యాగింగ్ వేధింపులను నివారించడానికి బలమైన యంత్రాంగం, ఫిర్యాదు అందగానే ఆ ప్రదేశానికి చేరి బాధితులను రక్షించడం, బాధ్యులను శిక్షించేలా నిఘాయంత్రాంగాన్ని పెంచాలి. ర్యాగింగ్ వేధింపులను ఎదుర్కొనేవారు మౌనంగా భరించవద్దు. ఆ సమస్యను తల్లిదండ్రులతోనో, సన్నిహితులతోనూ పంచుకుంటే పరిష్కారం దొరుకుతుంది. ఆత్మహత్యలే అంతిమమార్గం కారాదు. మనస్సు నుంచి ఆత్మహత్యల ఆలోచనను తరిమివేయాలి. ఆత్మవిశ్వాసం పెంచుకోవాలి. ఉన్నత చదువులు,మహోన్నత ఆశయాలు, లక్ష్యాలముందు క్షణికావేశానికి లోనుకారాదు.ప్రపంచంలో అతి విలువైనది ఏదైనా ఉందా అంటే అదిప్రాణం ఒక్కటే. కావున అంత విలువైన జీవిత కాలాన్ని చేజార్చుకోవద్దు. జీవన ప్రయాణంలో పారిపోవద్దు. పోరాడుదాం.సమస్యలను పరిష్కరించుకుందాం. ఒత్తిళ్లను తరిమేద్దాం అనే దీమాతో ముందుకు సాగాలి.ప్రభుత్వాలు ర్యాగింగ్, ఆత్మహత్యల ఘటనల సందర్భంలో కుల,మత, రాజకీయ ప్రాంతీయ కోణంలో చూడకుండా ఈ అమానవీయ పైశాచిక మృగ సంస్కృతిని తుదముట్టించి, మరో సంఘటన పునరావృతం కాకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. బాధ్యులను శిక్షించాలి. అంతేకాదు ఇంత విపరీతంగా జరుగుతున్న పరిణామాలకు మూలాలను గుర్తించి చరమగీతం పాడాలి. సైన్సును సైన్సును బ్యాలెన్స్‌చేసి సమాజంలో నైతికవిలువలు పెంపొందించేదే సోషల్ సైన్స్. కాని నేడు ప్రభుత్వాలు, సమాజం, సామాజిక శాస్త్రాలకు తిలోదకాలు ఇవ్వడం వల్ల పాఠశాల విద్య నుండి ఉన్నత, విశ్వవిద్యాలయాల వరకు విద్యావ్యాపారీకరణ, సైన్స్ విద్యకు పోటీ పెరిగిపోవడం వల్ల విద్యార్థులు సామర్థ్యానికి మించిన ఒత్తిళ్ల పెంచుకుంటూ సమాజంలో నైతిక విలువలను ఆశించడం అనేది ఇసుక నుండి తైలం తీయడం లాంటిదే. కావున ఆత్మహత్యలకు, ర్యాగింగ్‌కు మూలాలను గుర్తించి అన్ని దశల్లో ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు దిద్దుబాటు చర్యలు చేపడితేనే సామాజిక విలువలతో కూడిన సుహృద్భావ వాతావరణం ఏర్పడుతుంది. వెంటనే ప్రభుత్వాలు, సమాజం, తల్లిదండ్రులు ఆలోచించి పోరాడుతూ ముందుకుసాగాలి. ●

# 'గ్లాకోమా' పట్ల అప్రమత్తత అవసరం

బుర్ర మధుసూదన్‌రెడ్డి

ప్రకృతి అందాల విందు ఆరగించడానికి రెండు కళ్లు చాలవు. కంటిచూపు ఉన్నప్పుడే సప్తవర్ణ సింగిడి రంగుల ప్రపంచాన్ని దర్శించవచ్చు. భగవంతుడి సృష్టిని కళ్లారా చూడగలగడమే ఓ అపూర్వమైన ఆస్తి. దృష్టి దోషమున్న అభాగ్యుల జీవితాల్లో కారు చీకట్లే రాజ్యమేలుతాయి. కంటిచూపును పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తలను విధిగా తీసుకోవాలి. చికిత్సకన్న నివారణే మిన్న అని భావించాలి. తరచుగా నేత్రపరీక్షలు చేయించుకుంటూ, ప్రమాదకర అంధత్వ కారణ గ్లాకోమా దుస్థితి నుంచి దూరంగా ఉండే ప్రయత్నాలు చేయాలి. కంటిచూపు క్రమంగా మందగించడంతో ఏర్పడే దృష్టి లోపాన్ని గ్లాకోమా వ్యాధిగా గుర్తించాలి. ప్రపంచవ్యాప్తంగా అంధత్వానికి కారణమైన రెండవ అతిపెద్ద వ్యాధి అయిన గ్లాకోమా అనే నేత్ర సంబంధలోపాన్ని నివారించడానికి తరచుగా కంటి పరీక్షలు చేసుకోవడం,తొలి దశలోనే గుర్తించడం,వైద్యంతో నయం చేసుకోవడం జరగాలి. గ్లాకోమా ముదిరితే కంటిచూపు తగ్గిపోతూ, వైద్యులు కూడా నయం చేయలేని నిస్సహాయ దుస్థితికి చేరి, చివరకు కోలుకోలేని అంధత్వం ఆవహిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2.3 శాతం ప్రజలు గ్లాకోమా సమస్యతో సతమతం అవుతున్నారని, 4.5మిలియన్ల గ్లాకోమా రోగులు దృష్టి కోల్పోయారని, 2020నాటికే వీరి సంఖ్య 11.2 మిలియన్లకు చేరి ఉండవచ్చునని అంచనా వేశారు. ఇండియాలో కనీసం 12 మిలియన్ల ప్రజలు గ్లాకోమా సమస్యతో బాధపడుతున్నారని, వీరిలో 1.2 మిలియన్లు అంధత్వం పొందారని తేలింది. తెలంగాణలో ఐదు లక్షల గ్లాకోమా బాధితులు ఉన్నారని అంచనా. సాధారణంగా 90 శాతం కేసుల్లో గ్లాకోమా సమస్య ఉందని కూడా తెలియదు. వయసు పెరిగిన కొద్దీ గ్లాకోమా వ్యాధిబారిన పడే అవకాశం పెరుగుతుంది.ఇలాంటి ప్రమాదకర దృష్టిదోష సమస్య తీవ్రతను గుర్తించిన ప్రపంచ గ్లాకోమా అసోసియేషన్ నిరంతర కృషితో గ్లాకోమా వ్యాధి పట్ల సామాన్య ప్రజలకు అవగాహన కల్పించే క్రమంలో ప్రతి యేటా మార్చి ఆరు నుంచి 12 వరకు ప్రపంచ గ్లాకోమా వారం (వరల్డ్ గ్లాకోమా వీక్) పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. 'ది వరల్డ్ ఈజ్ బ్రైట్, సేవ్ యువర్ సైట్' అనబడే అంశం పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.గత దశాబ్దకాలంగా గ్లాకోమా సంబంధ దృష్టి లోపాన్ని అనుభవిస్తున్న ప్రజల్లో ముఖ్యంగా వృద్ధులలో 30శాతం పెరిగిందని తేలింది. కంటిచూపుకు ప్రధానమైన దృష్టి నాడి దెబ్బతినడం కారణంగా బయటపడే దృష్టిలోపాన్ని గ్లాకోమాగా పిలుస్తారు. నేత్రాలు సక్రమంగా విధులు నిర్వహించడానికి నేత్ర నిర్దిష్ట ఆకారం నిలవడానికి కనీస నేత్ర పీడనం (11-21 యం యం మెర్క్యురీ) అవసరం అవుతుంది.దృష్టి నాడి బలహీనపడడం లేదా దెబ్బతినడంతో నేత్ర పీడనం అతిగా పెరిగినప్పుడు దృష్టి నాడి దెబ్బతిని కంటిచూపు క్రమంగా తగ్గిపోతూ, సకాలంలో గుర్తించని యెడల శాశ్వత అంధత్వం రావచ్చు. నేత్ర వ్యవస్థలో నిరంతరం నియమిత పరిమాణంలో జలద్రవాలు ఊరుతూ, కొంత ద్రవం కంటిలోంచి బయటకు వస్తుంది. ఈ జలద్రవం అవసరం కన్న తక్కువ ఉత్పత్తి అయినప్పుడు కంటి వ్యాధులకు దారితీస్తుంది. పుట్టుకతో, నవజాత శిశువుల్లో, చిన్నతనంలోనూ వచ్చే అవకాశం ఉన్నగ్లాకోమా వ్యాధి 40ఏళ్ల పైబడిన వారిలో ఎక్కువగా కనిపిస్తుంది. గ్లాకోమా వ్యాధికి తీవ్రమైన లక్షణాలు ఏవీ కనిపించని కారణంగా కంటినొప్పి లాంటి లక్షణాలు అనుభవంలోకి వచ్చినప్పుడు నేత్ర వైద్యున్ని సంప్రదించాలి. తరుచుగా కంటి పరీక్షలు చేయించుకోవడం అనే మాత్రమే గ్లాకోమా ఎదుర్కొనే ఏకైకమార్గమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గ్లాకోమా వ్యాధిలో దీర్ఘకాలిక ( క్రోనిక్) తీవ్రమైన (అక్యూట్) గ్లాకోమా రకాలు ఉన్నాయి. వయస్సు, మానవజాతి, బిపి, షుగర్, ఇతర వ్యాధులు, కుటుంబ నేపథ్యం హ్రస్వదృష్టి లాంటి అంశాలపై దీర్ఘకాలిక గ్లాకోమా ఆధారపడి ఉంటుంది. నేత్రపీడనం అతిగా పెరిగినప్పుడు తీవ్రమైనగ్లాకోమా లక్షణాలకు దారితీస్తూ, అంధత్వం రావచ్చు. గ్లాకోమా సమస్య వచ్చిన తరువాత తిరిగి నయం చేయడం అసాధ్యం కావడంతో ఈ వ్యాధిని నిశ్శబ్ద అంధత్వవ్యాధి లేదా చూపును దోచుకునే దొంగ వ్యాధిగా వర్ణిస్తారు. తొలిదశలో గ్లాకోమాను గుర్తిస్తే నయం చేసి దృష్టిని కాపాడవచ్చు. వ్యాధి ముదిరితే నయం చేయడం వీలుకాదని తెలుసుకుందాం. తొలిదశలో గుర్తించబడిన రోగులకు కంటి చుక్కలు, ఔషధాలు, శస్త్రచికిత్స విధానంతో నయంచేసే ప్రయత్నాలు చేస్తారు. గ్లాకోమా ప్రమాదం 40 ఏళ్లు దాటిన ప్రజల్లో సాధారణంగా కనిపిస్తాయని తెలుసుకొని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి విధిగా నేత్ర పరీక్షలు చేసుకొని గ్లాకోమాకు దూరంగా, వెలుగులకు దగ్గరగా ఉండటానికి ప్రయత్నం చేద్దాం. ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకపోవడంతో గ్లాకోమా పట్ల ప్రజలకు జాగరూకత అత్యవసరం.ప్రపంచగ్లాకోమా వారం సందర్భంగా సమాజంలో ఉచిత నేత్ర పరీక్షల నిర్వహణ, గ్లాకోమా రోగులకు అవసరం చికిత్స,అవగాహన వేదికలు, ఉపన్యాసాలు, ప్రసారమాధ్యమాల ద్వారాప్రచారం,విద్యాలయాలలో వ్యాధి పట్ల సంపూర్ణఅవగాహన కల్పించడం జరగాలి.అదృశ్యశత్రువుగ్లాకోమా, ముందుచూపుతో తరుచుగా పరీక్షలు చేయించుకోవాలి. ●

# సమాన విద్యకోసం పరితపించిన 'సావిత్రి'

తండ సదానందం

పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్నట్లు బాల్యంలోనే సమాజ సేవ, పోరాడే తత్వం, ధైర్యం, నాయకత్వ లక్షణాలుగల ధీరవనిత. తాడిత, పీడిత ప్రజల బాగుకోసం, వారిని చైతన్యం చేయడం కోసం ఆజన్మాంతం కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి, మహిళ చైతన్యమూర్తి, విద్య ద్వారానే మహిళ అభివృద్ధి సాధ్యమని నమ్మి భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా స్త్రీవిద్యను ప్రవేశపెట్టిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే. విద్యనుంచి దూరం పెట్టబడి శూద్రులు, దళితులు, స్త్రీలకు సంబంధించిన విద్యపై ఎన్నో ఆంక్షలున్నా, వాటన్నింటిని ధైర్యంగా ఎదుర్కొని ప్రాణాలను పణంగా పెట్టి విద్యను అందించిన మహిళా విద్యాప్రదాత. చదువుల తల్లి అణగారిన వర్గాల మహిళలపట్ల వారి అభివృద్ధి పట్ల హక్కుల పట్ల నిరంతరం ఆలోచిస్తూనే విద్యావిషయంలో మాత్రం కుల ప్రసక్తి లేకుండా అన్ని కులాల వారికి బ్రాహ్మణ స్త్రీల కోసం కూడా విద్యను అందించడానికి, సమాన విద్యకు ఆనాడే నాందివేసిన విద్యాజ్యోతి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే. సావిత్రిబాయి పూలే దక్షిణ మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నాయగావు అనే చిన్న పల్లెటూరులో లక్ష్మీబాయి, కండోజి నేవసే పాటిల్ దంపతులకు మాలికులంలో జన్మించారు. ఆనాటి కాలంలో ఆడపిల్లకు ఆరేళ్లు రాగానే వివాహం చేసేవారు. సావిత్రిబాయికి తొమ్మిదవ యేటా 13సంవత్సరాల జ్యోతిబా పూలేతో వివాహం జరిగింది. జ్యోతిబా పూలే స్త్రీ విద్యావ్యాప్తి కోసం తన పొలంలోని మామిడి చెట్టు కింద పాఠశాల ప్రారంభించాడు. అందులో మొదటగా సుగుణబాయి, సావిత్రిబాయిలు విద్యార్థులు. ఇది స్త్రీవిద్యా ప్రయోగశాలగా చరిత్రలో నిలిచిపోయింది. పొలం పనులు పూర్తి అయ్యాక భోజనాలు ముగించుకొని ఆ మామిడి చెట్టు కింద భాషా సాహిత్యం, గణితం, సామాన్యశాస్త్రం వంటి అంశాలను అధ్యయనం చేయడం నేర్చుకోవడం జరిగింది. స్త్రీ విద్య పాపామని భావించే రోజుల్లో స్త్రీ విద్యావ్యాప్తి కోసం 1948లో పూణెలోని ఒక భవంతిలో స్త్రీల కోసం పాఠశాలను ఏర్పాటు చేశారు. ఆనాడు భారతీయులు అనేక కులాలుగా విభజించబడి అందరికంటే దయనీయమైన స్థితిలో స్త్రీ జీవించేది. స్త్రీలపట్ల నీచమైన అభిప్రాయాలు కలిగి ఉండడాన్ని గ్రహించిన సావిత్రిబాయి పూలే, ఆ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడటానికి ఆమె విద్యను అస్త్రంగా చేసుకుంది. జ్యోతిబాపూలే తోడుగా స్త్రీ విద్య, స్వేచ్ఛ రెండు లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు అడుగు వేసింది. 1851 సెప్టెంబర్ 18న పూణెలోని రాస్తాపేటలో అమ్మాయిల కోసం మరొక పాఠశాలను ప్రారంభించారు. ఇది సహించని వారు పూలే దంపతులపై దాడులు చేయడం, ఉపాధ్యాయులను పాఠశాలకు రాకుండా చేయడం వంటి కుట్రలు చేశారు. దీంతో సావిత్రిబాయిపాఠాలు చెప్పేందుకు స్కూల్‌కి వెళ్లగా ఆ విషయం తెలిసి కోపోద్రేకులైన శత్రువర్గం స్కూల్‌కి



నేడు సావిత్రిబాయి పూలే వర్ధంతి

వెళ్తున్నప్పుడు సావిత్రిబాయిపై పేడ, రాళ్లు విసరడం వంటి అవమానాలకు గురి చేయగా, చదువు చెప్పేందుకు వెళుతున్న నాపై పేడ రాళ్లు విసురుతున్నారా? ఇవి నాకు పూలతో సమానం. ఇలా ప్రోత్సాహం అందిస్తున్నందుకు నాకెంతో సంతోషంగా ఉంది అని లెక్కలేనటువంటి అవమానాలను, కష్టాలను భరిస్తూ సమాన విద్యకోసం కృషిచేశారు. ఈ క్రమంలోనే శాస్త్ర విరుద్ధమైన కార్యక్రమాలు జ్యోతిబా పూలే దంపతులు చేస్తున్నారని, జ్యోతిబాపూలే తండ్రి గోవిందరావుకు కోపంవచ్చేలా చెప్పి వారిని ఇంటి నుండి గెంటివేయించడం జరిగింది. సమాజం కోసం సర్వస్వం త్యాగం చేయాలని నిశ్చయించుకొని లక్ష్యం కోసం కష్టాలకు భయపడకుండా భర్తతోపాటే నడిచి విద్యాభివృద్ధికోసం, ప్రజలందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కోసం సుఖసంతోషాలను త్యాగం చేశారు. సమాజంలో జరుగుతున్న దురాచారాలను, బాల్య వివాహాలను అరికట్టి, వితంతు వివాహాలను ప్రోత్సహించి స్త్రీలకు అండగా నిలిచారు. కాశీబాయి అనే బ్రాహ్మణ వితంతు గర్భిణీ మహిళ ఆత్మహత్య చేసుకోబోగా ఆమెను రక్షించి, వారి ఇంటిలోనే ప్రసవం పోసి పుట్టిన మగ బిడ్డను దత్తత తీసుకొని చదివించి డాక్టర్ను చేశారు. యశ్వంతరావు పేదవారికి ఉచితంగా వైద్యం అందించేవాడు. 1876-77లోమహారాష్ట్రలో భయంకరమైన కరవు వచ్చి తిండి గింజలన్నీ పూర్తి అయిపోయి అంతా ఆకలితో అలమటిస్తున్నటువంటి సందర్భంలో పూలే దంపతుల హృదయం ద్రవించి, అలాంటి విపత్కర పరిస్థితిలో సత్యశోధక్ సమాజ్ అనే సంస్థ ద్వారా అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేసి నిరాశ్రయులైన పిల్లలకు భోజనం ఏర్పాటుచేశారు. వీరిఉత్సాహం, ధైర్యం,పట్టుదల సహకార భావాన్ని చూసిన మిత్రులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. శారీరకంగా బలహీనులైనా మానసిక ధైర్యంతో ఉండి సమాజ సేవకు సావిత్రిబాయి పూలేని ప్రోత్సహించిన మహోన్నత వ్యక్తి జ్యోతిబా పూలే 1890నవంబరు 28న తుదిశ్వాసవిడిచారు. అయినా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగిన సావిత్రిబాయి పూలే 1897 సంవత్సరంలో పూణె నగరాన్ని ప్లేగు మహమ్మారి చుట్టుముట్టినప్పుడు విలవిల్లాడుతున్న ప్రజానీకానికి నిరంతర సపర్యాలు చేసి ఆమె కూడా అదే వ్యాధికి గురై 1897 మార్చి 10వ తేదీన 66 సంవత్సరాల రెండు నెలల ఏడురోజుల వయసులో మరణించింది.దేశం కోసం పనిచేసిన వారు మరణించినా జీవించి ఉంటారని భగత్‌సింగ్ అన్నట్లు ఆమె జీవితం నిలువెత్తు నిదర్శనం. ఆకాలంలోనే విద్యద్వారానే అభివృద్ధి సాధ్యమని, మరి ముఖ్యంగా మహిళల విద్యఅవశ్యకమని భావించిన పూలే దంపతులు ఆ దిశగా కృషిచేయడం అద్వితీయం.నేటి పరిస్థితులు పరిశీలించినట్లయితే ప్రజాస్వామిక పాలక ప్రభుత్వాలు విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. సావిత్రిబాయిపూలే ఆశయాలను గాలికి వదిలేయడమే. మహనీయులను మరవకుండా,వారి ఆశయాలను కొనసాగించేలా ప్రజాస్వామికవాదులు, బుద్ధిజీవులు, మేధావులు కృషి చేయాలి. ●

# గుంటూరు వార్త

# అధిక లోడుతో ఇసుక లారీలు

## - లింకు రోడ్లలో తరలింపు

**పెదకూరపాడు (అమరావతి) మార్చి 9 ప్రభాతవార్త** : నాడు నేడు పేరుతో ఇష్టారాజ్యంగా ఇసుకను దోచుకుంటున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పొందుగల రీచ్ నుండి నిత్యం భారత్ బెంజ్ లారీలలో ఓవర్ లోడ్‌తో ఇసుకను తరలిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. నాడు - నేడు పేరుతో 20 టన్నుల బిల్లులో రాసి 45 టన్నుల వరకు ఓవర్ లో లారీలు లింక్ రోడ్లలో పిడుగురాళ్ళ, నరసరావుపేట, గుంటూరు తదితర ప్రాంతాలకు తరలి వెళ్తున్నాయని ప్రజలు తెలిపారు. నియంత్రించాల్సిన ఎస్ఈబి, రోడ్డు రవాణాశాఖ ఇన్‌స్పెక్టర్, అమరావతి పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఓవర్ లోడ్ వాహనాలకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నెలల క్రితం వేసిన లింకు రోడ్లు జూపూడి, అత్తలూరు, హుస్సేన్‌నగరం, రామాపురం, గారపాడు గ్రామాలలో రోడ్లు చిన్నాభిన్నమయ్యాయని వాహన చోదకులు తెలిపారు. నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం నిద్ర అవస్థలో ఉన్నారని ప్రజలు తెలిపారు. ప్రత్యేక విజిలెన్స్ అధికారులు నిఘా వేసి ఓవర్ లోడ్ వాహనాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



ఓవర్ లోడుతో వెళ్తున్న లారీలు



లారీలు రాకతో గుంటలమయంగా మారిన రహదారులు

# నేడు "దర్పణం" పుస్తకావిష్కరణ, "పాకుడురాళ్ళు" నాటక ప్రదర్శన

**గుంటూరు కల్చరల్, మార్చి 9,ప్రభాతవార్త** : గుంటూరు కళాపరిషత్ రజతోత్సవ ప్రత్యేక సంచిక "దర్పణం" పుస్తకావిష్కరణ మహోత్సవం శుక్రవారం సాయంత్రం 6.30గంటలకు స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞానమం దిరంలో జరుగుతుందని గుంటూరు కళాపరిషత్ అధ్యక్ష,కార్యదర్శులు వల్లూరు తాండవ కృష్ణ, బి.పూర్ణ తెలిపారు. విజ్ఞానమందిరం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు పుస్తకాన్ని ఆవిష్కరిస్తారన్నారు.ముఖ్యఅతిదిగా ప్రఖ్యాత నాటక రచయిత,ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సంస్కృతి సమితి విశ్రాంత ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్ హాజరవుతారని తెలిపారు.అదేవిధంగా ప్రముఖ సాహితీవేత్త,హిందూ కళాశాల తెలుగుశాఖాధిపతి డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జునరావు పుస్తక పరిచయం చేస్తారని వివరించారు.ప్రముఖ నాటక రచయిత దర్పణం సంపాదకులు,అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ అతిధిగా హాజరుకానున్నట్లు తెలిపారు.సభానంతరం నస్రీన్ ఇషాక్ దర్శకత్వం వహించిన డాక్టర్ రావూరి భరద్వాజ 'పాకుడురాళ్ళు" నాటక ప్రదర్శన జరుగుతుందని,600పేజీల నవలను 10యూనిట్లుగా కుదిచి 1.40నిమిషాల నాటకంగా మలచినట్లు తెలిపారు.మంజరీ అనే ఆశాజీని సినీపరి శ్రమలోనికి అడుగుపెట్టే సన్నివేశాలతో పాటు అడుగుపెట్టాక ఎదురయ్యే పరిస్థితులు వాటి పరిణామాలనూ ఈ నాటకం ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చెప్పారు.ఈ సమావేశం లో గుంటూరు కళాపరిషత్ ఉపాధ్యక్షులు పివి మల్లికార్జునరావు,నాయుడు గోపి పాల్గొన్నారు.





# ప్రతి మహిళా రోజు యుద్ధం చేయాల్సిన పరిస్థితి

**గుంటూరు కల్చరల్, మార్చి 9,ప్రభాతవార్త** : 21వ శతాబ్ధంలో ఉన్నా నేటికీ మహిళలు వివక్షనిండిన సమాజంలో జీవిస్తున్నారని స్థిరమైన ప్రశాంతమైన భవిష్యత్తుకోసం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి మహిళా ప్రతిరోజూ యుద్ధం చేయాల్సి వస్తుందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సభలో పాల్గొన్న మహిళా మేధావులు,సాహితీవేత్తలు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త వి.జయ మాట్లాడుతూ ఎన్నో అద్భుతాలకు ఛిహ్నంగా నిలుస్తున్నా సమాజం ఆమెపట్ల చూపిస్తున్న దోరణి మాత్రం మారటం లేదన్నారు.ప్రముఖ రచయిత్రి ఎ.వి.కె. సుజాత మాట్లాడుతూ మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవమని అమానవీయ పని పరిస్థితులకు వ్యతిరేకంగా ఉపాధి భద్రత,8గంటల పని,కనీసవేతనం ఓటుహక్కు కోసం పోరుసల్పిన మహిళా స్పూర్తిని మననం చేసుకోవాల్సిన రోజన్నారు.మహిళా మేధావులు జయ,సుజాతలను అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా సత్కారించారు.



# జిల్లా క్రీడా ప్రాధికారిత సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ

**గుంటూరు విద్య, మార్చి 9,ప్రభాతవార్త** : జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ గుంటూరు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయం 7గంటలకు స్థానిక బి.ఆర్.స్టేడియం నుండి ర్యాలీని జిల్లా క్రీడా ప్రాధికర సంస్థ,ముఖ్యకార్య నిర్వాహణాధికారి ఎస్.పల్లవి ప్రారంభించారు. ర్యాలీలో మహేష్ బాబు,చీఫ్ కోచ్, నరసింహారెడ్డి స్పోర్ట్స్ ఆఫీసర్ శాప్ శ్రీనివాసరావు,సూపరింటెండెంట్,స్టేఫ్ మరియు క్రీడా శిక్షకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.గురువారం ఉదయం బి.ఆర్.స్టేడియంలో మహిళా క్రీడాకారులకు 100,200,400మీటర్ల అథ్లెటిక్స్ రన్ పోటీలను నిర్వహించారు.



# మత్తు పదార్ధాలకు దూరంగా ఉండటం కౌమార బాలల బాధ్యత

**పెదకాకాని,మార్చి9,ప్రభతవార్త:** మండల పరిధిలోని కొప్పురావురు గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలనందు ఛైల్డ్‌రైట్స్ అడ్వొకేసీ ఫౌండేషన్ క్రాఫ్ ఆధ్వర్యంలో మంచి అలవాట్లు సంపూర్ణజీవితం మత్తుపదార్ధాలకు దూరంగా ఉండటం కౌమారబాలల బాధ్యత అవగాహన కారర్యక్రమం గురువారం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో డాక్టర్.ఎస్.రామాంజిరెడ్డి వైధ్యాధికారి





మాట్లాడుతూ మత్తు పదార్ధాలకు ఆలవాటు పడినవిధ్యార్ధులు,యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతన్నారని,ఒక్కసారి దినికి బానిసలైన తరువాత నేరాలుచేయటానికి వెనకాడరని,బాలలు వారి బంగారు భవిష్యత్తునుపాడు చేసుకోవడంజరుగుతుందాని తెలిపారు.మత్తు పదార్ధులను వాడటం ద్వారా డిప్రెషన్,ఆందోళన,మానసిక సమ్యసలు, గుండెసంబంధిత ,శ్వాసకోశ వ్యాధులువస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఆలాసాంబశివరావు, సంధ్యారాణి,ఎ.ఎన్.యమ్.రాజ్యలక్ష్మి పాఠశాల హ్‌చ్.యమ్.డీ.ప్రభాకరావు, పాఠశాలసిబ్బంది, బాల.బాలికలు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 11 నుంచి ఈఏపిసెట్ దరఖాస్తుల స్వీకరణ

**గుంటూరు విద్య, మార్చి 9,ప్రభాతవార్త** : ఇంజనీరింగ్,వ్యవసాయం,ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఈఏపిసెట్ ధరఖాస్తుల స్వీకరణకు ఈనెల 10న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది.ఈనెల 11 నుంచి ఏప్రిల్ 15వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులను స్వీకరిస్తారు.అపరాధ రుసుములతో మే14 వరకు అవకాశం ఉంటుంది.మే 5నుంచి అభ్యర్ధులు హాల్‌టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఎంపిసీ విభాగం వారికి మే 15నుంచి 18వరకు ప్రవేశ పరీక్ష ఉంటుంది.ఈసెట్‌కు బుధవారం ప్రకటన విడుదల చేయగా...ఐసెట్‌కు 17న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.

# 14న నులిపురుగుల నివారణ ట్యాబెట్ల పంపిణీ

**గుంటూరు విద్య, మార్చి 9,ప్రభాతవార్త** : పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ఈనెల 14న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యా సంస్థల్లో నులిపురుగు నివారణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు డీఈవో పి.శైలజ తెలిపారు.ఒకటి నుండి 18ఏళ్ళలోపు వయస్సుగల పిల్లలతో పాటు కిశోర బాలలందరికీ ఈనెల 14న అల్బెండజోల్ 400ఎంజి మాత్రలను అన్ని అంగన్‌వాడీ ప్రాధమిక,ఉన్నత పాఠశాలలు,కళాశాలలో ఉచితంగా అందజేస్తామని తెలిపారు.దీనిపై విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రతి ఒక్క విద్యార్థి నులి పురుగుల నివారణ మాత్రలను తీసుకునే విధంగా చూడాలని ఉప విద్యాశాఖాధికారులు,ఎంఈఓలతో పాటు అన్ని యాజమాన్యాల్లో ని పాఠశాలల హెచ్‌ఎంలను ఆదేశించారు.ఆరోజున అందుబాటులో లేకుండా ఉన్న పిల్లలకు ఈనెల 18న జరిగే మాస్ ఆప్ కార్యక్రమంలో మాత్రలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ఏదైనా అత్యవసర వైద్య సహాయానికి 104నంబర్‌కు కాల్ చేయాలని తెలిపారు.

# శాసన మండలి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**బాపట్ల,మార్చి9,ప్రభాతవార్త** : గ్రాడ్యుయేట్,ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన మండలి ఎన్నికల్లో ఓటర్లరు తమ ఓటు హాక్కును స్వేచ్ఛగా నిర్వహించుకోవాలాన్నారు.ఓట్లు వేయడానికి వెల్లెటువంటి ఓటర్ల తప్పని సరిగా తీసుకు వెళ్ళాలన్నారు. చిత్తూరు,నెల్లూరు ప్రకాశం గ్రాడ్యుయేట్ నియోకవర్గానికి 22 మంది అభ ్యర్ధులు పోటీ చేస్తున్నారన్నారు. బాటప్ల జిల్లాలోని 13 మండలాల్లో 26,390 మంది గ్ర్యాడ్యుయేట్ ఓటర్ల కోసం 27 పోలింగ్ కేంద్రానలు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా ఉపాధ్యాయ నియోజకరవ్గం నుంచి 8 మంది అభ్యర్ధులు పోటీ చేస్తుండగా బాపట్లలో 1,789 మంది ఓటర్లు ఉన్నారని వీరికోసం 13 పోలింగ్ కేంద్రానలు ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్ధుల ప్రచారం 12వ తేది సాయింత్రం 6 గంటలకు ముగుస్తుందన్నారు. ఓటర్లు ఏవిధంగా ఓటువేయాలనే అంశంపై మండల స్థాయి అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే 90 శాతం స్లీప్‌లు అందించామన్నారు. ఓటు హాక్కు వినియోగించుకోవడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు9 ప్రత్యేక సాధారణసెలవు అనుమతి ఉందన్నారు. ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహిండానికి 400 మంది ఉద్యోగులు నియమించామన్నారు. బందోభస్తు కోసం 666 మంది పోలీసు సిబ్బందిని నియమించామన్నారు.ఎన్నికల సామగ్రిని పరిశీలించడానికి మైక్రో అబ్జర్వలను నియమించామన్నారు.13 ఫ్లయింగ్ స్వాడ్ బృందాలు 6 స్టాస్టికల్ సర్వే బృందాలు పనిచేస్తున్నాయన్నారు.

ఈ నెల 12వ తేది ఎన్నికల సామగ్రిని పంపిణి చేస్తున్నామన్నారు. దీనకోసం 5 సెక్టార్లను ఏర్పాఉ చేయండం జరిగిందన్నారు. సామగ్రిని ఎన్నికల సిబ్బ ందిని తరలిండానికి నిర్దేశించి రూట్లలోనే వాహనాలు వేలతాయన్నారు. పోలింగ్ బూత్‌లలో సీసీకెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.విధుల్లో ఉన్నపోలీసులు ఓటు హాక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పిస్తున్నామన్నారు.దీని కొసం చీరాల ఆర్డీఓ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ వేయడానికి ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

ఎన్నికల రోజు మద్యం దుకాణాలకు అనుమతి లేదన్నారు.బాపట్ల పరిదిలోరెండు తీవ్ర సమస్మాత్మక,7 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. అయా కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓటర్లకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,అడిషనల్ ఎస్పీ పి.మహేష్,తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

# నగరపాలక సంస్థ కాల్‌సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ

**గుంటూరు నగరపాలక సంస్థ, మార్చి 9,ప్రభాతవార్త** : నగర ప్రజల నుండి స్థానిక సమస్యల పరంగా అందే ఫిర్యాదులు పక్కాగా నమోదుచేసి,సంబంధిత అధికారులకు పంపాలని నగరపాలక సంస్థ కాల్‌సెంటర్ సిబ్బందిని కమీషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు.గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాల్ సెంటర్‌ను కమీషనర్ తనిఖీ చేసి,రిజిస్టర్‌లో నమోదు చేసిన ఫిర్యాదుదారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడారు.నగర ప్రజలు తమ స్థానిక సమస్యలపై కాల్ సెంటర్ లేదా వాట్సయాప్ కు ఇచ్చే ఫిర్యాదులను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆయా సమస్యల వారిగా విభాగాధికారులకు పంపాలన్నారు. సమస్య పరిష్కారమైన తర్వాత ఫిర్యాదుదారులకు సమాచారం ఇచ్చి ఫిర్యాదును క్లోజ్ చేయాలని స్పష్టంచేశారు.అందిన ఫిర్యాదుల్లో పట్టాభిపురం ,కృష్ణనగర్ ల నుండి ఫిర్యాదు చేసినవారికి కమీషనర్ నేరుగా ఫోన్ చేసి వారి సమస్య తెలుసుకొన్నారు.నగరంలో ఇంకనూ తాగునీటి సమస్యపై ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని ఏఈల వారీగా తాగునీటి సరఫరా పై పిన్ పాయింట్ నివేదిక ఇవ్వాలని ఎస్ఈ ని ఆదేశించారు.కాల్‌సెంటర్‌కి అందే ఫిర్యాదుల పరిష్కారం సత్వరంగా సంపూర్ణంగా ఉండాలని,సదరు ప్రాంతాలను ఆకస్మిక తనిఖీలు చేస్తామని తెలిపారు.నగర ప్రజలు కూడా తమ స్థానిక సమస్యలపై అందుబాటులోని వార్డు సచివాలయంలో ఫిర్యాదు చేయవచ్చని లేదా నగరపాలక సంస్థ కాల్‌సెంటర్ 0863-2345103,104, 105 నంబర్లకు లేదా 98499 08391కు వాట్స్ అప్ చేయవచ్చని తెలిపారు.





కాల్ సెంటర్‌లోని రికార్డులను పరిశీలిస్తున్న కమిషనర్

# ఘనంగా సిబార్‌లో మహిళాదినోత్సవం వేడుకలు

**పెదకాకాని,మార్చి9,ప్రభాతవార్త:** మండలపరిధిలోని తక్కెళ్ళపాడు సిబార్‌దంతవైద్య కళాశాలలో అంతర్జాతీయమహిళాదినోత్సవం పురస్కరించుకుని గురువారం ఆర్థోడాటిక్స్ విభాగం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈరార్యక్రమాన్నికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన వైయస్.ఆర్.ఆరోగ్యవిశ్వ విధ్యాలయరిజిస్ట్రార్ డాక్టర్‌రాధికరెడ్డి మాట్లాడుతూ సిబార్‌దంత వైద్యకళశాలలో80శాతం విధ్యార్ధులు,60శాతం మహిళాఅధ్యాపకులు ఉండటం అభినందనీయమున్నారు,కుటుంబ దేశ ఆర్థికప్రగతి మహిళల భాగస్వామ్యం విశిష్టత ప్రాముఖ్యతను గూర్చి వివరించారు,మహిళలు ధైర్యంగా సవాళ్లను ఎదుర్కొనిఅన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నరు.అనంతరము 36ఎళ్ల విశ్వవిధ్యాలయం చరిత్రలో మొట్టమొదటి మహిళారిజిస్ట్రార్గ నియమించబండిన డాక్టర్ రాధికరెడ్డిని కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో సిబార్‌దంత వైద్యకళాశాల డీన్ డాక్టర్ లింగంనేని కృష్టప్రసాద్, డైరెక్టర్.కృష్ణమోహన్,ఎక్స్ ఈసీ మెంబర్ డాక్టర్.పి.రేవతి,ప్రిని ్సపాల్.డాక్టర్.బివి.రమణారెడ్డి,అధ్యాపకులు, విద్యార్ధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విజయడైరీ ద్వారా కళ్యాణమస్తు

**చాట్రాయి,మార్చి9,ప్రభాతవార్త**

విజయడైరీలో పాలుపోసే వారికి అనేక బహుమతులు అందచేస్తున్నట్లు విజయడైరీ జిల్లా డైరక్టరు బొట్టు రామచంద్రరావు చెప్పారు. మండలంలో మర్లపాలెం గ్రామానికి చెందిన ఒబిల్లనేని వరప్రసాద్ కుమార్తె స్రవంతికి ఆయన కళ్యాణమస్తు పథకం క్రింద 20వేలు విలువైన బంగారు నాణెంను అందచేశారు. అదే విధంగా మండలంలోని చిత్తపూరు కమ్మటూరులోని పాలకేంద్రంలో పాలుపోస్తున్న మామిళ్లపల్లి శ్రీనివాసరావు కుమారుడు రాముకు కూడా కళ్యాణమస్తు పథకం కింద 20వేలు విలువైన బంగారు నాణెంను ఆయన అందచేశారు. అందువల్ల విజయ డైరీలో పాలు పోసి అన్ని పథకాలను వర్తింప చేసుకోవాలని ఆయన కోరారు. పాలు ధర కూడా ఎక్కువగా ఇస్తున్నందున ప్రజలు బయట కేంద్రాలకు విజయడైరీకి తేడా తెలుసుకొవాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, పాల ఉత్పత్తిదారులు, సహకారం సంఘ అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# హైస్కూల్లో కూలడానికి సిద్ధంగా ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్

## పట్టించుకోని అధికారులు

**ఎ కొండూరు, మార్చి 9, ప్రభాతవార్త** :ఎ కొండూరు మండలం కంభంపాడు జడ్పీ హైస్కూలు గ్రౌండ్‌లో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకు శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉన్న సంబంధిత గ్రామ పంచాయతీ శాఖ ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం పట్ల ఆ ప్రాంత చిరువ్యాపారులు, హైస్కూలు విద్యార్థులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఓవర్ హెడ్ ట్యాంకు గత ఎన్నో ఏళ్ల నుండి శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉండడం వల్ల ఈ ట్యాంక్ ద్వారా గ్రామంలో పైప్‌లైన్ ద్వారా కుళాయిలకు నీటి సరఫరాను ఏనాడో నిలిపివేశారు. ప్రస్తుతం ఈట్యాంక్ శిథిలమై ఆ ట్యాంక్ పరిసరాల్లో ఎన్‌హెచ్-30 జాతీయ రహదారి డ్రైనేజ్ పక్కన బడ్డీకొట్లు పెట్టుకొని, బార్బర్, సైకిల్ షాపులకు సంబంధించిన స్పేర్‌పార్టులు విక్రయించే చిరు వ్యాపారులు వ్యాపారం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ ట్యాంక్ ఎప్పుడు కూలిపోతుందోనని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. ఇకనైనా ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ కూలి విద్యార్థులపై చిరువ్యాపారులపై పడి ప్రమాదాలు జరుగక ముందే ఈ ట్యాంక్‌ను తొలగించి, కొత్త ట్యాంకును నిర్మించి కుళాయిలకు నీటి సరఫరాను పునరుద్దరించాలని, ఈ ప్రాంత ప్రజలు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులుకు విజ్ఞప్తి చేశారు.



## ఎవర్‌గ్రీన్ రంగంగా

# ఇంజనీరింగ్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి9, ప్రభాతవార్త:** మారుతున్న కాలానికి అనుగుణంగా సమాజ అవసరాలు తీర్చేలా విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని వెల్లూరు(తమిళనాడు)లోని విట్ స్కోప్ డీన్ ఆచార్య కె.రమేష్‌బాబు సూచించారు. వర్సిటీలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు గురువారం 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్

**- సృజనాత్మకతతో అపార ఉపాధి అవకాశాలు**
**- వెల్లూరు విట్ డీన్ ఆచార్య రమేష్‌బాబు**

కంప్యూటింగ్ టెక్నాలజీస్' అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న ఆచార్య రమేష్‌బాబు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అనేది ఎవర్‌గ్రీన్ రంగంగా నిలుస్తుందన్నారు. ఈ కోర్సు దశాబ్దాల నుంచి మనుగడ సాగిస్తుందన్నారు. విద్యార్థులు, నైపుణ్యంను, సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు. కంప్యూటర్ సైన్స్ అనేది నిరంతరం ఉంటుందని దానిలో వచ్చే మార్పులను అవగాహన చేసుకోవాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోడైతే కంప్యూటర్ సైన్స్‌లో ఉన్నతంగా రాణించవచ్చునన్నారు. ప్రస్తుతం ఉన్న ఐఓటి, బ్లాక్‌చైన్, బయో ఇన్ఫర్మేటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ వంటి కోర్సులకు అధికంగా డిమాండ్ పెరుగుతుందన్నారు. వాటిపై నాలెడ్జ్ సాధించిన వారికి అపార ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. వీటిల్లో వచ్చే వేతనాలు సైతం అత్యధికంగానే ఉంటాయని పేర్కొన్నారు. దీనికి కారణం వ్యాపార, ఉత్పత్తి రంగాల్లో రోజుకో క్రొ ఆవిష్కరణ వస్తుందన్నారు. కొత్త కొత్త ఉత్పత్తి వినియోగదారుల ముందు ఉంటోందని పేర్కొన్నారు. వీటి తయారీ వెనుక ఎంతోశ్రమ, పరిశోధన ఇమిడి ఉంటాయని వాటికి సంబందించిన రీసెర్చ్ అ ండ్ డెవలప్‌మెంట్ నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ మానవ మేథస్సుతోనే సాంకేతికత వృద్ధి చెందుతుందని అవసరాలకు తగినట్లుగానే సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. వాటికి బానిసలుగా కాకూడదన్నారు. వర్సిటీలోవిద్యనబ్యసిస్తున్న విద్యార్థులు ఉద్యోగాలతో వెళ్ళేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులోబాగంగా నిరంతరం ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారిని ఆహ్వానించి సదస్సులు నిర్వహిస్తున్నామని, వాటిపై అవగాహన పెంచుతున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏదైనా కష్టపడితే సాధించవచ్చు అంటారు కానీ అందులో ఇష్టం కూడా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఆదిశగా నూతన సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టిసారించి ఉజ్వల భవితకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య, డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





వెల్లూరు విట్ డీన్ ఆచార్య రమేష్‌బాబును సన్మానిస్తున్న ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్


NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635,
Mail ID- rm.secunderabad@indiaseeds.com

E-TENDER NOTICE FOR CIVIL WORK

E-Tenders areinvited under Two Bid system "**FOR CONSTRUCTION OF RCC SLAB CULVERT AT AREA OFFICE, NSC, GUNTUR.** The Bid may be seen and downloaded from NSC website **www.indiaseeds.com** or **https://indiaseeds.enivida.com**. The last date & time for submission of Bids is **01.04.2023 at 15.00 Hrs. and Technical Bid will be opened on same day at/ after 15.30 Hrs**. The detailed terms and conditions can be seen from tender documents.
Any changes will be placed only on NSC web-site www.indiaseeds.com.
No. Engg 12(01)/Civil-Guntur)/NSC: HYD/22-23/o2 (A BRITTO)
DATED: 09.03.2023 REGIONAL MANAGER

## శ్రీ పార్వతీ దేవి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**యడ్లపాడు, మార్చి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలె ం గ్రామ సమీపంలోని జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న శ్రీ పార్వతీ దేవి అమ్మవారి దేవాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు, ఎన్టీఆర్ కృష్ణా జిల్లాల రీజినల్ కో అర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత నెల 20వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్ధులను 18మందిని వెల్లడించగా వాటిలో ఎమ్మెల్యే కోటా క్రింద ఎమ్మెల్సీ అభ్యర్ధిగా మర్రి రాజశేఖర్‌ను ఖరారు చేస్తూ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో భాగంగా గురువారం రాజశేఖర్ తన నామినేషన్‌ను దాఖలు చేసేందుకు చిలకలూరిపేట పట్టణంలోని తన నివాసం నుంచి కార్యకర్తలతో కలిసి బోయపాలెం గ్రామం చేరుకొని అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి నేరుగా రాష్ట్ర సచివాలయానికి వెళ్లారు. అయనతోపాటు నియోజక వర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుండి నాయకులు, కార ్యకర్తలు తరలి వెళ్లారు.

## వాతావరణ సంక్షోభం అప్రమత్తత

**గుంటూరు కల్చరల్, మార్చి 9,ప్రభాతవార్త :** వాతావరణ సంక్షోభాలు ఇక నిత్యకృత్యం కానున్నందున వీటి దుష్ప్రభావాన్ని ధీటుగా ఎదుర్కొనేలా విధానరూపకల్ప చేయడమే తక్షణకర్తవ్యంగా పాలకులు కదలాలని అవగాహన సంస ్థ సభ్యుల సమావేశం డిమాండ్ చేసింది.సా ్థనిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో వాతావరణ సంక్షోభం అప్రమత్తత అంశంపై పాల్గొన్న సంస్థ సభ్యులు చర్చించారు.సమావేశంలో జనవిజ్ఞాన వేదిక నాయకుడు చలమారెడ్డి మాట్లాడుతూ పసిఫిక్ మహాసముద్రంలో పవనాల సహజమారు ్పవల్ల ఈ ఏడాది ప్రపంచ ఉష్ణోగ్రతలు పెరిగి వాతావరణ దోరణుల్లో సంక్షోభం తప్పకపోవచ్చని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తునా ్నరన్నారు.2023లో ఉష ్ణవాతావరణ దోరని అయిన ఎల్‌నినో విరుచుకుపడే ప్రమాదం నూటికి తొంబైఫాళ ్ళ ఉంటుందని తెలుస్తుందని అదే జరిగితే ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు 1.5డిగ్రీల మేర పెరుగుతాయన్నారు.జిల్లా మెడికల్ షాపుల సంఘం కార్యదర్శి సాయిరం మాట్లాడుతూ పరిస్థితి ముందే తెలియరావడంతో నగర వ్యూహకర్తల మొదలు గ్రామీణ రైతులదాకా అందరూ ఇక నష్టనివారణ చర్యలకు దిగాలన్నారు.సమావేశంలో ఉపాధ్యాయ ఉద్యమనేత టివి సత్యనారాయణ,సంస్థ సభ్యులు మల్లికార్జునరావు,బివి ప్రసాద్‌లు ప్రసంగించారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

**గుంటూరు విద్య, మార్చి 9,ప్రభాతవార్త :** ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్,కేర్‌వెల్ హాస్పటల్ అధినేత డాక్టర్ షేక్ నాగూర్‌బాషా పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ గౌస్‌భాషా తెలిపారు.స్థానిక గుంటూరువారితోట 7వ లైన్‌లోని కేర్‌వెల్ హాస్పటల్ ఉదయం 10నుంచి సాయంత్రం 6గంటల వరకు ఉచిత వైద్యశిబిరం జరుగుతోందన్నారు.నగరప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## స్టూడెంట్ అభ్యాసన ప్రక్రియకు మరింత మెరుగు

**గుంటూరు విద్య, మార్చి 9,ప్రభాతవార్త :** స్టూడెంట్ అభ్యాసన ప్రక్రియకు మరింత మెరుగు దిద్దుతున్నామని లీడ్ సుమిత్ మెహతా పేర్కొన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలు గల పాఠ్యప్రణాళికతో మల్టిమెడల్ భోధన అభ్యసన పద్దతులతో,టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలతో నెప్ 2020కి అనుగుణమైంది లీడ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ సిస్టం అని ఆయన పేర్కొన్నారు.లోతుగా కాన్సెప్ట్‌లను అర్ధం చేసుకోవడంలో అన్ని సబ్జెక్టుల్లో నైపుణ్యం సాధించడంలోనూ విద్యార్థులకు తోడుగా నిలుస్తుందనీ వెల్లడించారు.ఆం ధ్రప్రదేశ్‌లోని 240కి పైగా స్కూళ ్లలో లీడ్ యొక్క ఇంటిగ్రెటెడ్ స్కూల్ సిస్టం ఇప్పటికే అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో 90వేల మంది విద్యార్ధులకు ప్రయోజనం కలుగుతోందని వెల్లడించారు.అంతకుమించి 2500పైగా మందికి పైగా టీచర్లు ఇప్పటికే లీడ్ ద్వారా శిక్షణ పొంది సర్టిఫై అయ్యారని లీడ్ కో-ఫౌండర్,లీడ్ సుమీత్ మోహతా పేర్కొన్నారు.

## మహిళలకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు

**గుంటూరు విద్య, మార్చి 9,ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సుప్రసిద్ధ టెలికామ్ ఆపరేటర్ వి.జాబ్ సెర్చ్ ప్లాట్‌ఫామ్ అప్నాతో భాగస్వామ్యం చేసుకునే అర్హత గల మహిళలకు ఉద్యోగ ఉపాది అవకాశాలను కల్పిస్తుందని సంస్థ ప్రతినిధి తెలిపారు.ఈ యాప్ ద్వారా మహిళలు టీచర్లు,టెలికాలర్లు,రిసెప్షనిస్టులు మొదలైన ఉద్యోగాల కోసం ధరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.వీటితోపాటుగా వేలాది పార్ట్‌టైమ్,వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు సైతం వి.యాప్‌పై వి.జాబ్స్,విద్య వేదికపై లభిస్తాయని తెలిపారు.ఈ ఆఫరింగ్స్ వి యాప్‌పై మార్చి 7నుంచి 14వరకు అందుబాటులో ఉంటాయన్నారు.

## చేయి..చేయి కలుపుదాం

**గుంటూరు కలెక్టరేట్, మార్చి 9,ప్రభాతవార్త :** చేయి,చేయి కలుపుదాం స్వచ్ఛతలో గుంటూరును అగ్రసా ్థనంలో నిలుపుదాం అని ఎమె ్మల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం 32వ డివిజన్ కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛసర్వేక్షణ్ ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ "దైవత్వానికి వెన్నంటి ఉండేది పరిశు భ్రమైన పరిసరాలే" ఆరోగ్యమైన గుంటూరును ఆవిష్కరించాలంటే ప్రతి ఒక్కరూ చురుకైన భాగస్వాములు కావాలని కోరారు.ఈ స ్వచ్ఛ సర్వేక్షణ్ 2023 ఉద్యమంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు స ్వచ్ఛందంగా పాల్గొన్నప్పుడే స్వచ్ఛ గుంటూరు కల సాకారం అవుతుందని చెప్పారు.ఈ పవిరత కార్యక్రమంలో పాల్గొనేందుకు అందరూ ఆహ్వానితులే అని అప్పిరెడ్డి తెలిపారు.శు భ్రత లేనిదే భద్రత లేదు.మార్పు మనతోపాటు మన ఇల్లు,మన పరిసరాల నుండే మొదలవ్వాలన్నారు.ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు దృష్ట్యా చేపట్టే ప్రతి కార్యక్రమంలో ప్రజలు మేము సైతం అంటూ భాగస్వాములు అవడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మనర్ బత్తుల దేవానంద్,అర ్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్,ఏంహెచ్‌ఓ భానుప్రకాష్,వివిధ డివిజన్‌ల అధ్యక్షులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సంగీత సన్మండలి వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు కల్చరల్,మార్చి 9,ప్రభాతవార్త :** గాయిత్రి మహిళ సంగీత సన్మండలి 26వ వార్ ్షికోత్సవ వేడుకలు ఈనెల 11,12తేదీల్లో బృందావన్‌గార్డెన్స్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో జరుపుకోనున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషరాణి తెలిపారు.రెండు రోజుల పాటు సాయంత్రం ప్రముఖ విద్వాంసులచే సంగీత విభావరి కార్యక్రమం ఉంటుందన్నారు.

## కనుల పండువగా శ్రీలక్ష్మీనారాయణుల కళ్యాణం

### - మహా పూర్ణాహుతి

**గుంటూరు కల్చరల్, మార్చి 9,ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని శ్రీఅష్టలక్ష్మీ సమేత శ్రీలక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 26నుండి విశేషంగా నిర్వహిస్తున్న 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఉదయం 8 గంటల నుండి శ్రీ లక్ష్మీనారాయణుల కళ్యాణం,శ్రీలక్ష్మీనారాయణ హోమం మహా పూర్ణాహుతి,విశేష అన్నసమారాధనతో వార్షిక బ్రహ్మోత్సవాలు సుసంపన్నమై నాయి.ఆలయ నిర్వాహకులు మర్రిప్రసాద్ అర్చక బృందం నిర్వహణలో లక్ష్మీనారాయ ణుల కళ్యాణం వేదమంత్రాల నడుమ భక్తుల గోవిందనామంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.లక్ష్మీనారాయణులకు చామంతి, గులాబీలు,మల్లెలు, కనకాంబ రాలు,సంపెంగ వంటి అనేక పుష ్పలతో,సుగంధ ద్రవ్యాలతో కనుల పండువగా పుష్పాభిషేకం.అనంతరం లక్ష్మీనారాయణ హోమం వేదమంత్రాల నడుమ భక్తిశ్రద్ధలతో మర్రిపాటి ప్రసాద్,శివాలయం అర్చకులు భాస్కర్ స్వామి కళ్యాణంలో పాల్గొన్న దంపతులు,భక్తుల గోవిందనామ స్మరణతో మహా పూర్ణాహుతి నిర్వహించి ఆలయ సంప్రోక్షణ,భక్తులకు సంప్రోక్షణ చేసి తీర్ధ ప్రసాదాలను అందించారు.శివాలయం ప్రాంగణం మరియు రెండు ప్రాంతాల్లో అన్నసమారాధన విశేషంగా నిర్వహించారు.4గంటల వరకు కొనసాగిన అన ్నప్రసాద వితరణలో సుమారు 10వేల మందికి పైగా అన్నప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా మర్రిపాటి ప్రసాద్ మాట ్లడుతూ వార్షిక బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించడానికి సహకరించిన దాతలకు,భక్తులకు,ఆలయ అర్చక బృందం,సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ఆ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## శాసన మండలి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి రాజకీయ పార్టీలు సహాకరించాలి

**బాపట్ల,మార్చి9,ప్రభాతవార్త :** శాసన మండలి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని రాజకీయా పార్టీలు సహాకరిచాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు .గ్రాడూ ్యయేట్ ,ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలపై గురువారం రాజకీయా పార్టీ నాయకులతో కలెక్టర్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరించి రాజకీయా పార్టీలు వ్యవహారించాల్సి ఉంటుందన్నారు.బిఎల్‌ఓల ద్వారా ఓటర్ల స్లీప్‌లను ఓటర్లకు అందిస్తున్నామన్నారు. శానసమండలి ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాల ద్వారానే ఓట్లు వేయాల్సి ఉన్నందును ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. రాజకీయ పార్టీ ఎజెంట్లను దృవీకరించిన తదుపరి ఎన్నికల బూత్‌లోకి గుర్తింపు కార్డులతో అనుమతిస్తామన్నారు. దీని కోసం ముందస్తుగా ఎజెంట్ల ఫోటోలు,దృవీకరణ పత్రాలు ఎన్నికల అధికారులకు ఇవ్వాలన్నారు.పోలింగ్ బూత్‌లోని సెల్‌ఫోన్‌లు అమనుమతిచేది లేదన్నారు. బాపట్ల జిల్లాలోని 13 మండలాల్లో శాసనమండలి ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ నెల 13వ తేది ఉదయం 8 నుంచి 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రాదమిక సౌకర్యాలు కలి ్పంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటర్ల కు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌వో కె.లక్ష్మీశివజ్యోతి,చీరాల అర్‌డీవో పి.సరోజిని,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## దేశాభివృద్ధి కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యం

**బాపట్లరూరల్,మార్చి9,ప్రభాతవార్త :** దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాద్యమని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబు తెలిపారు.పట్టణంలోని గంటా అంజిబాబు స్వగహంలో గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటినుంచి మన దేశ అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడో పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరదం పట్టారన్నారు. రాహుల్‌పాదయాత్ర అనంతరం ఎన్నికలు జరిగిన పలు రాష్ట్రాలో కాంగ్రెస ్ పార్టీ విజయం సాధించిందన్నారు.బిజేపి అధాని వంటి వారికి అండగా ఉంటుందే తప్పా సామాన్యప్రజలకు,నిరుద్యోగులు,దేశ అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. అదాని లక్షల కోట్లు ఏగవేసినా అటువంటివారికి దేశ ప్రాదాని అండగా ఉంటున్నారన్నారు. చిన్ని చిన్న సా ్కమ్‌లు చేస్తున్నవారి పై కేసులు నమోదు చేస్తున్నారని,పెద్ద తిమింగలాలను వదిలివేస్తున్నారని అవేధన వ్యక్తం చేశారు. అదాని స్కామ్ విషయాన్ని తప్పుదోవ పట్టించడానికి లిక్కర్‌స్కామ్‌లను వెలుగులోకి తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్‌పార్టీనీ విడిన నాయకులందరిని మరళా అక్కున చేర్చుకునే విధంగా ఈ నెల 18వ తేది నుంచి పాదయాత్రను చెపడుతున్నామన్నారు. ఈ పాదయాత్రలో ఒక్కొక్క నియోజకవర్గంలో రాష్ట్ర నాయుకులు పాల్గొంటారన్నారు. కేంద్ర,రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ లేదని అది గెలవదని అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి గెలుపొందుతున్న ప్రాంతాల్లో కూడా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురువేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర పరిశీలకులు వెంకటేశ్వర్లు,ఎస్వీఆర్‌కుమార్,బక్కా రోశయ ్య,నక్కలరాంబాబు,పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు రేణుక,నన్నీ,తదితరులు పాల్గొన్నారు.



## బిసీ వెల్ఫేర్ జేపసి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా ఉమారాణి

**మంగళగిరి, మార్చి 9,ప్రభాతవార్త :** మంగళగిరి రాష్ట్ర బిసి వెల్ఫేర్ జేఏసి కార్యాలయంలో గురువారం నియోజకవర్గ బిసి వెల్ఫేర్ జేఏసి మహిళా అధ్యక్షురాలిగా నగరానికిచెందిన కొడాలి ఉమారాణి నియమితులయ్యారు.కార్యాలయంలో జేఏసి అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.వేడుకల్లో బిసీ వెల్ఫేర్ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు చేతుల మీదగా ఉమారాణి నియామకపత్రం అందుకున్నారు.తొలుత మహాత్మా జ్యోతిరావుఫూలే,సావిత్రిబాయి ఫూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వివిధ రంగాలో ్లని బిసి మహిళలను సత్కరించారు.రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లి జగనో ్మహనరావు,నియోజకవర్గ అధ్యక్షులు పూట్లపాల శ్రీనివాస్,జేఏన్టీయు రిటైర్డ్ ప్రొఫెసర్ కోదాటి సత్యప్రసాద్,నాయకులు కొడాలి ఉమాశంకర్,కొలవకొల్లు గోపిబాబు తదితరులు పాల్గొన్నారు.




## కంటి వైద్యపరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

**అమృతలూరు, మార్చి 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అమృతలూరులో క్రొత్తపల్లి సీతారామయ్య-పుష్పావతిల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఎల్‌వి ప్రసాద్ విజన్ సెంటర్ ద్వారా కంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ అన్నారు. విజన్ సెంటర్ 11వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఆశ కార్యకర్తల అధ్యక్షురాలు డొక్కు ధనలక్ష్మీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విజన్ సెంటర్ టెక్నీషియన్ సదాశివరావు, సూపర్‌వైజర్ రంజిత్ మాట్లాడుతూ దాతల సహకారంతో విజన్ సెంటర్లో దాతలు క్రొత్తపల్లి వెంకటేశ్వరరావు సహకారంతో ఏర్పాటు చేసిన అధునాతన పరికరాలతో కంటి పరీక్షల ద్వారా ముందస్తు అంధత్వాన్ని నివారించవచ్చన్నారు. పరిసర గ్రామాల ప్రజలు ఈ పరికరాలద్వారా వైద్యపరీక్షలు చేయించుకుని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బర్మా ప్రవీణ్‌కుమార్, అత్తోట రమేష్, చేకూరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## 11న రవీంద్రనాథ్ ఠాగూర్ కవితా సంపుటి "శ్యామ" పుస్తకావిష్కరణ సభ

**గుంటూరు కల్చరల్, మార్చి 9,ప్రభాతవార్త :** జయ చాముండేశ్వరీ పబ్లికేషన్స్ సౌజన్యంతో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ ఆంగ్ల కవితా సంపుటి "శ్యామ" తెలుగు అనువాద పుస్తకాన్ని శనివారం సాయంత్రం 4గంటలకు స్థానిక బృందావన్ గార్డెన్స్ అన్నమయ్య గ్రంధాలయ ప్రాంగణంలోని ధార్మిక విజ్ఞానపరిషత్ హాల్లో ప్రముఖ సాహితీవేత్తల సమక్షంలో ఆవిష్కరిస్తారని పుస్తక రచయిత కందిమళ ్ళ శివప్రసాద్ తెలిపారు.సభాధ్యక్షులుగా ప్రముఖ కథా రచయిత,కవి కాట్రగడ్డ దయానంద్ వ్యవహరిస్తారని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ ముఖ్యఅతిధిగా పాల్గొని గ్రంధావిష్కరణ చేస్తారని చెప్పారు.గౌరవ అతిధులుగా ప్రముఖ సాహిత్యవేత్తలు డాక్టర్ ఆరేటి కృష్ణకుమారి,డాక్టర్ రావి రంగారావు,డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు,శ్రీరామ కవచం సాగర్ పాలొ ్గంటారని నగరంలోని కవులు,సాహిత్యాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా శివప్రసాద్ కోరారు.

## మంచినీటి పైప్‌లైన్ ఇన్నర్ కనెక్షన్ పనుల పరిశీలన

**చిలకలూరిపేట,మార్చి9,ప్రభాతవార్త:** పట్టణంలోని మంచినీటి చెరువువద్ద బైపాస్ నేషనల్ హైవేనందు పైప్‌లైన్ల ఇన్నర్ కనెక్షన్ పనులు జరుగుతున్నాయి. గురువారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ చక్కలగోవిందరావు లు జరుగుతున్న పైప్‌లైన్ పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలనిసిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, 16వ వార్డు కౌన్సిలర్ షేక్ మస్తాన్‌వలి, మున్సిపల్ ఎఈ చల్లా శ్రీనివాసరావు,పబ్లిక్ హెల్త్ ఎఈ,డిఈ శ్రీనివాసరావు, సుబ్బరామిరెడ్డి, కృష్ణారావు,బ్రహ్మాచారి పాల్గొన్నారు.



## దత్తసాయి పీఠంలో విద్యార్ధినికి స్కాలర్‌షిప్ అందచేత

**చిలకలూరిపేట, మార్చి9, ప్రభాతవార్త:** పట్టణంలోని సుబ్బయ్యతోటలో ఉన్న దత్తసాయి పీఠంలో గురువారం దత్తసాయికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 9వతరగతి చదువుతున్న విద్యార్ధినికి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ సా ్కలర్‌షిప్ అందచేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతినెలా కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమసంఘం అధ్యక్షులు జి ప్రభాకరాచారి పాల్గొని అన్నదానం కోరకు బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరి హనుమంతరావు అయినవోలు హనుమంతరావు, భక్తులు పాల్గొన్నారు.



## వైఎంసిఏ ఆధ్వర్యంలో పేదలకు స్టీల్‌పాత్రలు అందచేత

**చిలకలూరిపేట,మార్చి9,ప్రభాతవార్త:** వైఎంసిఏ ఆధ్వర్యంలో పురుషోత్తమపట్న ం బైపాస్‌లో ఉన్న నిరుపేదలకు గురువారం స్టీల్‌పాత్రలను పట్టణ ఎస్ఐలు మోహన్, లోకేశ్వరరావులు అందచేశారు. ఈ కార్య క్రమంలో వైఎంసిఏ అధ్యక్ష, కార్యదర్శులు కె రామ్మోహన్‌రావు, పులిపాటి కెనడి, చుక్కా విన్సెంట్‌పాల్, అలంగార్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిలోకి పలువురు చేరిక

**చిలకలూరిపేట,మార్చి9,ప్రభాతవార్త:** మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కోనూరి శ్రీనివాసరావు గురువారం వైసిపి నాయకుడు విడదల గోపి ఆధ్వర్యంలో యడవల్లి వైసిపి నాయకులు కొమిరిశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో వైసిపి కార్యాలయంలో వైసిపిలో చేరారు. కాగా శ్రీనివాసరావుకు విడదల గోపి పార్టీ కండువా వేసి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార ్యక్రమంలో వైసిపి నాయకులు గుత్తా యాములయ్య, ఆలా కోటేశ్వరరావు, కిలారు రవీ ంద్ర, సత్యనారాయణ, పి చినబాబు, కోటేశ్వరరావు, సాంబయ్య, అమర్‌నాథ్, సుబ్బారావు, వెంకయ్య, మస్తాన్, శ్రీను, రామయ్య, ఇషాక్, సత్యనారాయణ, శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజాప్రతినిధుల్ని గౌరవించండి

### ..తదుపరి సమావేశానికి హాజరు కాని అధికారులకు నోటీసులు


**యడ్లపాడు, మార్చి 9, ప్రభాతవార్త :** మండల ప్రజా పరిషత్ సర్వసభ్య ఏడో సాధారణ సమావేశం ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజాప్రతినిధుల్ని గౌరవించే విధంగా తగు సమాచారం వారికి అందించాలన్నారు. సమావేశానికి దుమ్మా కొట్టే అధికారులపై ఇకపై నోటీసులు ఇస్తామని హెచ్చరించారు. గౌరవ సభ్యులు కూడా ప్రభుత్వ పధకాలను ప్రగతి విషయాలను సమగ్రంగా తెలుసుకుని గ్రామస్తులకు తెలపాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు.

శాఖల వారీగా జరిగిన చర్చలు : అర్‌డబ్ల్యూ ఎస్ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ జలజీవన్ మిషన్‌కింద మండలంలోని 17 గ్రామాల్లో ఇంటింటికి కుళాయి ఏర్పాటుచేసి స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు నిధులు వచ్చాయని టెండర్లు అనంతరం అయా పనుల్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. పీఅర్ ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల పరిధిలో 11అర్‌బీకేలకు 5భవనాలు, 11హెల్త్‌క్లీనిక్‌లకు 4ప్రారంభోత్సవానికి సిద్ధంకాగా, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అలాగే మండలంలోని 22స్కూళ్లలో నాడు నేడు పనులు చురుగ్గా కొనసాగుతున్నాయన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణీ మాట్లాడుతూ 61అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇటీవల చేసిన సర్వేలో పోషకాహార లోపం కలిగిన 252మంది చిన్నారులను గుర్తించి వారికి ప్రత్యేక అహారం అందించే చర్యలు చేపట్టడంతో పాటు వారి పేరెంట్స్‌కు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పీబీసీ ఏఈ సుభాషిణి మాట్లాడుతూ ఈనెల 30వరకు వారాబంధీ ఉంటుందని, అలాగే ప్రస్తుతం కాలువ అయకట్టు భూములకు వచ్చే నీటిని తాగునీటి చెరువులకు కూడా పెట్టుకోవాలని సూచించారు. ఎపీఎం జీవన్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళాభివృద్ధికి బ్యాంకు లింకేజీతోపాటు ఉన్నతి, శ్రీనిధి ద్వారా ప్రభుత్వ రుణాలు అధికంగా ఇస్తుందని, వాటిని లబ్దిదారులు సదరు యూనిట్‌ను స్థాపించి లక్ష ్యంకోసమే వినియోగించుకుంటే అర్థిక పరిపుష్టితను సాధించవచ్చున్నారు. ఏవో సరిత మాట్లాడుతూ రబీసాగు, ఈ పంట నమోదు ప్రక్రియ ప్రస్తుత సాగులో ఉన్న శనగ పంటకు అర్‌బీకెల ద్వారా కొనుగోలు చేస్తున్నామని ఇందుకు రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. పంట రక్షణకు మందుల పిచికారి కోసం 40శాతం రాయితీపై డ్రోన్ యంత్రాలను ప్రభుత్వం అందిస్తుందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఈవో ఐ అంజనేయులు మాట్లాడుతూ ఇకపై ఒకటో తరగతి ప్రవేశాలకు పిల్లవాడి వయస్సు అరేళ్లు నిండాలన్నారు.పదో తరగతి విద్యార్దులకు పరీక్షలు సమీపిస్తున ్నందున వారికి స్టడీ అవర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకు ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వం 7రూపాయలు అల్పాహారం నిమిత్తం నిధులు ఇచ్చినట్లు చెప్పారు. పది విద్యార్దులకు ఎఫ్ఏ4 ప్రీఫైనల్ పరీక్షల్ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అవి నేటి నుంచి ప్రారంభం అయినట్లు తెలిపారు. గతేడాది పది ఉత్తీర్ణత శాతం బాగా తగ్గిందని, ఈ ఏడాది అలా జరగకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని ఎంపీపీ ప్రశ్నించగా అందుకు విద్యార్దులు, ఉపాధ్యాయుల తప్పిదాలేనని, వెంటనే హైస్కూల్ టీచర్లతో సమీక్షించి చర్యలు తీసుకుంటామన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి అర్ గోపీనాయక్ మాట్లాడుతూ తమ పీహెచ్‌సీలో నాడు నేడు పనుల్ని మందకోడిగా అర్‌అండ్‌బి అధికారులు చేయడంతో తాగునీటి కోసం రోగులు ఇబ్బందులు పడాల్సివస్తుందని అరోపించారు. నియోజకవర్గం పరిధిలో 415కుటుంబ నియంత్రణ అపరేషన్లు చేసి రాష్ఠంలో 9వ స్దానంలో ఉన్నామని, గతంలో కోతుల కేసులు వచ్చేవని, ప్రస్తుతం కుక్కకాటు కేసులు రోజుకు 30పైన నమోదుఅవుతున్నాయని, దీనిపై పంచాయితీ అధికారులు స్పందించాలని, కుక్కకాటు మందులు వెయ్యి డోసులకు పైగా ఉందన్నారు. మాతృశిశు మరణాలు,శిశు మరణాలు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామస్దాయి అధికారులు ప్రాజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## బాలికలకు స్వీయ రక్షణ మీద కరాటే శిక్షణ

**యడ్లపాడు, మార్చి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెంఘీస్ఖాన్‌పేట ఎమ్‌పియూపి పాఠశాలలోని 6,7,8వ తరగతి బాలికలకు కరాటే నందు స్వీయ రక్షణమీద అవగాహన కార్యక్రమం నిర్వహించుతు న్నామని ఉపాధ్యాయుడు రాంబాబు పేర్కొన్నారు. బాలికలకు అత్యవసర పరిస్దితుల్లో స్వీయ రక్షణ ఎలా చేసుకోవాలి, తమని తాము ఎలా కాపాడుకోవాలి అని నేరి ్పంచడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా కార ్యక్రమం 15రోజుల పాటు నిర్వహంచటం జరుగుతుందని, దీనిని బాలికలు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎమ్ షేక్ గౌస్ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## లోకేష్ పాదయాత్ర 500 కిలో మీటర్లు విజయవంతం పట్ల హర్షం



**నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త :** లోకేష్ పాదయాత్ర 500 కిలో మీటర్లు విజయవంతంగా చేరిన సందర్భంగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. పాదయాత్ర ప్రారంభం అయినప్పటి నుండి అన్నివర్గాల ప్రజల నుండి ఆదరణ రోజు రోజుకు పెరుగుతూనే ఉందన్నారు. అదే విధంగా ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఆయన చూపుతున్న చొరవ, ఆయా సమస్యల పట్ల భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ అమలు చేసే పరిషా ్కరం ప్రకటన పట్ల వారు పూర్తి సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. అదే విధంగా విశాఖ సదస్సులో లక్షల కోట్ల రూపాయలు ఒప్పందాలు జరిగినట్లు హడావుడి చేసుకోవడం, ప్రజాధనంతో ప్రచారం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారపార్టీ నాయకుల భయంతో ఉన్న పరిశ్రమలు వెళ్ళిపోతుంటే నిరుద్యోగ సమస్య ఏ విధంగా పరిష్కారం అవుతుందన్నారు. నిజాయితీగా యువత ఉపాధి అవకాశాలపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వారిని సైతం ప్రతిపక్ష నాయకులను బెదిరించినట్లుగా బెదిరించడం దారుణమన్నారు. ప్రస్తుత పాలనలో అన్నివర్గాల ప్రజలు మోసానికి గురయ్యారని, ఖచ్చితంగా రానున్న ఎన్నికల్లో ప్రజలు వైకాపాకు తగిన బుద్ధి చెప్తారని జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య తెలియజేశారు.

## ఉద్యోగులు, ఉపాధ్యాయులపై కక్ష్యసాధింపు చర్యలు ఆపాలి : సిపిఐ

**నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త :**
ఉద్యోగులు, ఉపాధ్యాయులపై కక్ష్యసాధింపు చర్యలు ఆపాలని సిపిఐ, సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఆయాపార్టీల నాయకులు జిల్లా విద్యాశాఖాధికారి వెంకటప్పయ్య తీరు పట్ల నిరసన తెలియజేశారు. ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. పార్టీ నాయకులు కాసా రాంబాబు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, శ్రీనివాసరావు, సుభాని, బాబురావు, డి.శివకుమారి, మస్తాన్‌రెడ్డి, కామినేని రామారావు, సుభాని, ఫాతిమా, వెంకటేశ్వర్లు, హర్ష, అంజిరెడ్డి, అచ్యుతరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దశల వారీగా జరిగే ఉద్యమానికి వామపక్షాల మద్దతు ఉంటుందన్నారు. ప్రభుత్వం చెప్పే మాటలకు చేతలకు పొంతన లేదని విమర్శించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఉపాధ్యాయులను చులకన భావనతో ధూషించడం శోచనీయమన్నారు. ఆయన తీరు మార్చుకోకుంటే ఖచ్చితంగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

## కోడెల శివరామ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్న క్యాంటీన్



**సత్తెనపల్లి, మార్చి 9 ప్రభాతవార్త :** ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం పెట్టాలని తమ అభిమాన నాయకుడు స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశయాలను నిర్విఘ్నంగా తనయుడు యువనేత డాక్టర్ కోడెల శివరామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, ఇస్కాన్ ఫౌండేషన్ సంయుక్తంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ వద్ద అన్న క్యాంటీన్ ద్వారా నిరుపేదలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ తెలుగుయువత కార్యకర్తలు, ఆయా గ్రామాల నుండి వచ్చిన నిరుపేదలు, రైతు కూలీలు, వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. తండ్రి లాగే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న యువనేత డాక్టర్ కోడెల శివరామ్ చేస్తున్న సేవలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణంలో ఏపి ఫుడ్ స్టేట్ కమిషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు



**సత్తెనపల్లి, మార్చి 9 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్‌లలో గురువారం ఏపి ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలలో పొరపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. పిడియస్ వ్యవస్థపై పలు ఫిర్యాదులు రావడం జరిగిందన్నారు. ప్రజల వద్ద నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. చిన్నారులు, పేదల కోసం పోషక విలువలు కలిగిన ఫోర్టిఫైడ్ రైస్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అధికారులు ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదన్నారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన ఇసుక లారీ

**పెదకూరపాడు, మార్చి 9 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న సిహెచ్‌సికి తరలిస్తున్న ఇసుక లారీ పాటిబండ్ల మూల టర్నింగ్‌లో కరెంట్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో వైర్లు తెగి కరెంటుకు అంతరాయం కలిగింది. ఓవర్ లోడుతో స్తంభాన్ని ఢీ కొట్టిందని స్థానికులు తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న కరెంట్ ఏఈ రామకృష్ణ, సిబ్బంది ట్రాన్స్‌ఫారం ఆపి మరమ్మత్తులు చేపట్టారు. రోడ్డు విస్తీర్ణం తక్కువగా ఉండడం, స్క్రాప్ చుట్టుపక్కల వేయడంతో వాహనాలు తిరిగేందుకు ఇబ్బందిగా ఉందని డ్రైవర్ తెలిపారు.

## గడ్డి ట్రాక్టర్‌ను ఢీకొన్న కంటైనర్

**సత్తెనపల్లి, మార్చి 9 ప్రభాతవార్త :**
గడ్డి ట్రాక్టర్‌ను కంటైనర్ ఢీకొన్న సంఘటన మండలంలోని నందిగామ అడ్డరోడ్డు దగ్గర గురువారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ముందు భాగం ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## కరెంటుకు అంతరాయం - స్కానింగ్ లేక ఇబ్బందులకు గురైన గర్భిణీలు




**పెదకూరపాడు, మార్చి 9 ప్రభాతవార్త :** సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్కానింగ్ నిమిత్తం మండలం నలుమూలల నుంచి వచ్చిన గర్భిణీలు కరెంట్‌కు అంతరాయంతో ఇబ్బందులకు గురయ్యారు. రెండు గంటల నుండి హాస్పటల్లోనే వేచి ఉన్నామని కరెంట్ రాక స్కానింగ్ నిర్వహించలేదని గర్భిణీలు తెలిపారు. అర్ధాంతరంగా కరెంట్ సరఫరాలో అంతరాయం కలగడంతో గర్భిణీలు ఇబ్బందులకు గురయ్యారు. కరెంట్ ఏఈ రామకృష్ణ తమ సిబ్బందితో మరమ్మత్తు పనులు చేపట్టారు. మరో 3 గంటల సమయం పడుతుందని ఏఈ తెలిపారు. గత్యంతరం లేని పరిస్థితిలో గర్భిణీలు వెనుతిరిగి వెళ్ళిపోయారు. మళ్ళీ నెల వరకు స్కానింగ్ లేదని మధ్యలో డబ్బులు పెట్టుకొని ప్రైవేట్ హాస్పటల్లో స్కానింగ్ చేయించుకునే పరిస్థితి నెలకొందని గర్భిణీలు ఆవేదన చెందారు.

## 158వ రోజుకు చేరిన అన్న క్యాంటీన్



**సత్తెనపల్లి, మార్చి 9 ప్రభాతవార్త :**
స్థానిక తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ భవన్ వద్ద మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ గురువారం 158వ రోజుకు చేరింది. కార్యక్రమంలో నిరుపేదలకు, కూలీలు, పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. అన్న క్యాంటీన్ పేదల ఆకలి తీరుస్తుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

## మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పణ



**నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారికి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి - సుస్మితారెడ్డి దంపతులు గురువారం సమర్పించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డి, అర్చకులు, పాలకమండలి మాజీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. సాంప్రదాయంగా ఆలయ వార్షికోత్సవంలో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో రైతులు, వ్యాపారులు, అన్నివర్గాల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

## శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



**నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త :** శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. వివరాలను ప్రిన్సిపాల్ పి.శోభాదేవి గురువారం తెలియజేశారు. స్పోర్ట్స్ మీట్‌ను పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వివిధ రకాల ఆటల్లో తమ విద్యార్థులు బహుమతులు సాధించారని తెలిపారు. ప్రిన్సిపాల్ శోభాదేవి మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో సురేంద్ర, వెంకటేశ్వరరావు, అనురాధ, భవాని, కోటేశ్వరరావు, రామాంజనేయులు పాల్గొన్నారు.

## అధికారపార్టీ అక్రమాలపై చర్చకు సిద్ధం



**నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త :** అధికారపార్టీ అక్రమాలపై తాము చర్చకు సిద్ధమని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సవాల్ విసిరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పులిమి రామిరెడ్డి, కడియం కోటి సుబ్బారావు తదితరులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. అధికారపార్టీ నాయకులు అక్రమాలు చేస్తున్నారని అందుకు పూర్తి బాధ్యత ఆ పార్టీనే వహించాలన్నారు. తెలుగుదేశం పార్టీ ఎవరికి భయపడదన్నారు. ప్రభుత్వ భూములను అమ్ముకుంటున్నారన్నారు. అదే విధంగా ఇసుక, మట్టి, రేషన్ మాఫియా నియోజకవర్గంలో నడుస్తుందన్నారు. దీనిపై పలుమార్లు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. కరోనా సమయంలో ప్రజలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలిచి వారికి ఆహారాన్ని, నిత్యావసర సరుకులను అందజేసిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నం పెడితే ఓర్వలేకపోయారన్నారు. నరసరావుపేటకు చెందిన కాసు వెంకట కృష్ణారెడ్డి, కోడెల శివప్రసాదరావులు ఎప్పుడు అవినీతి చేయలేదని అందుకే వారిని ప్రజలు ఎప్పుడూ గౌరవిస్తారన్నారు. పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తే దాడులు చేయిస్తున్నారని ఇది దేనికి సంకేతమని ప్రశ్నించారు. పద్ధతులు మార్చుకోవాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెప్తారని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హెచ్చరించారు.

## పోలీస్ అధికారులకు ఎస్పీ అభినందన, ప్రశంసాపత్రాలు



**నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త :** కోటప్పకొండ తిరునాళ్ళలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా విజయవంతం చేసిన పోలీస్ అధికారులను గురువారం జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, అదనపు ఎస్పీ బిందుమాధవ్‌లు అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రశంసాపత్రాలను డిఎస్పీలు సి.హెచ్.విజయభాస్కర రావు, ఆదినారాయణ, ప్రసాద్, రవిచంద్ర, రూరల్ సి.ఐ.భక్తవత్సలరెడ్డి, ఎస్.ఐ.లు బాలనాగిరెడ్డి, హజరత్తయ్య తదితరులతో పాటు సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా నేర సమీక్షా సమావేశాన్ని తొలుత నిర్వహించారు. పెండింగ్ కేసులను వేగవంతం చేయాలన్నారు. మైనర్లు అదృశ్యమైతే వెంటనే స్పందించాలన్నారు. అవసరమైతేనే పోలీస్‌స్టేషన్‌కు పిలిపించాలన్నారు. పోలీస్‌స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు, కేసుల దర్యాప్తు తీరు, ఆయా కేసుల్లో పురోగతి, నేరస్తుల అరెస్ట్ తదితర వివరాలను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సమీక్షించారు.

## ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బోస్టన్ ఐటీ సొల్యూషన్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు జరిగాయి. వివిధ కళాశాలల నుండి 408 మంది విద్యార్థులు హాజరయ్యారు. సంస్థ ప్రతినిధి కిరణ్ వ్రాత, సాంకేతిక, హెచ్ఆర్ ఎంపికలను నిర్వహించారు. 82 మంది విద్యార్థులను ఎంపిక చేసి త్వరలో వారికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వార్షిక వేతనం రూ.10 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డిలు అభినందించారు. భవిష్యత్తులో ప్రముఖ సంస్థలతో ప్రాంగణ ఎంపికలు నిర్వహించి నూరుశాతం ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తామని వారు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థులు రాజశేఖర్, ఏసురత్నంలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ అభ్యర్థులు మర్రి రాజశేఖర్, ఏసురత్నంలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యసభసభ్యులు ఆళ్ళ అయోధ్యరామిరెడ్డితో కలిసి ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేల కోటాలో శాసనమండలికి వైకాపా తరపున పోటీ చేస్తున్న ఏడుగురు అభ్యర్థులకు బిఫారాలు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందజేయడం సంతోషమన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులైన మర్రి రాజశేఖర్, చంద్రగిరి ఏసురత్నంలతో పాటు మిగిలిన ఐదుగురికి ముందస్తు శుభాకాంక్షలను తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో వారందరూ శాసనమండలికి వెళ్లడం శుభ పరిణామం అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## చంద్రబాబును, లోకేష్‌ను విమర్శించే స్థాయి బొల్లాకు లేదు

### జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ విమర్శ

**వినుకొండ, మార్చి9, ప్రభాతవార్త:** రాజకీయ స్వార్థం కోసం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఎన్నికలకు ముందు వినుకొండలోని ప్రతి కుల సంఘానికి 3 నుంచి 5 ఎకరాలు పొలం ఇస్తానని నమ్మించి గద్దెనెక్కాక అన్ని సంఘాల వారిని మోసం చేశారని జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విమర్శించారు. గురువారం టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల సంఘాలతోపాటు వినుకొండ జర్నలిస్టులకు స్థానిక ఎన్ఎస్‌పి కాలనీలో ఇళ్ళ స్థలాలు ఇస్తానని నమ్మించి నేడు పట్టణానికి దూరంగా నీటి సౌకర్యం లేని రాళ్ళగుట్టను ఇళ్ళ స్థలాలుగా ఇస్తానని మోసం చూస్తూ మరో వైపు ప్రతిపక్ష నాయకునిపై బురద చల్లడం దుర్మార్గమన్నారు. విలేకరులకు చిత్తశుద్ధితో ఇళ్ళ స్థలాలు ఇవ్వడం చేతకాక అసమర్ధతను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్ష నాయకునిపై బురదచల్లడం అవివేకమన్నారు. పేదలకు ఇళ్ళ స్థలాలు పేరిట ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికే అమ్మి 18 కోట్లు దోచుకున్నారని విమర్శించారు. పట్టణ తాగునీటి శాశ్విత పరిష్కారానికి 1509 కోట్లు , గ్రామీణ శాశ్విత తాగునీటి పథకానికి 259 కోట్లు నిధులు తెస్తే నాలుగేళ్ళ పాలనలో పథకాలను పూర్తి చేయలేని అసమర్థ ఎమ్మెల్యే అని ఆయన ఎద్దేవా చేశారు. పట్టణ పేదలు 4వేల మందికి టిడ్కో ఇల్లు తెచ్చి ఫేస్ వన్ ద్వారా 90 శాతం పూర్తి చేస్తే నేటికి లబ్ధిదారులకు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం అన్నారు. శావల్యాపురం మండలం గంటావారిపాలెం, నూజెండ్ల పార్కులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాలను, జూనియర్ కాలేజి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన శివశక్తి బల్లలను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అనుచరులు ధ్వంసం చేయం సిగ్గుచేటని ఆరోపించారు. అభివృద్ధి చేయడం చేతకాక పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును, లోకేష్‌బాబును విమర్శించే స్థాయి బొల్లాకు లేదన్నారు. సమావేశంలో పెమ్మసాని నాగేశ్వరరావు, మీసాల మురళీకృష్ణయాదవ్, సుధాకర్, జానీబాషా, రావుల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల్లో ధనలక్ష్మి కాలేజి విద్యార్థి ప్రతిభ



**ఈపూరు, మార్చి9, ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన అంతర్ కళాశాల సాఫ్ట్‌బాల్ పోటీల్లో ధనలక్ష్మి కాలేజి విద్యార్థి దాచేపల్లి అయ్యప్ప ప్రతిభ కనబర్చి జట్టుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో కాలేజి ఛైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, అధ్యాపకులు వై. సురేష్, ఆర్. బలరాంనాయక్, ఎం సురేష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

## మర్రి రాజశేఖర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే మక్కెన



**వినుకొండ, మార్చి9, ప్రభాతవార్త:** ఏపీ ఎమ్మెల్యే కోటాలో శాసనమండలి అభ్యర్థులుగా మర్రి రాజశేఖర్, చంద్రగిరి ఏసురత్నంలు నామినేషన్ వేసిన సందర్భంగా వినుకొండ మాజీ ఎమెల్యే మక్కెన మల్లిఖార్జునరావు వారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఆయన వెంట పలువురు నేతలు ఉన్నారు.

## ఇళ్ళ నిర్మాణాల పరిశీలన



**నూజెండ్ల, మార్చి9, ప్రభాతవార్త:** ఉగాదికి స్లాబ్‌లు వేసిన ఇళ్ళన్నీ గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని డిఎల్‌డివో ఎం. వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని వి. అప్పాపురం ఎస్సీ కాలనీలో జగనన్న ఇండ్ల నిర్మాణాన్ని గురువారం పరిశీలించి సూచనలు చేశారు. అదే విధంగా నూజెండ్ల గ్రామ సచివాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ డి. నరేంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బలరాం తదితరులు పాల్గొన్నారు.

## దశ మొబైల్ యాప్ కరపత్రం విడుదల



**నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త :**
జై భీమ్ భారత్‌పార్టీ ఆధ్వర్యంలో అధినేత శ్రావణ్‌కుమార్ ఆదేశాల మేరకు గురువారం దశ మొబైల్ యాప్ కరపత్రాన్ని గోదా జాన్‌పాల్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్‌జిఓహోంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11వతేదీన విజయవాడలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడు, అధికారులు, ప్రజా ప్రతినిధుల వలన ఏవైనా ఇబ్బందులు పడితే వారికే న్యాయం జరిగే విధంగా యాప్ ఉపయోగపడుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. వేలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వెంకటస్వామి, మస్తాన్‌వలి, బాదుగున్నల శ్రీను, రమేష్, రాము, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరు నుండి శ్రీశైలం వరకు సైకిల్‌యాత్ర



**నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త :** పొన్నూరు నుండి శ్రీశైలం వరకు సైకిల్‌యాత్రను మిక్కిలి సత్య నిర్వహిస్తున్నారు. ఆయన గురువారం నరసరావుపేటకు చేరుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో వైకాపా పార్టీ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ సైకిల్ యాత్ర చేస్తున్నట్లు తెలిపారు. శ్రీశైలం వరకు కొనసాగించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తనకు సంఘీభావం తెలిపిన పార్టీ నాయకులకు సత్య కృతజ్ఞతలు తెలిపారు.

## ఇస్సపాలెం ఆలయంలో ప్రారంభమైన తిరునాళ్ళ మహోత్సవాలు



**నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ 48వ వార్షిక తిరునాళ్ళు ఘనంగా గురువారం ప్రారంభమయ్యాయి. తిరునాళ్ళలో మొదటి రోజు గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, అఖండ జ్యోతి ప్రజ్వలన జరిగాయి. సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీసమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. పండితులు, దేవాలయ అర్చక స్వాములు పూజా కార్యక్రమాలను, హోమాలను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదాలు, మంచినీరు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలను ఆలయ కార్య నిర్వహణాధికారి టి.సుధాకరరెడ్డి, దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షించారు.

# గర్భిణీలకు పౌష్టికాహారం అందజేత



**పెదకూరపాడు, మార్చి 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు పిహెచ్‌సి సెంటర్, పెదకూరపాడు పిహెచ్‌సి సెంటర్లలో గర్భిణీలకు మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందించారు. ప్రతి నెల 9వతేదీన పరీక్షలు నిమిత్తం వచ్చు గర్భిణీలకు బలమైన ఆహారాన్ని అందిస్తూ మాగులూరి ఫౌండేషన్ సహకరిస్తుందని బెల్లంకొండ రాంగోపాల్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలకు ఇన్వర్టర్ బహూకరణ



**సత్తెనపల్లి, మార్చి 9 ప్రభాతవార్త :** మండలంలోని రామకృష్ణాపురం బాలికల గురుకుల పాఠశాలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నరసరావుపేటకు చెందిన ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఇన్వర్టర్ బహూకరించారు. కళాశాల డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్ మాట్లాడుతూ తమ తాత గారైన షేక్.దాదాసాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ కింద చేస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాల్లో భాగంగా గురుకుల పాఠశాలకు ఇన్వర్టర్ బహూకరించడం జరిగిందన్నారు. ఇన్వర్టర్‌ను పాఠశాల యాజమాన్యానికి కళాశాల యాజమాన్యం అందజేసింది. ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్.మేనేజర్ యాదగిరి, వెంకటేష్, మహిళా కాలేజ్ ప్రిన్సిపాల్ స్వర్ణకుమారి, ఇన్‌ఛార్జి మేడమ్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ పాఠశాలలో అవగాహన సమావేశం



**రాజుపాలెం, మార్చి 9 ప్రభాతవార్త :** కుబాద్‌పురం నందు ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై, మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆపద సమయంలో సహాయపడే దిశ యాప్ గురించి తెలియజేశారు. 1098, 102, 100 హెల్ప్‌లైన్ నెంబర్లను వినియోగించుకోవాలన్నారు. ఎస్.ఐ.లు వి.గౌతమి, వై.సి.హెచ్.అల్లూరిరెడ్డి, సిబ్బంది మంగమ్మ, నాగలక్ష్మి కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్ష్యాలను చేరుకోవడమే విద్యార్థులు ధ్యేయంగా ఉండాలని వారు సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, ఎస్.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోగులను పరీక్షించిన డాక్టర్ సిరి చందన



**పెదకూరపాడు, మార్చి 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జలాలపురం, అబ్బరాజుపాలెం గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ ఉచిత వైద్య సేవలు నిర్వహించారు. డాక్టర్ సిరి చందన రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి వద్దక వైద్య సేవలు మీ ముంగిటకు వచ్చాయన్నారు. ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్‌పి హుస్సేన్‌బి, ఏఎన్ఎం కె.జోత్స్న, ఎంపిహెచ్ఎ రఘునాథ్, డిఇఓ విజయ్, ఆశ మేరీ, సుజాత పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కు వినతి



**గురజాల, మార్చి 9 ప్రభాతవార్త:** జిల్లా వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు షేక్ బందగీ సాహెబ్ ఆధ్వర్యాన తహసీల్దార్ మీసాల దానియేలుకు వినతిపత్రం అందించారు. డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న అటెండర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అలాగే ఇటీవల చనిపోయిన సైదాసాహెబ్ కుటుంబసభ్యులకు వీఆర్ఏ పోస్టును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ డివిజన్ సహాయ కార్యదర్శి దైవ సహాయం, దాచేపల్లి మండల అధ్యక్షుడు షేక్ ముస్తఫా, మాచవరం మండల అధ్యక్షుడు రవి, దుర్గి మండల నాయకులు వెంకటేష్, గురజాల మండల వీఆర్ఏలు అశోక్, ఏడుకొండలు, రమేష్, షేక్ హిమావలి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితతోనే దేశాభివృద్ధి



**గురజాల, మార్చి 9 ప్రభాతవార్త:** మహిళా సాధికారితతోనే దేశాభివృద్ధి సాధించగలమని అదపు జూనియర్ సివిల్ జడ్జి మంజులత అన్నారు. గురువారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మంజులత డ్వాక్రా గ్రూపు సభ్యులకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జానీబాషా, డ్వాక్రా పీఎంవో శ్రీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని తరిమికొట్టాలి

**మాచర్ల, మార్చి 9 ప్రభాతవార్త:** ఎల్ఐసీ, ఎస్‌బీఐని దోచుకుంటున్న బీజేపీని తరిమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు.



గురువారం పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయం వద్ద వారు నిరసన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న ఎస్‌బీఐ, ఎల్ఐసీలను అప్పనంగా ఆదానికి దారపోస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ కార్యకమ్రంలో కాంగ్రెస్ పార్టీ జల్లా అధ్యక్షుడు అలెగ్జాండర్, యలమందారెడ్డి, రాధాకృష్ణ, చంద్రపాల్, నాగేశ్వరరావు, మేడా సురేష్, వేముల శ్రీనివాసరావు, డాక్టర్ రామచంద్రారెడ్డి, సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సాగర్‌మాత ఉత్సవాలు



**విజయపురిసౌత్, మార్చి 9 ప్రభాతవార్త :** భక్తుల కోర్కెలను తీర్చే చల్లని తల్లి సాగర్‌మాత అని పీఠాధిపతుల చిన్నబత్తిన భాగ్యయ్య అన్నారు. గురువారంతో సాగర్‌మాత ఉత్సవాలు ముగిసాయి. కార్యక్రమంలో ఫాదర్ జోసెఫ్ బాలసాగర్ పాల్గొని సందేశం ఇచ్చారు. విజయపురిసౌత్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సాగర్‌మాత ఉత్సవాల ముగింపుకు పీఠాధిపతులు భాగ్యయ్య హాజరయ్యారు. ఆలయ విచారణ గురువులు జోసెఫ్ బాలసాగర్ అంబేద్కర్ సెంటర్ నుండి ఆలయం వరకు భారీ ఊరేగింపుతో తీసుకువచ్చారు. అనంతరం వారు సమిష్టి దివ్య బలిపూజ నిర్వహించారు. దైవ సందేశం అందించారు. అనంతరం కోలాటం, బ్యాండ్‌మేళం, బాణాసంచాలతో సాగర్‌మాత రథోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పూదోట దాసయ్య, మరియదాసు, కిరణ్, బాలశౌరిరెడ్డి పాల్గొన్నారు.

# పేదలందరికి వైద్య సేవలందించేందుకే విలేజ్ క్లినిక్‌లు

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

**కారంపూడి, మార్చి 9 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతంలోని పేదలందరికీ వైద్య సేవలందించేందుకే వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చినకొదమగుండ్లలో రూ. 17.50 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌ను ఆయన ప్రారంబించారు. గ్రామంలో మైనింగ్ గ్రాంటు రూ. 20 లక్షలతో నిర్మాణించనున్న శ్రీ వీర వెంకట శ్రీనివాస కల్యాణ మండప నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం ఇబ్బందులకు గురవుతూ కార్పోరేట్ వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలన్నదే తమ ఉద్ధేశ్యమన్నారు. తొలుత పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే పీఆర్కేను పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, షేక్ అక్బర్ జానీబాషా, మందాల అంజిరెడ్డి, కూనిశెట్టి సైదారెడ్డి, అల్లు వెంకటేశ్వరరెడ్డి, గ్రామ సర్పంచ్ యర్రంరెడ్డి వీరారెడ్డి, వెన్నా వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బొమ్మిన అల్లయ్య, కొమ్ము చంద్రశేఖర్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ పాశం శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, కార్యదర్శులు కసిన్యానాయక్, హైమావతి పాల్గొన్నారు.





# శ్మశాన స్థలం భూకబ్జా

## స్థలాన్ని పరిశీలించాలని తహసీల్దార్ ఆదేశం



**కారంపూడి, మార్చి 9 ప్రభాతవార్త:** ప్రభుత్వ భూముల నుంచి శ్మశాన వాటికలు కూడా భూకబ్జాలకు పాల్పడే పరిస్థితి మండల కేంద్రమైన కారంపూడిలో చోటుచేసుకుంది. పూర్వం నుంచి పట్టణానికి చెందిన ఎస్సీ మాల సామాజిక వర్గానికి దాచేపల్లి రహదారిలో శ్మశాన స్థలం ఉంది. సామాజికవర్గంలో ఎవరు మృతిచెందినా వారిని అక్కడకు తీసుకెళ్లి కార్యక్రమాలు చేసేవారు. అలాంటి శ్మశాన స్థలం నేడు కబ్జాకు గురైంది. మాల సామాజిక వర్గానికి చెందిన కొందరు శ్మశాన స్థలం ఎకరం భూమి ఉందని, దాన్ని కబ్జా చేశారని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన స్థలాన్ని పరిశీలించి అక్రమ కట్టడాలు ఉంటే తొలగించాలని వీఆర్వో కృష్ణ ప్రసాద్‌ను ఆదేశించారు. గురువారం శ్మశాన స్థలాన్ని అధికారులు, వైసీపీ నేతలు పరిశీలించారు. స్థలంలో రెండు ఇళ్ల నిర్మాణం జరిగిందని, వాటిని తొలగిస్తామని, శ్మశాన స్థలం అప్పగిస్తామని తెలిపారు. స్థలాన్ని పరిశీలించిన వారిలో కాలే మల్లేశ్వరరావు, రాంబాబు, మాలపాటి వెంకటేశ్వర్లు, మైల ఆనందరావు, బెజ్జం రాజారావు, యర్రం సతీష్, రాజేష్ తదితరులు ఉన్నారు.

# సాంబయ్య మృతి పార్టీకి తీరనిలోటు

**కారంపూడి, మార్చి 9 ప్రభాతవార్త:**

టీడీపీ నాయకుడు బొల్నేడి సాంబయ్య మృతి పార్టీకి తీరనిలోటని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఒప్పిచర్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు సాంబయ్య అనారోగ్య కారణాలతో గుంటూరులోని వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆయన మృతదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పంగులూరి అంజయ్య, గోళ్ల సురేష్ యాదవ్, పంగులూరి పుల్లయ్య, తండా మస్తాన్ జాని, మాదల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు సముచిత స్థానం

## టీడీపీ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి

**కారంపూడి, మార్చి 9 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వర్గాల ప్రజలకు సముచితస్థానం కల్పిస్తామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఒప్పిచర్ల గ్రామం టీడీపీ నాయకుడు షేక్ జాకీర్‌హుస్సేన్ కుమారుడు జాన్‌బాబు వివాహ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించారు. పార్టీ కార్యకర్తలు బ్రహ్మారెడ్డిని గుర్రంపై ఊరేగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని, ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రకు విశేష స్పందన వస్తుందన్నారు. గ్రామ గ్రామాన లోకేష్‌కు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని తెలిపారు. వైసీపీ నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా బయపడేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు పంగులూరి అంజయ్య, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి గోళ్ల సురేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ పంగులూరి పుల్లయ్య, తండా మస్తాన్‌జాని, రబ్బాని, మాదల సత్యనారాయణ, కృష్ణ, చిరుమామిళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జాతర విజయవంతానికి సహకరించండి

**దుర్గి, మార్చి9, ప్రభాతవార్త :** జాతర విజయవంతానికి సహకరించాలని శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి దేవస్థానం కార్యానిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు కోరారు. మార్చి 12 ఆదివారం జరిగే అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవంలో భక్తులకు కల్పించాల్సిన ఏర్పాట్లపై ఆలయ ప్రాంగణంలో గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. తిరునాళ్ళకు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు రానున్నారని అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నిశాఖల అధికారులు కూడా తమవంతు సహాయ, సహకారాలందించాలని కోరారు. ముఖ్యంగా సమావేశానికి శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరుకానున్నారని ముందస్తుగా అధికారులకు సమాచారం ఇచ్చారు. అనివార్య కారణాల వలన ఆయన సమావేశానికి రాలేకపోవటంతో వచ్చిన కొద్దిమంది అధికారులతోనే ఈవో నరసింహబాబు సమీక్ష నిర్వహించారు. తహశీల్దారు అధ్యక్షతన జరగాల్సిన సమావేశం ఆయన హాజరుకాకపోవటంతో ఈవో నరసింహబాబే నిర్వహించారు. ముఖ్యంగా త్రాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, విద్యుత్‌శాఖ, అధికారులు హాజరు కావాల్సివుండగా రవాణా, విద్యుత్‌శాఖ, ఆరోగ్యశాఖ అధికారులు మాత్రమే హాజరయ్యారు. పోలీస్, పంచాయితీ, ఆర్‌డబ్ల్యూయస్ అధికారులు ఎవరూ హాజరు కాలేదు. మొదటి విడతలో జరిగిన సమావేశానికి కూడా ఆ శాఖల నుంచి అధికారులు ఎవరూ హాజరుకాలేదు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో తిరునాళ్ళను విజయవంతం చేయాల్సివుంది.



# బిసి కాలనీలో అగ్నిప్రమాద భాధితులకి నిత్యావసరాలు పంపిణీ

**నాదెండ్ల, మార్చి9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్లలో గురువారం బిసి కాలనీలో సచివాలయం2 సమీపంలోని పూరిగుడిసెలో అగ్నిప్రమాదం సంభవించింది. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక బిసి కాలనీలో సచివాలయం2 సమీపంలో పొత్తూరి రామయ్య, లక్ష్మీ దంపతులకు సంబందించిన పూరిగుడిసెలో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మద్యాహ్నం సమయంలో వంట చేస్తుండగా గ్యాస్ లీకేజి వలన మంటల వ్యాపించాయి. మంటలు వ్యాపించడంతో వంటచేస్తున్న లక్ష్మీ ఆందోళనతో గుడిసె బయటకు పరుగుతీసారు. క్షణాల వ్యవధిలోని మంటలలో గుడిసె మొత్తం మంటలలో తగులబడింది. గుడిసెలో ఉన్న సిలెండర్ పెద్ద శబ్దంతో పేలింది. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది గ్రామానికి చేరుకొని మంటలు ప్రక్క ఇళ్లకు వ్యాపించకుండా మంటలను అదుపుచేసి ఆర్పివేశారు. ఈ సంఘటనలో ఎవరికి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. పూరిగుడిసెలో ఉన్న ఇంటి సామను తదితర వస్తువులు మంటలకు ఆహుతిఅయ్యాయి. సంఘటనా స్థలాన్ని తహసిల్దార్ ఎవిరమణ పరిశీలించి భాదిత కుటుంబానికి నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రి పంపిణీచేశారు.

# సిఎం నుంచి ఎంఎల్‌సి అభ్యర్థిగా బి ఫారం అందుకున్న మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట, మార్చి9, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభలోని ఎంఎల్ఎల కోటాలోనుంచి శాసనమండలి అభ్యర్థిగా ఎంపిక చేసిన మర్రి రాజశేఖర్‌కు గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బి ఫారం అందచేశారు. అనంతరం మర్రి రాజశేఖర్ శాసనమండలి సభలో అధికారులకు నామినేషన్ పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్‌ను నరసరావుపేట ఎంపి లావు శ్రీ కృష్ణదేవరాయలు, ఎంపి ఆళ్ల ఆయోధ్య రామిరెడ్డి, నరసరావుపేట శాసనసభ్యుడు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తాడికొండ శాసనసభ్యురాలు ఉండవల్లి శ్రీదేవి, వినుకొండ మాజీ శాసనసభ్యుడు మక్కెన మల్లిఖార్జునరావు, శాసనమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి తదితరులు అభినందించారు. ఈ కార్య క్రమంలో యువనాయకుడు మర్రి శ్రీనాధ్, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# వైకాపా దుర్మార్గపు విధానాలను తిప్పికొడదాం

## : మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి9, ప్రభాతవార్త :** వైసిపి దుర్మార్గపు విధానాలను తిప్పికొడదాం అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం తన నివాసంలో ఏర్పాటుచేసిన 38వ వార్డు అధ్యక్ష, కార్యదర్శులు, బూత్‌లెవల్ కన్వీనర్లు, క్లస్టర్‌ఇన్‌చార్జిలతో ప్రత్తిపాటి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి, ఓటర్ల జాబితాలో మార్పులు,చేర్పులు, పార్టీ పటిష్టతకు తీసుకోవలసిన చర్యల గురించి వార్డు నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మూడున్నర సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రంలో ఎంతో విధ్యంసం జరిగిందని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఎన్నో దారుణాలు జరిగాయన్నారు. దౌర్జన్యాలు చేసిన వారిపై ప్రజలు తిరగబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, 38వ వార్డు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ జంగా సుజాత, 12వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జి జంగా వినాయకరావు, యూనిట్ ఇన్‌చార్జి పాములపాటి శివకుమారి, పార్టీ సీనియర్ నాయకులు ఆరికట్ల భూలక్ష్మి, దాసరి మాధవి, జంగా శివశంకర్, తొండపు వెంకయ్య, ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టణంలో పలువురు టిడిపి నేతలను పరామర్శించిన మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మార్చి9, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన టిడిపి నాయకుడు సురే కృష్ణకు ప్రమాదవశాత్తు గాయాలు అయ్యాయి. ఆయనను పట్టణంలోని ఆర్‌కె ఆసుపత్రినందు చికిత్సనిమిత్తం చేర్పించారు. కాగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా చార్లెస్ కాన్వెంట్ దగ్గర టిడిపి నాయకుడు తోకల వెంకటేశ్వరరావు తల్లి అనారోగ్యంతో మరణించారు. కాగా వారి నివాసానికి గురువారం ప్రత్తిపాటి వెళ్లి వెంకటేశ్వరరావును, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. మద్దినగర్ క్లస్టర్ ఇన్‌చార్జి టిడిపి నాయకుడు ముల్లా కరిముల్లా తం డ్రి ఇటీవల అనారోగ్యానికి గురిఅయ్యారు. కాగా వారి నివాసానికి ప్రత్తిపాటి వెళ్లి ఆయనను పరామర్శించారు. అదేవిధంగా ముదిరాజ్ కళ్యాణమండపం వద్ద టిడిపి నాయకుడు అనారోగ్యంతో ఇటీవల మరణించారు. వారి నివాసానికి ప్రత్తిపాటి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చౌదరయ్య పాఠశాలలో కవలల వేడుకల కార్యక్రమం



**చిలకలూరిపేట, మార్చి9, ప్రభాతవార్త:** పట్టణంలోని నరసరావుపేట సెంటర్‌లో ఉన్న చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌నందు కవలల వేడుకను ఘనంగా నిర్వహించారు. గురువారం పాఠశాలలో జరిగిన ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా స్కూలు సెక్రటరి, మరియు కరస్పాండెంట్ పివీరనారాయణ, శ్రీకృష్ణ హసిటల్స్ వైద్యురాలు డాక్టర్ రమ్యకృష్ణ, విశిష్ట అతిధిగా గురవారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా డాక్టర్ రమ్యకృష్ణ మాట్లాడుతూ సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌నందు 5జంటల కవలలు ఉండటం విశేషమన్నారు. గురవారెడ్డి మాట్లాడుతూ విద్యార్దులను ఉత్తమపౌరులుగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ డాక్టర్ సి ప్రభాకర రెడ్డి, ప్రిన్సిపల్ భాషా, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కవలల తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు.

# సాఫ్ట్‌బాల్ పోటీలలో సిఆర్ కళాశాల విద్యార్ధుల విజయకేతనం

**నాదెండ్ల, మార్చి9, ప్రభాతవార్త:** మండంలోని గణపవరం గ్రామంలోని సిఆర్ కళాశాల విద్యార్దులు ఈనెల 7,8 తారిఖులలో జరిగిన నాగార్జున యూనివర్శిటి అంతర్‌కళాశాల సాఫ్ట్‌బాల్ పోటీలలో ప్రధమసాన్నాన్ని సంపాదించి విజయం సాధించారు. ఎంఎం ఫార్మసి కాలేజి చైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నెలకొలిపిన శ్రీమతి మేదరమెట్ల అంజమ్మ, మస్తాన్‌రావు మోమోరియల్ రోలింగ్ ట్రోఫీని మొట్టమొదటిసారి సిఆర్ కళాశాల విద్యార్దులు గెలుచుకున్నారు. కళాశాల విద్యార్దులు బి సతీష్, ఎం ప్రేమ్‌కుమార్, కె కుమార్‌బాబు, షేక్ హయ్యూమ్, ఎమ్ సాగర్‌బాబు, ఆల్‌ఇండియా ఇంటర్ యూనివర్సిటి టోర్నమెంట్‌కు వెళ్లేందుకు యూనివర్సిటి జట్టుకు ఎంపిక కాబడ్డారు. వీరు ఎప్రియల్ మొదటివారంలో చండీఘర్‌లోని పంజాబ్ యూనివర్సిటి తరుపున ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ సందర్బంగా కళాశాల విద్యార్దులను కళాశాల ప్రెసిడెంట్ మరియు కరస్పాండెంట్ అయిన చుండి వేణుగోపాల్ తదిరులు గురువారం జరిగిన సభలో అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి చైతన్య, వ్యాయామోపాధ్యాయులు నాగేంద్రబాబు, గ్రంధాలయాధికారి శ్రీ ఇ నిరంజన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్దిని, విద్యార్దులు పాల్గొన్నారు.



# తహసిల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు



**చిలకలూరిపేటటౌన్, మార్చి9, ప్రభాతవార్త:** పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు గురువారం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ జి సుజాతకు వినతిపత్రం అందచేశారు. అనంతరం సబ్‌ట్రెజరి అధికారికి కూడా వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు బిట్రా నాగేశ్వరరావు, చుక్కా విన్సెంట్‌పాల్, ఖాదర్‌ఖాన్, అప్పలరాజు, రాఘవులు, సభ్యులు పాల్గొన్నారు.

## నాగాలాండ్‌లో బిజెపి కూటమికి ఎన్సీపి మద్దతు




### పవార్‌పై ఒవైసి తీవ్ర విమర్శలు

**కొహిమా, మార్చి 9:** నాగాలాండ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిపిపి, బిజెపి కూటమి విజయం సాధించిన విషయం విదితమే. 60 సీట్లు ఉన్న అసెంబ్లీలో 37 సీట్లను కూటమి గెలుచుకుంది. ఈ నేపథ్యంలో ఎన్‌డిపిపి నేత, ముఖ్యమంత్రి నీఫ్యూ రియోకు మద్దతు ఇస్తున్నట్లు కాంగ్రెస్ మిత్రపక్షమైన ఎన్సీపీ ప్రకటించింది. దీనిపై ఎఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసి మండిపడ్డారు. ఎన్సీపీఅధినేత శరద్ పవార్‌ను విమర్శిస్తూ ట్వీట్ చేశారు.' శరద్ ఒకవేళ షాదాబ్ అయ్యుంటే బిజెపికి బీటీమ్' అని వారని ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో లౌకికవాదులకు అంటరాని వాళ్లుగా మారిపోయే వారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.' నాగాలాండ్‌లో బిజెపి ప్రభుత్వానికి ఎన్సీపీ మద్దతు ఇవ్వలేదు. ఇక్కడైనా ఇవ్వబోను. బిజెపికి ఎన్సీపీ మద్దతు ఇవ్వడం ఇది రెండో సారి. ఇదే చివరిది కాకపోవచ్చు కూడా' అని ట్వీట్‌చేశారు. తన సొంత పార్టీ నేత నవాబ్ మాలిక్‌ను జైలులో పెట్టించిన వారికి మద్దతు ఇస్తున్నారని ఒవైసి విమర్శించారు. నాగాలాండ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం నీఫ్యూ రియోకు మద్దతు ఇవ్వాలని శరద్ పవార్ నిర్ణయించారని ఎన్సీపీ నార్త ఈస్ట్ ఇన్‌ఛార్జ్ వ్యాఖ్యానించారు. సిఎం రియోకు మద్దతు ఇచ్చే పార్టీలతో కలిసివెళ్లాలని కూడా సూచిం చారని తెలిపారు. ఈ నేపథ్యంలో అసదుద్దీన్ ఒవైసి విమర్శలు చేశారు.

# ఉక్రెయిన్‌పై 81 క్షిపణులతో రష్యా భారీ దాడి

## పలు నగరాల్లో విద్యుత్ వ్యవస్థల ధ్వంసం



**కీవ్, మార్చి 9:** ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణుల వర్షం కురిపించింది. ఒక్కరోజులోనే పలు నగరాలపై 81 క్షిపణులను ప్రయోగించింది. ఈ దాడుల్లో మొత్తం ఆరుగురు పౌరులు మరణించారు. క్షిపణి దాడుల్ని ఉక్రెయిన్ రక్షణశాఖ ధ్రువీకరించింది. తాము 34 క్షిపణులతోపాటు షాహెద్ డ్రోన్లను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ తెలిపింది. రష్యా లీవ్‌పై జరిపిన రాకెట్ దాడిలో ఐదుగురు చనిపోయారు. డెనిప్రోపెట్రోవ్స్క్‌పై జరిగిన క్షిపణి దాడిలో మరో వ్యక్తి చనిపోయాడు. ఈ క్షిపణి దాడుల సందర్భంగా జపోరిజియా అణు విద్యుత్ కేంద్రానికి ఉక్రెయిన్ నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ కేంద్రానికి విద్యుత్ సరఫరాను ఉక్రెయిన్ అధికారులే నిలిపి వేశారని రష్యా ఆరోపిస్తోంది. జపోరిజియా గతంలోనే రష్యా ఆక్రమించుకొని ఈ కేంద్రాన్ని రష్యా అధికారులే నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం డీజిల్ ద్వారా ఈ కేంద్రానికి నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూస్తున్నామని రష్యా వెల్లడించింది. అణు విద్యుత్ కేంద్రం సవ్యంగా నడవాలంటే నిరంతర విద్యుత్ సరఫరా అవసరమన్నది గమనార్హం.

**కీవ్‌పైనా క్షిపణులు, 40 శాతం నిలిచిపోయిన విద్యుత్ సరఫరా:** గురువారం ఉదయం కూడా రష్యా దాడులు జరిపింది. క్షిపణులతోపాటు డ్రోన్లతో కీవ్‌లోని పశ్చిమ, దక్షిణ ప్రాంతాలపై రష్యాదాడులు జరిపింది. ఈ దాడుల్లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ప్రజలు షెల్టర్లలోనే ఉండాలని కీవ్ మేయర్ విజ్ఞప్తి చేశారు. కీవ్‌లోని ప్రతి 10 ఇళ్లలో నాలుగు చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రేవు నగరమైన ఒడెస్సాలోనూ విద్యుత్ వ్యవస్థలపై భారీగా క్షిపణి దాడులు జరిగాయి. దాంతో, చాలాచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఖర్కివ్ నగరంపైనా రష్యా క్షిపణులు పడ్డాయి. పలుభవనాలు ధ్వంసమయ్యాయి. ఈ యేడాది జనవరి తర్వాత ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన అతిపెద్ద దాడి ఇదే. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ యుద్ధాన్ని కొన్నేళ్లపాటు సాగదీస్తారని అమెరికాకు చెందిన నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ అవ్రిల్ హైన్స్ వెల్లడించారు. భారీ దాడులను చేసే సామర్థ్యం రష్యా వద్ద లేదని, అందుకే విరామాలతో కూడిన సుదీర్ఘయుద్ధమే రష్యా ముందున్న ప్రత్యామ్నాయమని ఆమె పేర్కొన్నారు. బఖ్ముత్‌నగరంపై ఆధిక్యం కోసం రష్యా సేనలు పోరాడుతున్నాయి. తాజాగా రష్యా దళాలు ఈ నగరంలోకి కొంతమేర ముందుకు సాగాయి.

## పాన్..ఆధార్ 31 వరకల్లా లింక్ చేయాలి
## లేదంటే లావాదేవీలకు ఆటంకం: సెబి



**న్యూఢిల్లీ, మార్చి 9:** పాన్ కార్డును ఆధార్‌తో ఈ నెల 31 వరకెల్లా అనుసం ధానం(లింక్) చేసుకోవాలని, లేదంటే పాన్ కార్డు పని చేయదని స్టాక్ మార్కెట్ నియంత్రణసంస్థ సెబీ ఆదేశించింది. లింక్ చేసినవారికి స్టాక్‌మార్కెట్‌లో లావా దేవీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని సూచించింది. గతేడాది మార్చిలో కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు(సిబిడిటి) జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈ యేడాది మార్చి 31 కల్లా పాన్‌కార్డు ఉన్నవారు ఆధార్‌తో లింక్ చేయకపోతే వారి పాన్‌కార్డు పని చేయదు. ఆదాయం పన్ను చట్టం ప్రకారం వారిపై చర్యలుంటాయి. ఒకవేళ ఎవరైనా ఆధార్‌తో పాన్ కార్డు లింక్ చేయకపోతే వారి పాన్‌కార్డు పని చేయదని, వారిని కెవైసి పూర్తి చేయని వారిగా (నాన్ కెవైసిగా) పరిగణించడంతోపాటు వారి లావాదేవీలపై పరిమితులు విధిస్తామని సెబీ పేర్కొంది. ఈ నెల 31లోగా లింక్ చేయడానికి రూ.1000ఆలస్య రుసుంను చెల్లించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి2021ఆర్థికబిల్లులో కేంద్రప్రభుత్వంకొత్తసెక్షన్ 234హెచ్‌ను ప్రవేశపెట్టింది.

## అమిత్‌షా కాన్వాయ్‌లోకి దూసుకెళ్లిన కారు
### త్రిపురలో జరిగిన ఘటనపై దర్యాప్తు



**అగర్తలా, మార్చి 9:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా త్రిపుర పర్యటనలో భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. ఆయన కాన్వాయ్‌లోకి ఓ కారు వేగంగా దూసుకు రావడం తీవ్ర అలజడి సృష్టించింది. అమిత్ షా అగర్తలా ఎయిర్‌పోర్టుకు వెళ్తున్నపుడు ఈ ఘటన జరిగింది. త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా ప్రమాణస్వీకార కార్యక్రమానికి అమిత్‌షా బుధవారంహాజరయ్యారు. ఆ కార్యక్రమం ముగించుకొని తిరిగి వెళ్తుండగా భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. గెస్ట్ హౌస్ నుంచి అగర్తలా విమానాశ్రయానికి అమిత్‌షా కాన్వాయ్ వెళ్తుండగా..ఆ మార్గంలో అధికారులు సాధారణ ట్రాఫిక్‌ను నిలిపివేశారు. కాగా, ఓ వ్యక్తి మాత్రం ఆగకుండా తనకారులో ముందుకొచ్చాడు. పోలీసులు ఆ కారును అడుకునేందుకు ప్రయత్నించినప్పటికీ అతడువేగంగా కాన్వాయ్‌లోకి దూసుకురావడం కలకలంరేపింది. అయితే, ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలుస్తోంది.ఘటనపై పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు. అయితే, ఇప్పటివరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా ఈ ఘటనపై దృష్టి సారించాయి. దీనిపై నివేదిక ఇవ్వాలని రాష్ట్ర పోలీసులను ఆదేశించినట్లు తెలుస్తోంది. మాణిక్ సాహా రెండోసారి త్రిపుర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరయ్యారన్నది గమనార్హం.

# పూరీ షాపింగ్ కాంప్లెక్స్‌లో మంటలు

### వందమందిని రక్షించిన ఫైర్ సిబ్బంది



**భువనేశ్వర్, మార్చి 9:** ఒడిశాలోని పూరీనగరంలోని ఒక షాపింగ్ కాంప్లెక్స్ లో మంటలు ఎగిసి పడ్డాయి. పూరిలోని లక్ష్మీ మార్కెట్‌కాంప్లెక్స్ లోని మొదటి అంతస్తులో ఉన్న మరిచికోట్ ఛక్ గారెమంట్స్ షాప్‌లో తొలుత మంటలు ఎగిసిపడ్డాయి. ఈ కాంప్లెక్స్‌లో మొత్తం 40షాపులవరకూ ఉన్నాయి. ఒక్కసారిగా మంటలు చుట్టుపక్కల షాపులకు కూడా విస్తరించడంతో వెంటనే సమాచారం అందుకున్న సిబ్బంది ఆప్రాంతానికి చేరుకుని సుమారు వందమందిని రక్షించారు. ఐదు అగ్నిమాపక శకటాలు ఈప్రాంతానికి చేరుకుని మంటలను అదుపులచేసాయి. భవనం పైకప్పుమీద ముగ్గురు వ్యక్తులు చిక్కుకుపోవడంతో వారిని అపస్మారక స్థితిలో ఫైర్‌ఫైటర్లు రక్షించారు. జిల్లా ఆసుపత్రికి వీరిని తరలించారు. ఈ కాంప్లెక్స్ శతాబ్దాల తరబడి ఉన్న పూరి జగన్నాథ్ దేవాలయానికి సమీపంలోనే ఉంది. ఒక అంతస్తులో హోటల్ కూడా ఉంది. సుమారు 106మంది పర్యాటకులు మహారాష్ట్రలోని నాశిక్‌నుంచి ఇక్కడకు వచ్చారు. వారంతా ఈ హోటల్‌లోనే బసచేయడంతో అందరినీ సురక్షితంగా బయటకు తీసుకు వచ్చారు. డిప్యూటి అగ్నిమాపక అధికారి ప్రదీప్‌కుమార్‌రౌత్ మాట్లాడుతూ సుమారు రెండుగంటల్లోనే 90శాతం మంటలను అదుపులోకి తీసుకు రాగలిగామన్నారు. ఈ కాంప్లెక్స్ అత్యంత రద్దీప్రాంతంలో ఉంది. పైగా ఒక అంతస్తులో బ్యాంకు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. బహుశా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. బిజెపి పూరీ ఎమ్మెల్యే జయంత్ సారంగి జిల్లా అధికారులు నిబంధనలు అమలుచేయడంలో విఫలం అయ్యారని, నదీతీర ప్రాంతంలో కచ్చితమైన నిబంధనలు అమలుచేయాలని ఆయన డిమాండ్ చేసారు.

# పిఎం కిసాన్ తరహాలో మహారాష్ట్రలో రైతులకు సాలీనా ఆరువేలు!

### అసెంబ్లీలో బడ్జెట్‌ప్రవేశపెట్టిన డిప్యూటీ సిఎం ఫడ్నవిస్

**ముంబయి, మార్చి 9:** మహారాష్ట్ర బడ్జెట్‌లో ఆరోగ్యపరిరక్షణకు నిధులను పెంచుతున్నట్లుప్రకటించారు. 2023:24 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను డిప్యూటి సిఎం ఆర్థిక మంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ శాసనసభలో ప్రవేశపెట్టారు. ముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలో తొలి బడ్జెట్‌నను సభలో ప్రవేశపెట్టారు. పంచామృత్‌సిద్ధాంత ప్రాతిపదికన బడ్జెట్‌ను రూపొందించామని, ఈ బడ్జెట్‌ను రైతులు, మహిళలు, యువత, ఉపాధి, పర్యావరణ విభాగాలకే కేటాయించినట్లు ప్రకటించారు. ప్రత్యేకించి మహాత్మాఫూలే జన్ ఆరోగ్యస్కీం కింద రాష్ట్రప్రభుత్వ బీమా పథకంలో పరిహారం 1.5 లక్షలనుంచి ఐదులక్షలకు పెంచారు. అలాగే రైతులకోసం ఈ బడ్జెట్‌లో 6900 కోట్లు కేటాయించినట్లు ప్రకటించారు. అలాగే కేంద్రం ఇచ్చే పిఎంకిసాన్‌కు తోడుగా మహారాష్ట్రప్రభుత్వం సాలీనా ఆరువేల రూపాయల నగదు ప్రయోజనం కల్పిస్తోంది. రాష్ట్రంలోని 1.15 కోట్లమంది రైతులకు ఈ లబ్ధిచేకూరుతుంది. ఇందుకోసం ఏడాదికి 6900 కోట్లు వ్యయంచేయనున్నట్లుప్రకటించింది. రైతు ఆత్మహత్యలు ఎక్కువ సంభవిస్తున్న 14 జిల్లాల్లో ఏడాదికి 1800 రూపాయలు నగదు లబ్ధిపొందుతారు. వీరికి అందించే ప్రజాపంపిణీ వ్యవస్థ బియ్యం కాకుండా ఈ నగదు అందుతుంది. అలాగే పేదరికంలో ఉన్న కుటుంబాల బాలికలకు 75 వేల రూపాయలు అందచేస్తామని, బాలికా సురక్ష పథకం కింద వారికి 18 ఏళ్ల వయసు వచ్చే వరకూ ఈ పథకం కొనసాగుతుందన్నారు. రాష్ట్రరవాణా బస్సుల్లో మహిళలకు 50శాతం డిస్కౌంట్ ఉంటుందని తెలిపారు. పసుపులేదా ఆరెంజ్ రేషన్‌కార్డులను బాలికలు పుట్టిన కుటుంబాలకు అందచేస్తారు. ఒకటవ తరగతినుంచి ప్రారంభించి 18 ఏళ్లవరకూ మొత్తం 75 వేలరూపాయలు వ్యయంచేస్తామని ఫడ్నవిస్ తెలిపారు. యువతలో నైపుణ్యం కోసం మొత్తం 11,658 కోట్లు కేటాయించామన్నారు. 500 పారిశ్రామిక శిక్షణా



సంస్థల ఏర్పాటుకోసం 2307 కోట్లు కేటాయిస్తున్నట్లు వివరించారు. గ్రీన్ హైడ్రోజెన్, గ్రీన్ అమ్మోనియాలకోసం 75వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నట్లు తెలిపారు. ఇక సౌరవిద్యుత్, పవన విద్యుత్ ప్రాజెక్టులను 20వేల గ్రామ పంచాయితీల్లో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మహాత్మాఫూలే జీవన్ దాయీ యోజన కిందప్రస్తుతం ఉన్న 1.5లక్షలనుంచి ఐదు లక్షలకు మెడిక్లెయిమ్ కవర్‌ను పెంచామన్నారు. మోడీ ఆవాస్ ఘర్‌కుల్‌యోజన కింద పదిలక్షల ఇళ్లను వచ్చే మూడేళ్లలో వెనుకబడిన తరగతులకోసం నిర్మించనున్నామని, 12 వేల కోట్లు ఇందుకోసం సిద్ధంచేసామన్నారు. ఇక థాణె,నాసిక్, పింప్రిచిచ్‌వాడ్‌లలో 39వేలకోట్లతో మెట్రోప్రాజెక్టులు ఏర్పా టవుతాయని ఫడ్నవిస్ సభలో వివరించారు. మెగా ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకోసం రాష్ట్రంలో 36 వేలకోట్లను కేటాయించినట్లు ఆర్థిక మంత్రి ఫడ్నవిస్ వివరించారు.

## చైనాకు డచ్ ప్రభుత్వం ఝలక్!

**చైనా, మార్చి 9:** అమెరికా-చైనా మధ్య మొదలైన చిప్ యుద్ధంలో మరో దేశం వచ్చి చేరింది. ఐరోపాలోని నెదర్లాండ్ ఈ యేడాది వేసవి ముందు నుంచి అత్యాధునిక చిప్స్ ఎగుమతులపై ఆంక్షలు విధిస్తామని పేర్కొంది. జాతీయ భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకొన్నట్లు డచ్ ప్రభుత్వం వెల్లడించింది. వీటిల్లో అత్యంత కీలకమైన ఎఎస్‌ఎంఎల్ సంస్థ అభివృద్ధి చేసిన చిప్ టెక్నాలజీ కూడా ఉండనుంది. ప్రపంచ చిప్స్ తయారీ విభాగంలో ఎఎస్‌ఎంఎల్ చాలా ముఖ్యమైన సంస్థ. దీంతో ఫోన్ల నుంచి ఆయుధాల వరకు ఉపయోగించే సెమీకండక్టర్ల తయారీలో ముఖ్యమైన దశలపై దీని ప్రభావం తీవ్రంగా ఉండనుంది. నెదర్లాండ్స్ జాతీయ, అంతర్జాతీయ భద్రతను దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరగా ఈ టెక్నాలజీని నియంత్రణ పరిధిలోకి తీసుకొస్తోంది. సాంకేతిక అభివృద్ధి, భౌగోళిక రాజకీయాల కోణంలోనే ఈ నిర్ణయాన్ని పరిశీలిస్తున్నారు అని ఆ దేశ వాణిజ్య మంత్రి లీస్జే ష్రైనెమెకర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె చట్ట సభ సభ్యులకు లేఖ రాశారు. ఈ కొత్త నిబంధనల ప్రకారం కంపెనీలు అత్యాధునికి లిథోగ్రఫీ టెక్నాలజీని ఎగుమతి చేసే సమయంలో



అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దీనిపై ఎఎస్‌ఎంఎల్ సంస్థ స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది.' మా అత్యాధునిక ఇమ్మెర్షన్ డియువి సిస్టమ్స్‌పైనే ఈ ఆంక్షల ప్రభావం ఉంటుంది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు బేరీజు వేసుకొంటే మా ఆర్థిక పరిస్థితులపై దీని ప్రభావం ఏమీ ఉండకపోవచ్చు' అని పేర్కొంది. 2019లో డచ్ ప్రభుత్వం ఎఎస్‌ఎంఎల్ నుంచి అత్యాధునిక లిథోగ్రఫీ యంత్రాలను చైనాకు విక్రయించకుండా అడ్డుకొంది. మరోవైపు గతేడాది అక్టోబర్‌లో అమెరికా సరికొత్త లైసెన్సింగ్ విధానం తెచ్చింది. అమెరికా పరికరాలు, సాంకేతికత ఉపయోగించి తయారు చేసిన చిప్స్‌ను చైనాకు విక్రయించే కంపెనీలు తొలుత తమ వద్ద అనుమతులు తీసుకోవాలని వాషింగ్టన్ ప్రకటించింది. అదే సమయంలో నెదర్లాండ్స్, జపాన్ కూడా ఇదే విధానం అనుసరించాలని అమెరికా ఒత్తిడి చేసింది. వాణిజ్య యుద్ధంలో సెమీకండక్టర్ అత్యంత కీలక ఆయుధం. ఎఎస్‌ఎంఎల్ సంస్థ చైనాలోని సెమీకండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇంటర్నేషనల్ కార్ప్‌కు ఈయూవీ యంత్రాలు విక్రయించకుండా ఆపేశారు. వాస్తవానికి ఎఎస్‌ఎంఎల్‌కు ఈయూవీ యంత్రం తయారీకి 5వేల మంది సరఫరా సంస్థలు ఉన్నాయి. వీటిలో అమెరికా కంపెనీలు కూడా ఉన్నాయి. 2019లో ట్రంప్ కార్యవర్గం డచ్ అధికారులపై ఒత్తిడి తెచ్చి అత్యాధునిక ఈయూవీ యంత్రాల్ని విక్రయించడానికి అనుమతులు మంజూరు కానివ్వలేదు. దీంతో పశ్చిమ దేశాలతో పోల్చుకుంటే చైనా అత్యంత సూక్ష్మ సెమీకండక్టర్ల విషయంలో బాగా వెనుకపడిపోయే పరిస్థితి తలెత్తింది.

# మేఘాలయ స్పీకర్‌గా సంగ్మా ఏకగ్రీవ ఎన్నిక

**షిల్లాంగ్, మార్చి 9:** మేఘాలయ అసెంబ్లీ స్పీకర్‌గా థామస్ ఎ సంగ్మా పోటీలేని నేతగా ఎన్నికయ్యారు. అధికారపార్టీ నేషనల్ పీపుల్స్ పార్టీ ఆధ్వర్యంలోని ఎండిఎ సంకీర్ణ ప్రభుత్వం గురువారం స్పీకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. 11వ మేఘాలయ అసెంబ్లీకి ఆయన స్పీకర్‌గా వ్యవహరిస్తారు. మేఘాలయ డెమొక్రటిక్ అలయన్స్ ప్రభుత్వం ఈ వారంలోనే పదవీస్వీకారంచేసిన సంగతి తెలిసిందే. 45 మంది ఎమ్మెల్యేల మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటుచేసింది. వీరిలో 26 మంది ఎన్‌పిపికి చెందినవారుకాగా 11 మంది యుడిపికి చెందినవారున్నారు. మరో ఇద్దరు బిజెపికి చెదినవారు ఎన్నికయ్యారు. మరో ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. రాజ్య సభ మాజీ సభ్యుడు ఎన్‌పిపి నేత అయిన సంగ్మా ఎలాంటి పోటీలేకుండా ఎన్నికయ్యారు. కాంగ్రెస్, టిఎంసి, వాయిస్ ఆఫ్‌ది పీపుల్స్ పార్టీలు తమ అభ్యర్థులను పోటీకి దించకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయింది. ప్రొటెం స్పీకర్ తిమోతి డి శిరా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను స్పీకర్ ఎన్నిక తర్వా



త ముగించారు. కేవలం ఒకే ఒక్కరు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో థామస్ ఎ సంగ్మాను స్పీకర్‌గా ఎన్నికై నట్లు ధృవీకరి స్తున్నట్లు ప్రకటించారు. తనను స్పీకర్‌గా ఎన్నుకున్నందుకు ధన్య వాదాలు చెపుతూ రాజ్యాంగ విలువల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. సమావేశంలో తొలుత ఇటీవల మృతి చెందిన ఎమ్మెల్యేలు హెచ్‌డిఆర్ లింగ్డో, ఎహెచ్ స్కాట్ లింగ్డోలకు సంతాప సూచకంగా మౌనం పాటించి నివాలుల ర్పించిన అనంతరం సమావేశం ముగించారు.

## ఢిల్లీ కేబినెట్ మంత్రులుగా అతిషి,భరద్వాజ్‌ల ప్రమాణం

**న్యూఢిల్లీ, మార్చి 9:** ఆమ్ ఆద్మీపార్టీ ఎమ్మెల్యేలు సౌరభ్ భరద్వాజ్, అతిషిలు మంత్రులగా ప్రమాణస్వీకారంచేసారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా గురువారం వీరిచేత ప్రమాణస్వీకారంచేయించారు. ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్, ఢిల్లీ అసెంబ్లీప్రతిపక్ష నేత రామ్‌వీర్‌సింగ్ బిదుర్‌లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అతిషికి విద్య, ప్రజాపనులశాఖ, విద్యుత్, పర్యాటకశాఖలను కేటాయించారు. భరద్వాజ్ ఆరోగ్యం, పట్టణాభివృద్ధి, మంచినీటిపంపిణీ, పరిశ్రమల శాఖలను పర్యవేక్షిస్తారు. ఢిల్లీ డిప్యూటి సిఎం మనీష్ సిసోడియా, మంత్రి సత్యేంద్రజైన్‌లు రాజీనామాల అనంతరం ఇద్దరు ఎమ్మెల్యేలను కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్నారు. సిసోడియాను సిబిఐ గతనెల 26వ తేదీ అరెస్టుచేస్తే సత్యేంద్రజైన్‌ను ఇడి అభియోగాలపై గత ఏడాది మే 30వ తేదీ అరెస్టుచేసి తీహార్‌జైలులో ఉంచారు. సిసోడియా, జైన్‌ల రాజీనామాలను రాష్ట్రపతి ముర్ము ఆమోదించిన సంగతి తెలిసిందే. లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా అతిషి, భరద్వాజ్‌లపేర్లను రాష్ట్రపతికి సిఫారసుచేసారు. వీరిని కేబినెట్ మంత్రులగా నియమించాలని రాష్ట్రముఖ్యమంత్రి కేజ్రీవాల్ సిఫారసు చేసారని వివరించారు. అతిషి,భరద్వాజ్‌లు ఇరువురూ ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరవుతారు. ఈనెల 17వ తేదీనుంచి ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. 2013 నుంచి భరద్వాజ్ ఆప్ పార్టీలో ఉన్నారు. ఢిల్లీ జల్‌బోర్డు వైస్‌ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. కేజ్రీవాల్ తొలివిడత ప్రభుత్వంలో మంత్రిగా కూడాపనిచేసారు. ఇక అతిషి 2020నుంచి ఆప్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీనే అంటిపెట్టుకుని ఉన్నారు. విద్యాశాఖపరంగా ఆమె సిసోడియాకు సలహాదారుగా పనిచేస్తున్నారు.




## పాక్ కవ్వింపు చర్యలను మోడీ చూస్తూ ఊరుకోరు: యుఎస్ నివేదిక



**న్యూఢిల్లీ, మార్చి 9:** సరిహద్దు ఉద్రిక్తతలపై భారత్ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో గతంలో కంటే దీటుగా సైనిక శక్తితో ప్రతిస్పందించగలదని అమెరికన్ ఇంటిలిజెన్స్ కమ్యూనిటీ అభిప్రాయపడింది. భారత్- పాకిస్థాన్, భారత్-చైనా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు నేపథ్యంలో ఘర్షణలకు అవకాశం ఉందని అంచనా వేసింది. యుఎస్ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో భాగంగా ఈ ముప్పు అంచనాలు వెలువరించింది.' సరిహద్దు సమస్యను పరిష్కరించుకునేం దుకు భారత్, చైనా ద్వైపాక్షిక చర్చలు జరుగుతున్నాయి. కానీ 2020లో జరిగిన గల్వాన్ ఘర్షణతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దారుణంగా దెబ్బతిన్నాయి. సరిహద్దు వద్ద పెరిగిన సైనిక మోహరింపులు ఈ అణుశక్తుల మధ్య ఘర్షణ ప్రమాదాన్ని పెంచుతున్నాయి. అది యుఎస్ ప్రయోజనాలకు ముప్పుగా మార వచ్చు' అని ఆ నివేదిక పేర్కొంది. ఈ విషయంలో యుఎస్ జోక్యానికి పిలుపు నిచ్చింది. గతంలోని సంక్షోభాలను బట్టి చూస్తే వాస్తవాధీన రేఖ వద్ద స్వల్ప స్థాయి ఆకస్మిక ఘర్షణలు అవకాశం ఉండొచ్చని తెలిపింది. అలాగే భారత్, పాకిస్థాన్ మధ్య ఉన్న ఉద్రిక్త పరిస్థితులపై కూడా ఆందోళన వ్యక్తం చేసింది. భారత్ వ్యతిరేక మిలిటెంట్ గ్రూపులకు మద్దతు ఇచ్చిన చరిత్ర పాకి స్థాన్‌కు ఉంది. పాక్ రెచ్చగొట్టే చర్యలకు మోడీ నాయకత్వంలోని భారత్ గతంలో కంటే దీటుగా సైనికశక్తితో స్పందించగ లదు. కశ్మీర్‌లో అశాంతి వంటి అంశాలు ఈ అణ్వాయుధ దేశాల మధ్య ఉద్రిక్త తలను పెంచుతున్నాయి అని ఆనివేదిక పేర్కొంది. అయితే 2021 ప్రారంభంలో నియంత్రణ రేఖ వద్ద కాల్పుల విరమణ ఒప్పందం పునరుద్ధరణ ఇరు దేశాల మధ్య శాంతియుత పరిస్థితులకు దోహదం చేయొచ్చని అంచనా వేసింది.

## ప్రపంచదేశాల్లో 68.10 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు
### 68.08 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. చిన్న దేశాల్లో అయితే వైరస్ ఆందోళన మరింత ఎక్కువగా ఉంది. గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.10కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.08 లక్షలమంది చనిపోయారు. మరో 40,467 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.67 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 20.20 లక్షలమంది చనిపోయారు. మరో 6474 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.48 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.14 లక్షల మందిచనిపోయారు. మరో 7468 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.32 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.46 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.37 లక్షలమందిచనిపోయారు. మరో 15,554 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.92 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.80 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,188 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,04,176 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమంది వైరస్‌తో పోరాడుతుంటే వారిలో 2,58,610 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,63,338 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకివారిలో 26,221 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,851 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది.



## ఒక్కరోజులో కరోనా కేసులు 379, మృతి ఒకరు
### దేశంలో మొత్తం బాధితులు 4,46,89,072

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి 9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 379 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,89,072కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,55,119 మంది కోలుకోగా 3177 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,776కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,985కి చేరగా, 79,89,207 మంది వరకు కోలుకున్నారు. 1,48,423 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,193కి చేరింది.అందులో 67,58,153మంది కోలుకున్నారు.71,588మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,74,327కి చేరింది. అందులో 40,33,585 మంది కోలుకున్నారు.40,311మంది మరణిం చారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,089కి చేరింది. అందులో 35,56,854 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## ఎంబిబిఎస్ సీట్ల అమ్మకంపై ఇడి సోదాలు

**శ్రీనగర్, మార్చి 9:** జమ్ముకాశ్మీర్‌లో ఎంబిబిఎస్ సీట్ల అమ్మకాలకు సంబంధించి జరిగిన కుంభకోణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మూడు ప్రాంతాల్లో దాడులునిర్వహించారు. వాటిలో హురియత్‌నేతల నివాసాలు కూడా ఉన్నాయి. పాకిస్థాన్‌లోని ఎంబిబిఎస్ సీట్లను కాశ్మీరీ విద్యార్థులకు విక్రయించిన వ్యవహారంపై అందిన ఫిర్యాదులను ఇడి దర్యాప్తుచేపట్టింది. అనంతనాగ్‌లోని ఖ్వాజీ యాసిర్, జమ్ముకాశ్మీర్ సాల్వేషన్ మూవ్‌మెంట్ ఛైర్మన్ జాఫర్ భట్, భాగ్ ఇ మెహతాబ్ ప్రాంతంలోని మహ్మద్ ఇక్బాల్ క్వాజా ఇళ్లల్లో సోదాలునిర్వహించింది. జమ్ముకాశ్మీర్‌పోలీసులతోపాటు కేంద్ర దార్యప్తుసంస్థల అదికారులు ఏకకాలంలో ఈ మూడు ప్రాంతాల్లోను సోదాలునిర్వహించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. పాకిస్థాన్‌లోని ఎంబిబిఎస్ సీట్లను కాశ్మీరీ విద్యార్థులకు విక్రయించడంద్వారా వచ్చిన సొమ్మును ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగిస్తున్నారన్న ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిపై దాఖలయిన ఫిర్యాదుల ఆధారంగా ఇడి అధికారులు దర్యాప్తుచేపట్టారు.

## టిప్రాగ్రేటర్‌ల్యాండ్ డిమాండ్‌కు నో: త్రిపుర సీఎం మాణిక్‌సాహా

**అగర్తలా, మార్చి 9:** బిజెపి ప్రభుత్వం ఎప్పటికీ టిప్రా ల్యాండ్ లేదా గ్రేటర్ టిప్రా ల్యాండ్ డిమాండ్‌కు మద్దతివ్వబోదని త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్‌సాహా పేర్కొన్నారు. అగర్తలలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, టిప్రా మోథా సుప్రిమో ప్రద్యోత్ కిశోర్ దేబ్‌బర్మను కలిసిన తర్వాత ముఖ్యమంత్రి టిప్రాల్యాండ్‌కు ఆమోదించే ప్రశ్నేలేదన్నారు. త్రిపురలో స్థానికంగా ఉన్న టిప్రామోథా గడచిన కొంతకాలంగా గ్రేటర్‌టిప్రాల్యాండ్ డిమాండ్‌తో కొనసాగుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. 13 స్థానాలను గెలుచుకుని ప్రధాన ప్రతిపక్షంగా వస్తోంది. స్వదేశీగిరిజనుల అభ్యున్నతి, అభివృద్ధి సంక్షేమంపైనే చర్చలుజరిపినట్లు త్రిపుర ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డాలతో పార్టీ చీఫ్ కలిసిన తర్వాత మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అధికారికంగా ఒక ఇంటర్‌లాక్యుటర్‌ను నియమించి స్వదేశీప్రాంత గిరిజనుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషిచేస్తుందన్నారు. శాసనసభ ప్రొటెమ్ స్పీకర్‌గా బినయ్‌భూషణ్‌దాస్‌ను ఎంపికచేసినట్లు తెలిపారు. అంతేకాకుండా అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్‌పై చర్చించేందుకు ఆయన ఆధ్వర్యంలోనే సమావేశం జరుగుతుందన్నారు. కొత్తమంత్రులకు పోర్టు ఫోలియోలు కూడా సత్వరమే కేటాయిస్తామని చెప్పారు.

# వైభవంగా రంగనాథస్వామి రథోత్సవం



**నెల్లూరు,మార్చి9 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులోని తల్పగిరి శ్రీ రంగనాథస్వామి రథోత్సవం గురువారం వేడుకగా నిర్వహించారు. ముందుగా సంతపేటలో నాలుగుకాళ్ల మండపంలో అలకలతోపు ఘణంగా నిర్వహించారు. వేదగిరి లక్ష్మీనరసింహస్వామి, రంగనాథస్వామి వేడుకగా తరలిరాగా ఉత్సవం నిర్వహించారు. అనంతరం మాజీమంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ శతాబ్ధాల చరిత్ర కలిగి నెల్లూరు ప్రజలను ఎల్లవేళలా రక్షిస్తున్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి రథోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రథోత్సవంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. రథోత్సవం ముందు భక్తులు టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థలు దారి పొడవునా ప్రసాదాలు, అన్న ప్రసాదాలు, కూల్‌డ్రింక్సు, జ్యూస్‌లు భక్తులకు అందజేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో రైల్వే శాఖ ఉన్నతాధికారుల బదిలీలు

## - గుంతకల్లు సీనియర్ డిఓఎంగా డాక్టర్ శ్రావణ్‌కుమార్

## - హైదరాబాద్ సీనియర్ డిసిఎంగా వై.బాలాజీ కిరణ్

**గుంతకల్లు రైల్వే, మార్చి 9 ప్రభాతవార్త** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో, దక్షిణ మధ్య రైల్వే రవాణా, వాణిజ్య విభాగాల్లో పని చేస్తున్న పలువురు ఉన్నతాధికారులకు స్థానచలనం, పదోన్నతులు కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిఓఎంగా పని చేస్తున్న వై.బాలాజీ కిరణ్‌ను, హైదరాబాద్ డివిజన్ సీనియర్ డిసిఎంగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో గుంతకల్లులో డిఓఎం (గూడ్స్)గా సీనియర్ స్కేల్ హోదాలో పని చేస్తున్న డాక్టర్ శ్రావణ్‌కుమార్‌ను జెఎ గ్రేడ్‌లో పదోన్నతి కల్పించి, గుంతకల్లు డివిజన్‌లోనే సీనియర్ డిఓఎంగా నియమించారు. సికింద్రాబాద్ డివిజన్‌లో డిసిఎం-1గా సీనియర్ స్కేల్ హోదాలో పని చేస్తున్న కుమార్‌గౌరవ్‌ను జెఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి సికింద్రాబాద్ ఆర్ఇ విభాగంలో డిప్యూటీ సీఓఎంగాను, అలాగే సికింద్రాబాద్ డివిజన్‌లో డిఓఎం (గూడ్స్)గా సీనియర్ స్కేల్ హోదాలో పని చేస్తున్న డా.ఎ.సురేష్‌రెడ్డిని జెఎ పదోన్నతి కల్పించి ఎస్‌సిఎంగా సీనియర్ స్కేల్ హోదాలో పని చేస్తున్న డాక్టర్ అన్ను యాదవ్‌ను జెఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి జోనల్ ప్రధాన కేంద్రంలోనే ప్రత్యేక డిప్యూటీ సీసీఎంగా, సికింద్రాబాద్‌లో డిఓఎంగా సీనియర్ స్కేల్ హోదాలో పని చేసుత్ను ఎం.ధినేష్‌కుమార్‌ను గుంటూరు డివిజన్ సీనియర్ డిసిఎంగా నియమించారు.

# నేడు రైల్వే ఇన్‌స్టిట్యూట్‌ల పాలక మండలి ఎన్నికలు

## - ఓటు హక్కును వినియోగించుకోనున్న గుంతకల్లు, గుత్తి, రాయచూరు ఓటర్లు

**గుంతకల్లు రైల్వే, మార్చి 9 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో గుంతకల్లు, గుత్తి, రాయచూరు రైల్వే ఇన్స్‌ట్యూట్‌ల పాలక మండలిల కాల వ్యవధి పూర్తి అయినందున వీటి నిర్వహణ నిమిత్తం రాన్ను రెండేళ్ల కాల వ్యవధికి రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలనునిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సంబంధి అధికారులు తెలిపారు. గుంతకల్లు రైల్వే ఇన్సిట్యూట్‌కు సంబంధించి మొత్తం 927 మంది సభ్యులు తమ ఓటు హక్కును స్థానిక డిఆర్ఎం కార్యాలయం రోడ్డులోని వైస్ హౌస్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గటల వరకు జరిగే పోలింగ్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అనంతరం సాయంత్రం 5 గటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలవుతుందని ఎన్నికల నిర్వహణకై ప్రత్యేకంగా ఎన్నికల అధికారులతోపాటు మరో 12 మంది ఉద్యోగులను ఎన్నికల విధుల నిర్వహణకై ప్రత్యేకంగా నియమించారు. రైల్వే ఇన్సిట్యూట్‌ల పాలక మండలిలలో మొత్తం 24 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా కీలకమైన కార్యదర్శి పదవికి ముగ్గురు, సంయుక్త కార్యదర్శి పదవికి ముగ్గురు, కోశాధికారి పదవికి మరో ముగ్గురు చొప్పున కీలక పదవులకు సంబంధించి మొత్తం తొమ్మిది మంది అభ్యర్థులు రంగంలో ఉండగా, ఆరుగురు కమిటీ సభ్యులకుగాను మరో 15 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఇదిలా ఉండగా, రైల్వేమజద్దూర్ యూనియన్, రైల్వే ఎంప్లాయీస్ సింగ్ కార్మిక సంఘాలు ఈ ఎన్నికలను సజావుగా తీసుకని తమతమ ప్యానళ్లను నిలపగ, రైల్వే, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం కూడా తొలి సారిగా కీలక పదవులకు తమ అభ్యర్థులను బరిలో దింపింది. గత ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ ప్యానల్‌లో పోటీ చేసి తమ నియంతృత్వ పోకడలతో అవినీతి, అక్రమాల ఆరోపణలతో పాలక మండలికే చెడ్డపేరు, అపఖ్యాతి తెచ్చిన ఒకరిద్దరు అభ్యర్థులను ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో పక్కనపెట్టి తమ ప్యానల్‌ను తిరిగి నిలుపుకునేందుకు మజ్దూర్ యూనియన్ గట్టిగా కృషి చేస్తుండగా, ప్రత్యర్థి కార్మిక సంఘమైన రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ మాత్రం, మల్లికార్జున నేతృత్వంలో ప్యానల్‌తో ఎ న్నికల బరిలో దింపి గత పాలక మండలి వైఫల్యాలనే తమ అస్త్రాలుగా ఓటర్ల దృష్టికి తీసుకెళ్లి ఓట్లను అభ్యర్థిస్తోంది.



గుంతకల్లు రైల్వే ఇన్‌స్టిట్యూట్

# నైపుణ్యాల ద్వారానే ఉన్నత ఉద్యోగాలు

## కెఎల్ యూనివర్సిటీ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సక్సెస్ మీట్‌లో మంత్రి జోగి రమేష్

**మంగళగిరి, మార్చి 09,ప్రభాతవార్త :** విద్యార్థులకు అత్యుత్తమ విద్యతోపాటు నైపుణ్యాల అభివృద్ధి కూడా అత్యవసరమని తద్వారానే అత్యధిక ప్యాకేజీలతో ఉన్నత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర గృహనిర్మాణ శాఖమంత్రి జోగి రమేష్ స్పష్టంచేశారు.వడ్డేశ్వరంలోని కె.ఎల్.యూనివరి ్సటీ క్యాంపస్‌లో గురువారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సక్సెస్ మీట్‌లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టేలా విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ సాధించటమని గర్వకారణమని కొనియాడారు. వర్సిటీలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని,ప్రపంచస్థాయి మౌలిక వసతులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు. యూనివర్సిటీతో నాకు చాలా మంచి అనుబంధం ఉందని,43సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులు ఇక్కడ చదివి దేశ విదేశాల్లో స్థిరపడ్డారని ఆయన ప్రశంసించారు. విద్యార్థులందరూ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మంచి ప్రతిభ చూపించి నూరు శాతం ప్లేస్‌మెంట్స్ సాధించడం గొప్ప ఘనతని కొనియాడారు.రాష్ట్రంలో మంచి వనరులున్నాయని వాటిని సది ్వనియోగం చేసి ప్రతి ఒక్కరికి ఉన్నత అవకాశాలు లభించేలా ప్రభుత్వం అనేక పథకాలు రూపొందిస్తుందని జోగి రమేష్‌చెప్పారు.రాష్ట్రాభివృద్ధికి యువత తమ వంతు సహకారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు.కెఎల్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.అత్యధిక వార్షిక ప్యాకేజీ పొందిన విద్యారు ్థలకు ఆయన మెమెంటోలను అందజేశారు.వర్సిటీ చాన్సలర్ కోనేరు సత్యనారాయణ మాటా ్లడుతూ గత 4దశాబ్ధాలుగా కెఎల్ విద్యాసంస ్థ సాధించి ప్రగతిని వివరించారు. 2005వ సంవత్సరం నుండి 17సంవత్సరాలుగా నూరు శాతం ప్లేస్‌మెంట్స్ సాధిస్తున్నామని చెప్పారు.ప్రతి విద్యార్థికి ప్లేస్‌మెంట్ వచ్చేలా మొదటి సంవత్సరం నుంచే శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.కె.ఎల్ యూనివర్సిటి ఉప కులపతి డాక్టర్ సారధివర్మ,ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్. వెంకట్రామ్,రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్,నైపుణ్యాల అభివృద్ధి డీన్ డాక్టర్ శ్రీనాథ్, ప్లేస్‌మెంట్ విభాగం డీన్ డాక్టర్ ప్రసాద్,వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.




# ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి:ఆర్డీఓ

## - పిఒ, ఎపిఒ, సెక్టోరల్ అధికారులకు శిక్షణ

**శ్రీకాళహస్తి, మార్చి 9 ప్రభాతవార్త:** ఈనెల 13వ తేదీన జరిగే తూర్పురాయలసీమ ప్రాంత ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల పట్టభద్రులు, ఎంఎల్‌సి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించి ఎన్నికలకు ప్రశాతంగా నిర్వహించాలని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి కెఎస్.రామరావు అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్డీవో రామారావు ఆధ్వర్యంలో పిఒ, ఏపిఒ, సెక్టోరల్ అధికారులు,రూట్ ఆఫీసర్లు ఇతర సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని తహశీల్దార్ జరీనా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లోని 8మండలాలైన శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, కెవిబిపురం, నాగలాపురం, పిచ్చాటూరు, రేణిగుంట, నారాయణవనం మండలాల్లో మొత్తం 25 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశామని వివరించారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 15030మంది పట్టభద్రుల ఓటర్లు, 811మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో మొత్తం 6 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు, 1 టీచర్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలో తెలుగుగంగ కాలనీలోని సరస్వతీబాయి మున్సిపల్ పాఠశాలలో 1, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 3 పట్టభద్రుల ఓటర్లు పోలింగ్ కేంద్రాలు, 1 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, కొత్తపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో 2 పట్టభద్రుల ఓటరు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆర్డీవోవివరించారు. వారం రోజులు క్రితం తిరుపతిలో ఎన్నికల విధులు కేటాయించిన వారికి తిరుపతి కలెక్టరేట్‌లో శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చారని,ఇక్కడ రెండోవిడత శిక్షణ ఇస్తున్నామన్నారు. పట్టభద్రులను, ఉపాధ్యాయ ఎంఎల్‌సిలను ఎన్నుకునే ప్రక్రియ విధానం విభిన్నంగా ఉంటుందన్నారు. ఇందుకు సంబందించి ఇప్పటికే బ్యాలెట్‌పేపర్లు, బ్యాలెట్ బాక్సులు చేరాయని ఇటీవలే కలెక్టర్ వెంకటరమణారెడ్డి కూడా స్కిట్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూంను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారన్నారు. పట్టభద్రులు ఓటర్లలో మొత్తం 22మంది అభ్యర్థులు ఉన్నారని ఎవరైతే ఓటు వేస్తారో వారు ఓటరు స్లిప్పుతో పాటు ఆధార్‌కార్డు, లేదా ఓటరు కార్డు తప్పక తీసుకెళ్ళాలని కోరారు. ఎవరికైతే ఓటు వేస్తారో అభ్యర్థి ఎదురుగా 1 అని అంకె వేయాలని అప్పుడే చెల్లుతుందన్నారు. ఒకవేళ ఓటర్లు అభ్యర్థి ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో సంతకం పెట్టినా, వేలిముద్రవేసినా, టిక్‌మార్కు, ఇంటు మార్కు, రోమన్ అంకెలు పెట్టినా చెల్లదని స్పష్టంచేశారు. ఈనెల 13వతేదీన ఎన్నికలు జరుగుతాయని ఇందుకు సంబందించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని సూచనలు అందించామని బ్యాలెట్‌బాక్సులను తరలించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని ఇందుకు సంబందించి స్ట్రాంగ్‌రూం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పిఒలు ఇచ్చే పెన్నుతోనే ఓటింగ్ చేయాలని స్పష్టంచేశారు.

అనంతరం ఎన్నికల విధులు కేటాయించిన అధికారులకు సూచనలు, సలహాలతో కూడిన బుక్‌లెట్‌ను అందించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టబందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. మార్చి 13న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. శిక్షణా కార్యక్రమంలో తహశీల్దార్ జరీనా, పలువురు అధికారులు పాల్గొన్నారు.



ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి సూచనలిస్తున్న శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు

# మావోయిస్టు అగ్రనేత జగన్ తల్లి అనారోగ్యంతో మృతి

## ఎస్పీ ఆదేశాలతో అంత్యక్రియలు నిర్వహించి ఆర్థిక సహాయం అందించిన పోలీసులు

**గూడెం కొత్తవీధి, మార్చి 9 ప్రభాతవార్త:** గూడెం కొత్తవీధి మండలం దుప్పులవాడ పంచాయితీ కొమ్ములవాడ గ్రామంలో మావోయిస్టు అగ్రనేత కాకూరి పండన్న అలియాస్ జగన్ తల్లి సీతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. గత 25సం.లుగా కుమారుడు మావోయిస్టు ఉద్యమంలో ఉంటూ కుటుంబానికి దూరమయ్యాడు. కుమారుడు దూరమయ్యాడనే వేదనతో మంచం పట్టిన ఆమెను పోలీసు శాఖ అధికారులు పలుమార్లు గ్రామానికి వెళ్లి సందర్శించి ఆర్థికంగా సహాయపడుతూ ఉండేవారు. కుమారుడు దూరమయ్యాడనే వేదనతో మంచం పట్టిన ఆమె తుది శ్వాస విడిచింది. సీతమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఎస్పీ సతీష్ కుమార్ గూడెంకొత్తవీధి మండలం పోలీసులకు అంత్యక్రియలకు హాజరు కావాలని ఆదేశించారు. గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ వెంటనే సీలేరు సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణకు సంఘటన స్థలానికి చేరుకుని అంత్యక్రియలు నిర్వహించాలని సూచించారు. సంఘటన స్థలానికి చేరుకున్న సీలేరు ఎస్సై రామకృష్ణ గ్రామస్తుల సహాయంతో దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహించి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. మానవత దృక్పథంతో మావోయిస్టు తల్లి అనే భావన లేకుండా పోలీసులు సహాయం అందించడాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# సీతారాం ఏచూరిని కలిసిన ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 9** సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరిని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలో గురువారం కలిశారు. ఆయనను జంతర్ మంతర్ వద్ద దీక్షకు ఆహ్వానించారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ దేశంలో పరిస్థితులు,.మహిళా రిజర్వేషన్ బిల్లు రావాల్సిన ఆవశ్యకతపై చర్చించామన్నారు. ఎస్పీ,ఆర్జేడీ పార్టీలకు ప్రాథ మి కంగా మహిళా రిజర్వేషన్లపై ఎలాంటి అభ్యం తరం లేదని కవిత అన్నారు. మజ్లీస్ పార్టీని కూడా ధర్నాకు ఆహ్వానించామని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్‌లో సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 18 పార్టీలకు చెందిన నేతల ప్రతినిధులు శుక్రవారం జంతర్‌మంతర్ వద్ద దీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. బిల్లు పెట్టి బిజెపి చిత్తశుద్ది నేరవేర్చుకోవాలని, బిజెపి హైదరాబాద్‌లో దీక్ష చేపడుతుందంటే ఢిల్లీలో నా దీక్ష సక్సెస్ అయినట్లే కదా అని పేర్కొన్నారు.

# నేడు మహిళా గోస - బిజెపి భరోసా దీక్ష

## ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు డికె అరుణసహా దీక్ష చేయనున్న మహిళా మోర్చా నేతలు

### కెసిఆర్ పాలనలో మహిళలకు జరుగుతున్న అన్యాయాల ఎండగట్టడమే లక్ష్యం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ పిలుపు

**హైదరాబాద్ మార్చి 9, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ మహిళా గోస- బిజెపి భరోసా పేరుతో మరో దీక్షకు సిద్దమైంది. సిఎం కెసిఆర్ పాలనలో మహిలలకు జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టడంతో పాటు గత తొమ్మిది సంవత్సరాలలో కెసిఆర్ కుటుంబం మహిళలకు చేసిన మోసాలను, ద్రోహాన్ని తెలంగాణ సమాజంతో పాటు యవత్ దేశానికి తెలిసేలా చేయడమే లక్ష్యంగా ఈ దీక్ష చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. గురువారంన గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన మహిళా మోర్చా నేతలతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మహిళా గోస బిజెపి భరోసా దీక్ష చేయాలని నిర్ణయించారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతితో పాటు మహిళా మోర్చా నాయకులంతా ఈ దీక్షలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ 2014 నుండి కెసిఆర్ కుటుంబంమే అధికారంలో ఉందన్నారు. అంతకుముందు యుపిఏ హయాంలో కెసిఆర్ కేంద్ర మంత్రిగా పనిచేశారన్నారు. కానీ ఏ రోజు మహిళా బిల్లుపై నోరు మెదపలేదన్నారు. పార్లమెంటులో మహిళా బిల్లుపైగానీ, మహిళా సమస్యలపైగానీ స్పందించలేదన్నారు. కెసిఆర్ తొలి కేబినెట్‌లో ఒక్క మహిళకు కూడా చోటు కల్పించలేదన్నారు. 2014 పార్లమెంటు ఎన్నికల్లో కెసిఆర్ బిడ్డకు తప్ప ఏ ఒక్క మహిళకు కూడా ఎంపి టికెట్ ఇవ్వలేదన్నారు. 2019లో ఇద్దరికి మాత్రమే అవకాశం ఇచ్చారన్నారు. 119 అసెంబ్లీ నియోజకవర్గాలంటు నలుగురికి మాత్రమే టికెట్లిచ్చారన్నారు. కెసిఆర్ కుటుంబం ఏనాడు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలపై స్పందించలేదన్నారు. మద్యాన్ని ఏరులై పారించారన్నారు. ఊరూరా బెల్టుషాపులను తెరిపిం చారన్నారు. కవిత నిజంగానే మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే మహిళలను మోసం చేస్తున్న తన తండ్రి ఇంటి ముందు దీక్ష చేయాలన్నారు. కెసిఆర్ కుటుంబం తెలంగాణ మహిళలకు చేస్తున్న అన్యాయాలను, మోసాలను ఎండగట్టడమే లక్ష్యంగా చేపట్టిన మహిళా గోస - బిజెపి భరోసా దీక్షకు భారీ ఎత్తున మహిళలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వచ్చే యేడాది నుంచి బిఎస్సీ కంప్యూటర్ సైన్స్ కోర్సు

## కోర్సుల్లో సైబర్ సెక్యూరిటీ సబ్జెక్టుకు అవకాశం

## కామన్ అకడమిక్ క్యాలెండర్ అమలు

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీలో బీఎస్సీలో కంప్యూటర్ సైన్స్ కోర్సును ప్రారంభించనున్నారు. అలాగే డిగ్రీ కోర్సుల్లో సైబర్ సెక్యూరిటీని కూడా ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి తెలంగాణ ఉన్నత విద్యా మండలి గురువారం వీసీలతో జరిపిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దీంతోపాటు ఉన్నత విద్యకు సంబంధించి పలు నిర్ణయాలను వీసీల సమావేశంలో తీసుకున్నట్టు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. రాష్ట్రంలోని 6 సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న వీసీలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, కేయూ వీసీ ప్రొఫెసర్ రమేష్ కుమార్, మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి, శాతవాహన వర్సిటీ వీసీ ప్రొఫెసర్ మల్లేషం, తెలంగాణ వర్సిటీ వీసీ రవీందర్ గుప్తా, పాలమూరు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న బకెట్ సిస్టంను బాగా అమలు చేయాలని నిర్ణయించారు. దీనిపై విద్యార్థులోలన పూర్తిస్థాయిల్లో అవగాహన కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులకు నచ్చిన సబ్జెక్టులను ఎంచుకోవడమే కాకుండా.. వారికి ఉపాధికి అవకాశాలు ఉన్న కోర్సులు.. సబ్జెక్టులను ఎంచుకునే వీలును కల్పించారు. ప్రస్తుతం ఉన్న అనుబంధ గుర్తింపు అంశంపై చర్చించారు. ప్రస్తుతం కోర్సుల వారీగా ఉన్న అనుబంధ గుర్తింపు ప్రక్రియను ఇకపై జనరిక్ అఫ్లియేషన్ సిస్థంగా మార్చనున్నారు. అంటే లైఫ్ సైన్సెస్ పేరుతో కాలేజీలకు అనుబంధ గుర్తింపును ఇస్తారు. అపుడు ఆయా కాలేజీలు లైఫ్ సైన్సెస్‌లో ఉన్న గ్రూపులను వేటిలోనైనా వారు ప్రవేశాలను తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. అప్పుడు ప్రత్యేకంగా కోర్సుల వారీగా గుర్తింపును యూనివర్సిటీ ఇవ్వనుంది. ఇందుకోసం కాలేజీల యాజమాన్యాలు యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ సిస్టం(యుఎంఎస్) ద్వారా అనుబంధ గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇకపై సర్టిఫికెట్లని.. ఇతర పత్రాలు అంటూ యూనివర్సిటీల చుట్టూ తిరగకుండా యుఎంఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది. అలాగే యూనివర్సిటీలన్నీ కూడా ఒకే కామన్ అకడమిక్ క్యాలెండర్‌ను పాటించేలా వచ్చే ఏడాది నుంచి అమలు చేయనున్నారు. రాష్ట్రంలో ఉన్న ఉన్నత విద్యా సంస్థలు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్(న్యాక్) గుర్తింపు పొందేలా ప్రోత్సహించాలని నిర్ణయించారు. న్యాక్ అక్రిడేషన్‌కు వెళ్లాలనుకునే కాలేజీలకు ఉన్నత విద్యా మండలి ప్రత్యేకంగా రూ. లక్ష సాయం చేయనున్నట్టు ప్రకటించారు.

# పిఆర్‌టియు టిఎస్ బలపరచిన అభ్యర్థికే మా మద్దతు

## స్టేట్ సిపిఎస్ ఎంప్లాయీస్ యూనియన్

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్‌తో పాటు టీటీజేఏసీ బలపరచిన గుర్రం చెన్నకేశవరెడ్డికి తమ సంపూర్ణ మద్ధతు తెలియజేస్తున్నట్టు తెలంగాణ స్టేట్ కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్(టీఎస్‌సీపీఎస్‌ఈయూ) ప్రకటించింది. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి గురువారం సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆఫీసుకు వెళ్లి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తామ బలపరిచిన అభ్యర్థి చెన్నకేశవరెడ్డికి మద్ధతు తెలపాలని కోరారు. ఇందుకు అంగీకరించిన సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నేతలు తమ సంపూర్ణ మద్ధతు ఉంటుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి నగేస్ గౌడ్ తెలిపారు. పాత పెన్షన్ వ్యతిరేక శక్తులను అంతం చేయాలనే ఉద్దేశంతో సంఘం ప్రాథమిక సభ్యుల ప్రయోజనాల దృష్ట్యా మరియు పాత పెన్షన్ స్కీమ్(సీపీఎస్) సాధన దృష్ట్యా నియోజకవర్గ, జిల్లా శాఖలతో సంప్రదించి ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్థితప్రజ్ఞ తెలిపారు. మార్చి 13న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అసోసియేషన్ సభ్యులు చెన్నకేశవరెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించేలా కృషి చేస్తామని తెలిపారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వానికి విఆర్ఎస్ తప్పదు

## కేంద్రంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
### కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి


మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి

**ములుగు, మార్చి 9, ప్రభాతవార్త:** కొండపోచమ్మ సాగర్ నిర్వాతుల సమస్యలను తక్షణమే పరి ష్కరించకపోతే భూనిర్వాసితుల వెంట ఇక్కడే ఉండి ప్రభుత్వంపై ఉద్యమం చేస్తానని కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రేణుకాచౌదరి తెలంగాణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం సిద్దిపేట జిల్లా ములుగు మండల పరిధిలోని తునికిబొల్లారంలో కొండపోచమ్మసాగర్ భూనిర్వాసితుల మామిడ్యాల, బహిలంపూర్, తానేదార్‌పల్లి ఆర్అండ్ఆర్ కాలనీని ఆమె సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలు అడిగి తెలుసు కొని నిర్వాసితులకు ఇచ్చిన ఇళ్లను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ కేవలం ఫాంహౌజ్ వాస్తు కోసమే సిఎం కెసిఆర్ కొండపోచమ్మ సాగర్ నిర్మాణం చేసి పచ్చని పంటపొలాలను, నిండు కుటుంబాలను రోడ్డున పడేసి రైతుల పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ పేరుకే ముఖ్యమంత్రి సభలలో సొల్లు కబుర్లు చెప్పడం మానుకోవాలని అన్నారు. నీ సొంత నియోజకవర్గంలో ప్రజలు పడుతున్న కష్టాలను విడియోలు తీసుకొని వెళ్తున్న కేంద్రంలో చూపిస్తా, నీ రాష్ట్రాన్ని నువ్వు చక్కదిద్దుకునే తెలివి లేదు కానీ దేశాన్ని చక్కదిద్దుతానని వెళ్తున్నావ్ కెసిఆర్ ఎప్పుడైతే టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్ పార్టీగా మార్చావో అప్పుడే మీ తండ్రి, కొడుకు, కూతురు, అల్లునికి ప్రజలు విఆర్ఎస్ ఇచ్చేశారు అని ఆమె అన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్‌ను ఫోన్‌చేసి వారంలోగా నిర్వాసితుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రజల పక్షాన ఇక్కడే ఉండి పోరాటం చేస్తానని ఆమె తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జశ్వంత్‌రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంసెట్-2023కి 39,526 మంది దరఖాస్తు
### ఏప్రిల్ 10 వరకు స్వీకరణ

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని ఇంజనీరింగ్ కోర్సులతోపాటు.. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్-2023 దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నెల 3 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ఎంసెట్-2023కి 39,526 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేశారు. అయితే ఇప్పటి వరకు 40,707 మంది ఫీజును చెల్లించినట్టు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ తెలిపారు. గురువారం ఒక్క రోజు 5892 మంది ఫీజు చెల్లించగా.. వారిలో 5642 మంది దరఖాస్తులను అప్‌లోడ్ చేశారు. ఎంసెట్ దరఖాస్తులను ఈ నెల 3 నుంచి ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్న విషయం తెలిసిందే. ఇంజనీరింగ్ పరీక్షలను మే 7 నుంచి 9 వరకు రెండు సెషన్‌లలో నిర్వహంచనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 10, 11 తేదిల్లో నిర్వహించనున్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లను గ్రామీణ వైద్యులుగా గుర్తించాలి
### సిఎం కెసిఆర్‌కు ఎమ్మెల్యే జగ్గారెడ్డి లేఖ

**హైదరాబాద్ మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లను గ్రామీణ వైద్యులుగా గుర్తించి ఐడి కార్డులను ఇవ్వాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈమేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు కమ్యునిటీ పారామెడిక్స్ ట్రైనింగ్ గవర్నమెంట్ హాస్పిటల్స్ ట్రైనింగ్ ఇప్పించారన్నారు. కొన్ని కారణాల వల్ల ఉద్యమం నడుస్తున్న తరుణంలో ఐడి కార్డులు ఇవ్వలేకపోయిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు గుర్తింపు కార్డు, సర్టిఫికెట్ ఇవ్వలేదన్నారు. అయితే టిఎస్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సర్టిఫికెట్ ఇస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం హామి ఇచ్చిందన్నారు. కానీ ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఆర్ఎంసి, పిఎంపిలకు అవసరమైతే మరోసారి ట్రైనింగ్ ఇచ్చి, ఐడికార్డులు, సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. గ్రామాలలో వీరి సేవలు అవసరం అన్నారు. అత్యవసరమైన వారికి తాత్కాలికంగా చికిత్స చేస్తారన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి, ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకుని వచ్చానని, దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. అయితే మరోసారి ప్రభుత్వానికి గుర్తు చేయడానికి తాను లేఖ రాస్తున్నానన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆర్ఎంసి, పిఎంపి డాక్టర్లకు తగిన గుర్తింపు కార్డులు ఇవ్వాలని సిఎం కెసిఆర్‌ను, మంత్రి హరీశ్‌రావును కోరుతున్నానన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హరగోపాల్

## ఛత్తీస్‌గఢ్‌లో డ్రోన్ బాంబుదాడులను తక్షణమే నిలిపివేయాలి
### పౌర హక్కుల సంఘం డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 9, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్ దక్షిణ బస్తర్ ప్రాంతంలో గత మూడేళ్లుగా కొనసాగుతున్న డ్రోన్ బాంబ్ దాడులను నిలిపివేయాలని, 2023లో డ్రోన్‌లతోపాటు యుద్ధ హెలికాప్టర్లతో దాడి చేయడాన్ని జెనివా ఒప్పందం ఉల్లంఘనగానే భావిస్తూ ప్రభుత ్వం యుద్ధ దాడులను అపాలని పౌర హక్కుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ జి.హరగోపాల్, తెలంగాణ పౌర హక్కుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్; ఎన్.నారాయణరావు తదితరులు మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్‌లో ఇప్పటికే వందకు పైగా ఉన్న సెక్యూరిటి క్యాంప్‌లను తక్షణమే ఎత్తివేయాలని, సిలింగేర్ ప్రాంతంలో 500 రోజులకు పైబడి శాంతియుతంగా సిలింగేర్ సెక్యూరిటి క్యాంప్‌లకు వ్యతిరేకంగా ఆదివాసీలు చేస్తున్న ఆందోళనకు పరిష్కారంగా వెంటనే సిలింగేర్ క్యాంప్‌ను కూడా ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. జనవరి 11న ఛత్తీస్‌గఢ్‌లోని ఆదివాసీలపై జరిగిన ఏరియల్ బాంబ్‌పై నిజ నిర్ధారణ నివేదికను వారు విడుదల చేశారు. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న నిర్బంధకాండను తక్షణమే ఆపాలని, ఆదివాసీలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఆదివాసీలతో శాంతి చర్చలు జరగాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల కాళ్ళ కింద ఉన్న ఖనిజ సంపదను దోపిడీ చేసేందుకే ప్రభుత్వాలు ఆదివాసీలపై దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ప్రొఫసెర్ గుంటి రవి, విష్ణు, మాదవకుమారస్వామి, జాబాలి తదితరులు పాల్గొన్నారు.

### కేంద్రం చేతితో ఇడి కీలుబొమ్మయితే..
## మీ సర్కారు చేతిలో పోలీసు శాఖ మాటేమిటి?
### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్ మార్చి 9, ప్రభాతవార్త:** కేంద్రం చేతిలో ఇడి కీలుబొమ్మ అయితే మీ సర్కారు చేతిలో పోలీసు శాఖ కీలుబొమ్మ కాదా? అంటూ వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. దొంగలు ఎవడ్రా అంటే భుజాలు తడుము కుంటున్నట్లు ఉన్న చిన్నదొర ప్రెస్‌మీట్ అన్నారు. ఏ తప్పు చేయకుంటే ఇడి, బోడిలకు భయమెందుకన్నారు. వాస్తవాలు బయటకు చెప్పే మీడియాపై చిన్నదొరకు ఎందుకు అంత అసహనం అన్నారు. సొంత మీడియాను జనం నమ్మడం లేదనా? నీ చెల్లి నిర్దోషి అయితే మొత్తం లిక్కర్ దందాలో ఏం జరిగిందో చెప్పాలన్నారు. మీ సర్కారు పతనం పెండింగ్.. కెసిఆర్‌కు కూడా జైలు ఖాయం అన్నారు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో
## కాంగ్రెస్ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డిని గెలపించండి
### ఉపాధ్యాయ ఓటర్లకు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్ మార్చి 9, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఉపాధ్యాయ ఓటర్లను కోరారు. ఈమేరకు ఉపాధ్యాయ ఓటర్లకు బహిరంగ లేఖ రాసారు. గత తొమ్మిది సంవత్సరాలుగా పాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతునా్రని, జీతాలు, డిఏలు, పెన్షన్ల విషయంలో అన్యాయం జరుగుతుందని, ముఖ్య మంత్రి కలిసే పరిస్థితి లేదన్నారు. ఆత్మగౌరవాన్ని కించ పరిచే విధంగా ఉపాధ్యాయుల పట్ల ప్రవర్తిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, చత్తీస్‌ఘడ్‌లలో పాత పెన్షన్‌న విధానం కొనసాగుతుందన్నారు. ఇక్కడ ఆ దిశగా అడుగులు వేసేందుకు కెసిఆర్ చర్యలు తీసుకోవడం లేదన్నారు. మీరు గెలిపించిన ఎమ్మెల్సీలు కెసిఆర్ వద్ద తమ సొంత పనులకు ప్రాధాన్యత ఇస్తూ ఉపాధ్యాయ సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. హర్షవర్ధన్‌రెడ్డి నిరంతరం ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేస్తున్నారన్నారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణమద్దతు ఇస్తుందన్నారు. 13వ తేదిన జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో హర్షవర్ధన్‌రెడ్డికి ఓటు వేయాలన్నారు. తాను గత నెల 6వ తేది నుంచి పాదయాత్రలో ఉన్నానని, అందుకే నేరుగా కలవలేకపోతున్నారనన్నారు. సమజానికి విజ్ఞత నేర్పే మీరు ఈ సారి విజ్ఞతతో కూడిన తీర్పు ఇస్తారని, హర్షవర్ధన్‌రెడ్డిని గెలిపిస్తారని ఆశిస్తున్నట్లు బహిరంగ లేఖలో పేర్కొన్నారు.

## టిఎస్ కాస్ట్, బాసర ఆర్జీయుకెటి మధ్య అవగాహన ఒప్పందం

### మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో ఎంఒయుపై సంతకం
### పరిశోధన, శాస్త్ర, సాంకేతిక అభివృద్ధికి, నూతన ఆవిష్కరణకు ఉపయోగం



**హైదరాబాద్ మార్చి 9, ప్రభాతవార్త:** విద్యా రంగంలో శాస్త్ర, సాంకేతికతను ఉపయోగించు కోవడం ద్వారా భోధన, పరిశోధన అవకాశాలను మరింత అన్వేషించేందుకు టిఎస్ కాస్ట్- బాసర ఆర్జీయుకేటీ మధ్య అవగాహన ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. గురువారం అరణ్యభవన్‌లో టిఎస్ కాస్ట్(తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ)- బాసర ఆర్జీయూకేటి మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఆర్జీయుకేటి వైఎస్ ఛాన్సలర్ ప్రొ.వెంకటరమణ సమక్షంలో ఒప్పంద పత్రంపై టిఎస్ కాస్ట్ మెంబర్ ఎం.నగేష్, ఆర్జీయూకేటి డైరక్టర్ సతీష్‌కుమార్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వల్ల రెండు సంస్థల ఉమ్మడి ఆసక్తి ఉన్న రంగాలైన పరిశోధన, శాస్త్ర, సాంకేతిక అభివృద్ధికి, నూతన ఆవిష్కరణలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రయోగశాల నుంచి సాంకేతికతలను జోడిస్తూ ఉమ్మడి రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులను నిర్వహించడమే కాకుండా సెమినార్లు, సమావేశాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించేందుకు టిఎస్ కాస్ట్ ద్వారా ఆర్జీయుకేటి, యుజి, పీజీ విద్యార్థులకు మార్గనిర్దేశనం చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. శాస్త్ర, సాంకేతికతను ఉపయోగించుకోవడం, విద్యార్థుల్లో వీటి పట్ల మరింత ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. అవగాహన ఒప్పందంతో పరిశోధన కార్యకలాపాలు మెరుగుపడతాయన్నారు. విద్యార్థులకు, అధ్యాపకులకు నూతన ఆవిష్కరణలకు ఎంతో ఉపయోగపడుతుందని వెల్లడించారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ దిశ్యానిర్దేశనంలో ఐటి శాఖ మంత్రి కెటిఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో బాసర ఆర్జీయుకేటిలో మౌలిక వసతులు ఎంతో మెరుగుపడ్డా యన్నారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు అభ్యసిస్తునా్రన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తుంటటంతో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ పాటు అవుట్ క్యాంపస్‌లో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. ఆర్జీయూకేటి సహకారంతో నిర్మల్ జిల్లాను ఐటి, ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. అదేవిధంగా ఆర్జీయుకేటి వైస్ ఛాన్సలర్ ప్రొ.వి.వెంకటరమణ, డైరక్టర్ సతీష్‌కుమార్ పనితీరు బాగుందన్నారు. అనంతరం విసి వెంకటరమణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ఆవిష్కరణలను ప్రొత్సహించడం, అంకుర సంస్థల ఏర్పాటుకు ఆర్జీయుకేటి కృషి చేస్తుందన్నారు. దీంతో భాగంగానే నిర్మల్ జిల్లాలో ఆర్జీయుకేటికి అనుబంధంగా నిర్మల్ ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేస్తునామన్నారు. నిజామాబాద్‌తో పాటు నిర్మల్ జిల్లాలో కూడా డిజైన్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుకు తమ వంత కృషి చేస్తామన్నారు.

## మెస్‌ఛార్జీలు 50 శాతానికి పెంచండి

- బిసి హాస్టళ్లు, గురుకులాలకు సొంతభవనాలు నిర్మించండి
- మంత్రి గంగుల కమలాకర్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్‌ఛార్జీలను 50శాతానికి పెంచాలని అదనంగా 119 బిసి గురుకుల పాఠశాలలు ప్రారంభించి స్వంతభవనాలు నిర్మించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను కోరారు. ఈమేరకు గురువారం తమ ప్రతినిధి బృందంతో మంత్రినికి కలిసి వివిధ అంశాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. కృష్ణయ్య మాట్లాడుతూ గత ఆరేళ్లుగా ప్రభుత్వం ఎలాంటి మెస్ ఛార్జీలు పెంచలేదని అయితే నిత్యావసర ధరలు మాత్రం అప్పటికి ఇప్పుడు నాలు గింతల రెట్లు పెరిగాయన్నారు. 2017లో కిలో కందిపప్పు 60 ఉంటే నేడు 160 రూపాయలకు పెరిగిందని ..అలాగే కిలో మంచినూనె అప్పుడు 55ఉంటే ఇప్పుడు 180వరకు పలుకుతుంద న్నారు. గ్యాస్‌ధర 400ఉంటే ఇప్పుడు 1200లకు పెరిగిందన్నారు. ఇలా నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడం వల్ల మంత్రి వర్గ ఉపసంఘం చేసిన 25శాతం సరిపోదన్నారు. సిఎం కెసిఆర్‌తో మాట్లాడి మెస్‌ఛార్జీలను 50శాతానికి పెంచేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరినట్లు పేర్కొన్నారు. అలాగే కాలేజీ కోర్సులు చదివే విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయాలని అలాగే బిసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు వెంటనే మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, రాజ్‌కుమార్, వేముల రామ కృష్ణ, వెంకట్ యాదవ్, నందగోపాల్, నిఖిల్, నిమ్మల వీరన్న ఉన్నారు.


మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## కలుషిత ఆహారంతో విద్యార్థినులకు అస్వస్థత

**మహబూబాబాద్, మార్చి 9, ప్రభాత వార్త:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో గురువారం కలుషిత ఆహారాన్ని తినడం వల్ల 20మంది విద్యార్థినులు తీవ్రఅస్వస్థతకు లోనయ్యారు. విషయాన్ని బయటకు పొక్కకుండా యాజమాన్యం రెండు కార్లలో స్థానిక ఏరియా ఆసుపత్రికి తీసుకొచ్చి చికిత్స అందించారు. మహబూబాబాద్ ఎంపి మాలోతు కవిత ఏరియా ఆసుపత్రికి చేరుకొని విద్యార్థులను పరామర్శించి వైద్యులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారించి బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు ఆసుపత్రికి చేరుకొని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి వారికి ధైర్యాన్ని అందించారు. కలుషిత నీరు లేదా ఆహారాన్ని తీసుకోవడం వల్లే ఇలా జరిగి ఉండొచ్చని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూస్తామన్నారు. ఏది ఏమైనా విద్యార్థులు ఆసుపత్రిపాలు కావడం బాధాకరం అని, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నాయకులు ఎండి ఫరీద్, గద్దె రవి, నాయిని రంజిత్, సుదగాని మురళి, గుండా రాజశేఖర్, గూదె వీరన్న, మంగళంపల్లి రాజ్‌కుమార్, మందుల రఘు, శరత్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు వెంట జెర్రిపోతుల వెంకన్న, కన్నా, అశోక్ తదితరులు ఉన్నారు.


విద్యార్థులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## 15 నుంచి పిఇసెట్-2023 దరఖాస్తుల స్వీకరణ
### 13న నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(పీఈసెట్)-2023కి సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 15 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈ నెల 13న జారీ చేయనున్నట్టు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. పీఈసెట్-2023 షెడ్యూల్‌ను గురువారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, శాతవాహన వర్సిటీ వీసీ మల్లేషం, మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి, పాలమూరు యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్, పీఈసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. పీఈసెట్-2023 నోటిఫికేషన్‌ను ఈ నెల 13న జారీ చేయనున్నారు. 15 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. అపరాధ రుసుం లేకుండా మే 6 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుం రూ. 500తో మే 15 వరకు, రూ. 2000తో మే 20 వరకు, రూ. 5000 అపరాధ రుసుంతో మే 25 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఎస్సీ, ఎస్టీలకు రూ. 500 ఫీజుగా నిర్ణయించగా.. ఇతరులకు రూ. 900 ఫీజును నిర్ణయించారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను మే 26 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జూన్ 1 నుంచి 10 వరకు ఫిజికల్ పరీక్షలను నిర్వహించనున్నట్టు తెలిపారు. జూన్ 3వ వారంలో ఫలితాలను వెల్లడించనున్నట్టు కన్వీనర్ రాజేష్ కుమార్ తెలిపారు.


సదస్సులో రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, అరవింద్‌కుమార్, పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధన సంస్థ డైరెక్టర్ జనరల్ వాణి ప్రసాద్ పాల్గొన్న దృశ్యం

## సుస్థిర మనుగడ కోసం పర్యావరణ స్పృహ అవసరం
### ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్

**హైదరాబాద్ (చార్మినార్), మార్చి 9, ప్రభాతవార్త :** ప్రస్తుత పరిస్థితుల్లో భావితరాల సుస్థిర మనుగడ కోసం సమాజంలోని ప్రతీ మనిషికి పర్యావరణ స్పృహ ఎంతో అవసరమని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాలలో గురువారం తెలుగు సాహిత్యం-పర్యావరణ చైతన్యం అన్న అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచటానికి ముఖ్యమంత్రి కేసిఆర్ 2015లో హరితహారం కార్యక్రమాన్ని సంకల్పించారని తెలిపారు. 230 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యాన్ని ఏడేళ్లలో సాధించి నేడు దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఆయన తెలియజేశారు. విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ ప్రపంచ దేశాల సరసన నిలబడిన ఎకైక నగరంగా ఐక్యరాజ్యసమితికి చెందిన ఎఫ్ఏఓ నుంచి గుర్తింపు పొందిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ సిటీ కళాశాల ఆజం హాల్, గ్రంథాలయాన్ని త్వరలోనే పునరుద్ధరించి, వారసత్వ వైభవాన్ని సంతరించటానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. గౌరవ అతిధిగా పాల్గొన్న పర్యావరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధన సంస్థ డైరెక్టర్ జనరల్ వాణి ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి మనిషి అవసరాలు తీర్చటానికి మాత్రమేనని, అత్యాశ, పేరాశలు కోసం కాదని తెలిపారు. డాక్టర్.మామిడి హరికృష్ణ ప్రపంచ జీవావరణ సాహిత్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ పర్యావరణ సాహితీవేత్త డా.నాగసూరి వేణుగోపాల్, సిటీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఐజాజ్, సదస్సు సంచాలకులు డా.కోయి కోటీశ్వరరావు, డా.జె.నీరజ, ప్రజాకవులు సుద్దాల అశోక్ తేజ, జయరాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత సమస్య తెలంగాణ సమస్యగా చిత్రీకరిస్తున్నారు
### తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

**హైదరాబాద్ మార్చి 9, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కవిత అరెస్టును తెలంగాణ సమస్యగా చిత్రీకరిస్తున్నారని, ఆమె అరెస్టు తెలంగాణ ప్రజల సమస్య కాదని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. గురువారం కవిత అరెస్టు సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల మీద కోదండరాం మాట్లాడారు. తెలంగాణ ప్రజలు నిరుద్యోగం, అధిక ధరలతో సతమతం అవుతునా్రన్నారు. కవిత అంశం తెలంగాణాకు ముడపెట్టడం అధికార మదం అని, అహంకారం అన్నారు. సారాయి వ్యాపారాన్ని విస్తరించేందుకు పాలుపడిన కవిత, మహిళా బిల్లుపై జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తాననడం సిగ్గుచేటు అన్నారు. సారాయి వ్యాపారంలో కవితకు ఏమీ పని అన్నారు. కవిత, ఆదానీ విషయంలో తెలంగాణ జన సమితి ఒకే విధానంతో ఉందన్నారు. సొంత వ్యాపారుల కోసం అధికారాన్ని ఎట్లా దుర్వినియోగం చేస్తారన్నారు. కవితను పార్టీ నుంచి కెసిఆర్ ఎందుకు సస్పెండ్ చేయడం లేదన్నారు. మిలియన్ మార్చ్ స్ఫూర్తితో తెలంగాణ బచావో సదస్సును శుక్రవారం నిర్వహిస్తున్నా మన్నారు. తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు ఈ సదస్సుకు రావలన్నారు. రాష్ట్ర పరిస్థితులపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామన్నారు.

## హాల్‌టికెట్లను బోర్డు వెబ్‌సైట్‌లో పెట్టాలి
### ఇంటర్ బోర్డు అధికారులకు బిసి సంఘాల విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** కాలేజీలతో సంబంధం లేకుండా ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్లను ఇంటర్ బోర్డ్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని బీసీ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈ నెల 15 నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు జూనియర్ కాలేజీలతో సంబంధం లేకుండా విద్యార్థులకు హాల్ టికెట్లను బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని బీసీ విద్యార్థి సంఘం కేంద్ర అధ్యక్షులు తాటికొండ విక్రం, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ యాదవ్, బీసీ యువజన ఢంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం నాయకులు గురువారం ఇంటర్ బోర్డు సీఈవోకి వినతిపత్రం సమర్పించినట్టు తెలిపారు. ఫీజులు చెల్లించడం లేదనే సాకు చూపించి కార్పొరేట్ కాలేజీలు విద్యార్థులకు హాల్ టికెట్లను ఇవ్వడం లేదని విక్రం మండిపడ్డారు. ఫీజులు చెల్లించిన వారికి కాలేజీలు హాల్ టికెట్లను ఇస్తూ.. ఫీజు చెల్లించని వారికి నిరాకరిస్తున్నారని.. దాంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్వయంగా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షలకు హాజరయ్యే విధంగా అవకాశం కల్పించాలని వారు ఇంటర్ బోర్డును డిమాండ్ చేశారు. ఇంటర్ బోర్డు అధికారులు తక్షణమే స్పందించకపోతే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉంటుందని.. కాబట్టి హాల్ టికెట్లను ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించిన సీఈవో జయప్రద బాయి శుక్రవారం నుంచి హాల్ టికెట్లను విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకునేలాగా ఏర్పాటు చేస్తామని చెప్పారని బీసీ సంఘాల నాయకులు తెలిపారు.



అహ్మదాబాద్ స్టేడియంలో క్రీడావస్తువులను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్



భారతజట్టు క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తున్న ప్రధాని మోడీ

# తొలిరోజు ఆసీస్‌దే హవా



## నాలుగు వికెట్ల నష్టానికి 255 పరుగులు

### భారత్ బౌలర్లను పరుగులు పెట్టించిన ఆసీస్ బ్యాటర్లు

**అహ్మదాబాద్:** భారత్, ఆస్ట్రేలియాల మధ్య అహ్మదాబాద్ వేదికగా గురువారం ప్రారంభించిన నాలుగో టెస్టులో మొదటిరోజు ఆట ముగిసింది. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేస్తున్న ఆస్ట్రేలియా జట్టు ఆటముగిసేసమయానికి తొలి ఇన్నింగ్స్‌లో నాలుగువికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. క్రీజులు ఉస్మాన్ ఖవాజా 251 బంతుల్లో 15 ఫోర్లతో 104 పరుగులుచేసి సెంచరీ నమోదుచేసాడు. అలాగే కామెరూన్‌గ్రీన్ 49 పరుగులుచేసాడు. 64 బంతుల్లో ఎనిమిది ఫోర్లుకూడా సాధించాడు. భారత బౌలర్లలో ఈరోజు మహ్మద్‌షమీ రెండు వికెట్లు తీయగా అశ్విన్ జడేజా చెరో వికెట్‌తీసారు. తొలిమూడు టెస్టుల్నీ స్పిన్‌కి అనుకూలించే ట్రాక్స్‌పై ఆడించిన భారత క్రికెట్ నియంత్రణ మండలి నాలుగోటెస్టును మాత్రం బ్యాటింగ్‌కి అనుకూలించే పిచ్‌పై ఆడిస్తోంది. దాంతో తొలిరోజు వికెట్లు తీసేందుకు భారత బౌలర్లు శ్రమించాల్సి వచ్చింది. స్పిన్నర్లకి పిచ్‌నుంచి ఏమాత్రం సహకారం రాలేదు. దాంతో ఓపెనర్ ట్రావిస్ హెడ్ 32 పరుగులుచేసాడు. 44 బంతుల్లోనే ఏడు ఫోర్లుచేసి బ్యాట్ ఝుళిపించాడు. మార్నస్ లబుషేన్ 20బంతుల్లో మూడు మాత్రమే పరుగులుచేసి విఫలం అయ్యాడు. ఇక కెప్టెన్ స్టీవ్‌స్మిత్ 125 బంతుల్లో మూడుఫోర్లతో 38 పరుగులుచేసి చాలా సేపు క్రీజులో ఉన్నా మెరుగైన స్కోరు అందించలేకపోయాడు. పీడర్ హ్యాండ్స్‌కబ్ 27 బంతుల్లో మూడు ఫోర్లతో 17 పరుగులుచేసి దూకుడుగా ఆడే ప్రయత్నంలో వికెట్ కోల్పోయాడు. ఈ నాలుగు వికెట్లుకూడా భారత్‌కి అంత సులువుగా ఏమీరాలేదు. ఒకానోక దశలో 40 ఓవర్లపాటు భారత్ కనీసం ఒక్క వికెట్‌కూడా తీయలేకపోయింది. ఇపుడు క్రీజులో ఉన్న ఖవాజా కామెరూన్‌గ్రీన్‌జోడి కూడా ఐదో వికెట్‌కి అజేయంగా 116 బంతుల్లో 85 పరుగులు భాగస్వామ్యంతో కొనసాగుతోంది. ఈ జంట చివరి సెషన్‌లో 20 ఓవర్లపాటు వికెట్ ఇవ్వకుండా భారత్ బౌలర్లని ఎదుర్కొంది. తొలిమూడు టెస్టు మ్యాచ్‌లు రెండున్న రోజుల్లోనే ముగియగా ఇండోర్ పిచ్‌కి ఐసిసి పూర్‌రేటింగ్ ఇచ్చి మూడు డీమెరిట్ పాయింట్లు కేటాయించింది. దాంతో నాలుగోటెస్టు నాలుగైదురోజులు జరిగేలా పిచ్‌ని రూపొందించినట్లు తెలుస్తోంది.



## ఇంగ్లండ్‌జట్టుకు తొలి టి20లో బంగ్లా షాక్

### ఆరువికెట్ల తేడాతో తొలి మ్యాచ్‌లో విజయం

**ఛట్టోగ్రామ్:** టి20 క్రికెట్ ఛాంపియన్ ఇంగ్లండ్ జట్టుకు బంగ్లాదేశ్ గట్టిషాక్ ఇచ్చింది. గురువారం జరిగిన తొలిటి20 మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఆరువికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. 51 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడిన నజ్ముల్ హోసేన్‌షాంటోకు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ విజయంతో బంగ్లాదేశ్‌మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో 1:0తో ఆధిక్యంలోనిలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 156 పరుగులుచేసింది. కెప్టెన్ జోస్ బట్లర్ 42 బంతుల్లో 64 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు, నాలుగు సిక్సులు కూడా ఆడాడు. ఫిలిప్ సాల్ట్ 35 బంతుల్లో 39 పరుగులుచేసాడు. కాగా జట్టుబలోని మిగిలిన బ్యాటర్లు అంతగా రాణించలేదు. బంగ్లా బౌలర్లలో హసన్ మహ్మద్ రెండు వికెట్లు, షకీబ్, నసూమ్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్‌లు తలా ఒక వికెట్‌తీసారు. తర్వాత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 18 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించింది. నజ్ముల్ హోసెన్ షాంటో 30 బంతుల్లో 51 పరుగులుచేసాడు. అర్ధసెంచరీ బోణీచేస్తే తౌహిద్ హృదోయ్ 24 పరుగులుచేసాడు. ఇరుజట్లమధ్య రెండో టి20 మ్యాచ్ 12వ తేదీ ఆదివారం ఢాకాలో జరుగుతుంది.



## ఇషాన్‌ను కొట్టబోయిన రోహిత్!

**అహ్మదాబాద్:** టీమిండియా కెప్టెన్ ఆసీస్‌తో జరిగిన నాలుగో టెస్టులో కొంత సహనం కోల్పోయాడు. నాలుగో టెస్టులో భారత్ బౌలర్లు ఎక్కువ వికెట్లు తీయలేకపోయారు. దాంతో తీవ్ర అసహనంలో ఉన్న రోహిత్ శర్మ మ్యాచ్‌లో వాటర్‌బాయ్‌గా పనిచేస్తున్న యంగ్ వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్‌ని కోపంతో కొట్టబోయాడు. కానీ వేగంగా స్పందించిన ఇషాన్ దెబ్బనుంచి తప్పించుకున్నాడు. ఇంతకీ ఆతడు చేసిన తప్పిదం ఏంటంటే వాటర్‌బాటిల్‌ని చేజార్చడం. మ్యాచ్ ఇన్నింగ్స్ 60వ ఓవర్ ముగిసిన తర్వాత ఇషాన్‌కిషన్ ప్లేయర్లకోసం వాటర్ బాటిల్స్‌ని మైదానంలోకి తెచ్చాడు. ఈ క్రమంలో ఒక బాటిల్‌ని తీసుకున్న రోహిత్ నీళ్లు తాగుతుండగా మరో బాటిల్‌ని స్లిప్‌లోని ఫీల్డర్లకి తీసుకెళ్లి ఇషాన్ ఇచ్చాడు. ఆ వెంటనే స్లిప్‌లోని ఫీల్డర్లనుంచి బాటిల్‌ను కలెక్ట్ చేసుకున్న ఇషాన్ వేగంగా పరుగుత్తుతూ రోహిత్‌ను సమీపించాడు. అది గమనించిన రోహిత్ వాటర్ తాగేసి టర్న్ తీసుకుంటూనే ఇషాన్‌కి బాటిల్ ఇవ్వబోయాడు. కానీ ఇషాన్‌మాత్రం వేగంలో ఆ బాటిల్‌ను పట్టుకోలేకపోయాడు. దాంతో బాటిల్ కిందపడిపోగా మళ్లీ వెనక్కివచ్చిన ఇషాన్ అందుకోబోతే రోహిత్ ఆతడిని కొట్టేందకు చేయి ఎత్తాడు. అదిగమనించిన ఇషాన్ వేగంగా తప్పించుకుని అక్కడినుంచి పరుగెత్తాడు. గతంలోకూడా యంగ్‌పేసర్ అర్షదీప్‌సింగ్ పట్ల దురుసగా ప్రవర్తించాడు. సీనియర్లు దినేశ్‌కార్తీక్, భువనేశ్వర్‌కుమార్‌తోనూ రూడ్‌గా వ్యవహరించడాన్న విమర్శలున్నాయి. నాలుగు టెస్టుల సిరీస్‌కి ఇషాన్‌కిషన్ వికెట్‌కీపర్‌గా ఎంపికయ్యాడు. కానీ నాలుగు మ్యాచ్‌ల్లోను తెలుగు క్రికెటర్ కెఎస్‌భరత్‌కి కీపర్‌గా రోహిత్ ఛాన్స్ ఇచ్చాడు. దాంతో ఇషాన్ రిజర్వు బెంచ్‌కే పరిమితంఅయ్యాడు.

## క్రీజులో చాక్లెట్ తింటూ కోహ్లీ రిలాక్స్



**అహ్మదాబాద్:** భారత్‌మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ ఎనర్జీకోసం ప్రొటీన్‌బార్ చాక్లెట్ తినడం అందరినీ ఆశ్చర్యపరిచింది. నాలుగోటెస్టులో టాస్‌గెలిచిన ఆస్ట్రేలియా బ్యాటింగ్ చేస్తోంది. సికండ్ స్లిప్‌లో ఫీల్డింగ్‌చేస్తూ కనిపించిన విరాట్‌కోహ్లీ ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్‌మార్కస్ లబుషేన్ స్ట్రైక్‌తీసుకుంటున్న సమయంలో నింపాదిగా చాక్లెట్ తింటూ కనిపించాడు. ఈ విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. కోహ్లీ తన కెప్టెన్సీలో మైదానంలో చాలా ఏకాగ్రతతో ఉంటాడు. కానీ కెప్టెన్సీనుంచి తొలిగిన తర్వాతగ్రౌండ్‌లో చాలారిలాక్స్‌గా కనిపిస్తున్నాడు. గతవారం ఇండోర్ వేదికగా ముగిసిన మూడో టెస్టులో ఆసీస్ వికెట్లు పడకపో వడంతో భారత్ ఆటగాళ్లు తీవ్ర నిరాశలో ఉన్నపుడు విరాట్‌కోహ్లీ హుషారుగా స్లిప్‌లో డాన్స్‌చేస్తూ కనిపించాడు. ఈరోజు చాక్లెట్ తింటూ కనిపించాడు. విరాట్‌పక్కనే ఫీల్డింగ్‌చేస్తున్న శ్రేయాస్ అయ్యర్ తనకు సగం ఇవ్వాలనికోరాడు. దాంతో బౌలర్ మహ్మద్‌షమీ ఒక బంతిని విసిరి నెక్స్ట్‌బంతిని విసి రేందుకు రనప్‌కోసం వెళుతున్న సమయంలో ఆచాక్లెట్‌ని తన ప్యాకెట్‌నుంచి బయటికి తీసిన కోహ్లీ శ్రేయాస్ అయ్యర్‌కి విసిరాడు. స్లిప్‌లో రెప్పపాటులో దూసుకొచ్చే బంతుల్ని క్యాచ్‌గా పట్టుకోవాలంటే ఫీల్డింగ్ ప్లేయర్లు ఏకాగ్రతతోఉండాలి. అలాంటిది రిలాక్స్‌డ్‌గా కనిపించడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

# వాణిజ్యం

## గడువు ముందే అప్పులు చెల్లిస్తున్న అదానీ

**ముంబై, మార్చి 9:** భారత కుబేరుడు గౌతమ్ అదానీ ప్రకటించినట్లుగానే తన వ్యాపార కార్యకలాపాలను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారు. తనపై నమ్మకం పెట్టుకున్న ఇన్వెస్టర్ల కోసం, వారిలో భయాలను తొలగించి నమ్మకాన్ని నింపేందుకు చర్యలు చేపట్టారు. అదానీ గ్రూప్ గురువారం చెల్లించాల్సిన రూ.4వేల కోట్ల బ్రిడ్జ్ లోన్‌ను తిగి చెల్లించింది. ఈ విషయంపై అవగాహన ఉన్న వ్యక్తులు వెల్లడించినదాని ప్రకారం అదానీ గ్రూప్ తన వ్యాపారాల ఆర్థిక ఆరోగ్యంపై విశ్వాసాన్ని తిరిగి పునరుద్ధరించేందుకు కృషి చేస్తోంది. ఇటీవలి కాలంలో రుణాలను వేగంగా చెల్లించడం ద్వారా ఇన్వెస్టర్లకు భరోసాను కల్పిస్తోంది. హిండెన్ బర్గ్ నివేదికను అనుసరించి కొన్ని బ్యాంకులు రుణాన్ని రీఫైనాన్స్ చేయడంలో వెనుకంజ వేసినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదిక వెల్లడించిన విషయం విదితమే. అయితే బిలియనీర్ గౌతమ్ అదానీ నేతృత్వంలోని సామ్రాజ్యం దాదాపు రూ.16



వేల కోట్ల షేర్ బ్యాక్డ్ లోన్‌లను గడువు కంటే ముందుగా చెల్లించింది. దీనికితోడు సకాలంలో బాండ్ రీపేమెంట్స్ కూడా చేసింది. ఈ తరుణంలో జీక్యూజీ పార్టనర్స్‌కు చెందిన స్టార్ ఇన్వెస్టర్ రాజీవ్ జైన్ వివిధ అదానీ గ్రూప్ కంపెనీల్లో మొత్తంగా రూ.15వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించారు. ఈ పెట్టుబడితో మార్కెట్లో స్టాక్స్ కుదుటపడ్డాయి. ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని నింపటంలో గౌతమ్ అదానీ విజయవంతం అయినట్లు కనిపిస్తోంది. దీంతో కంపెనీల మార్కెట్ విలువ కూడా తిరిగి పుంజుకుంటున్నాయి. గ్లోబల్ బ్యాంకులు అదానీకి గత సంవత్సరం హోల్సిమ్ లిమిటెడ్ సిమెంట్ ఆస్తుల కొనుగోలు కోసం రూ.36వేల కోట్లు అప్పుగా ఇచ్చింది.

## వన్నె తగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, మార్చి 9:** బులియన్ ఇటీవల భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. తాజాగా బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. గురువారం ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం, దేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.650 మేర తగ్గి, రూ.51వేలకు చేరింది. 24 క్యారెట్ల బంగారం ధరలు రూ.720 మేర తగ్గి రూ.55,630కి చేరింది. మార్కెట్లో కిలో వెండి ధర 65,550 రూపాయలుగా కొనసాగుతోంది. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51,150, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,780గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51,000, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,630గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,620గా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,320 గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51,000, 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.55,630గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51,050, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,680గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51వేలుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.56,320గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,630 గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51వేలుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,630గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51వేలుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.55,630గా ఉంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.65,550లుగా ఉండగా, ముంబైలో కిలో వెండి ధర రూ.65,550గా, చెన్నైలో కిలోవెండి ధర రూ.67,500లుగా, బెంగళూరులో రూ.67,500లుగా, కేరళలో రూ.67,500 లుగా, కోల్‌కతాలో 65,550గా, హైదరాబాద్‌లో కిలో వెండి ధర 67,500 రూపాయలుగా, విజయవాడలో రూ.67,500లుగా, విశాఖపట్నంలో రూ.67,500లుగా ఉంది.



## రాత్రికిరాత్రే చైనా బిలియనీర్లు అదృశ్యం

**చైనా, మార్చి 9:** ఇటీవలి కాలంలో చైనా బిలియనీర్లు అకస్మాత్తుగా కనుమరుగవుతున్నారు. జీ జిన్ పింగ్ చైనా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత రాత్రికి రాత్రే వ్యాపారవేత్తలు కనిపించకుండపోవడం సర్వసాధారణమైంది. చైనా ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రశ్నించే వారు పత్తా లేకుండా పోతున్నారు. వీరిలో చాలామంది జైలుకు వెళ్లడం లేదా దేశంనుంచి బహిష్కరణకు గురవుతున్నట్లు తెలుస్తోంది. అలా చైనాలో వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, జర్నలిస్టులు లక్షల సంఖ్యలోకనుమగురయ్యారు. ఇ-కామర్స్ వ్యాపారంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. అలీబాబా వ్యవస్థాపకుడు జాక్ మా. 2018



లో చైనాపాలకులు ఆగ్రహానికి గురైనప్పటి నుంచి జాక్ మా పెద్దగా కనిపించడంలేదు. దీనికి ముందు కూడా హఠాత్తుగా కనిపించకుండా పోయిన వారి లిస్ట్ చాలా పెద్దదే. అయితే ఇప్పుడు తాజాగా బడా ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ అదృశ్యం కలవరాన్ని కలిగిస్తోంది. 52యేళ్ల బావో ఫ్యాన్ చైనాలోని అతిపెద్ద పెట్టుబడి బ్యాంకర్లలో ఒకరు. 52యేళ్ల బావో రైన్సా హాంకాంగ్ కంపెనీకి యజమాని. ఆయన గత కొన్ని రోజులుగా కనిపించకపోవడంతో ఆ విషయాన్ని సంస్థ స్టాక్ ఎక్ఛేంజ్‌కు తెలియచేసింది. అనేక ప్రయత్నాల తర్వాత కూడా ఆయనను చేరుకోలేకపోయామంటూ వెల్లడించింది. అయితే ఈవార్తల నేపథ్యంలో కంపెనీ షేర్లు దాదాపు 50శాతం వరకు కుప్పకూలాయి. అవినీతి నిరోధక విచారణ జరుగుతున్న నేపథ్యంలో బావో కనిపించకుండాపోవడం చర్చనీయాంశంగా మారింది. చైనా ప్రభుత్వాన్ని విమర్శించే వారెవరైనా అదృశ్యమవుతారు. గత సంఘటనలను పరిశీలిస్తే, రెన్ జికియాంగ్ చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను విమర్శించారు. కొన్ని రోజుల తర్వాత రన్ అదృశ్యమయ్యాడు. ఆ తర్వాత అతనికి 18 యేళ్ల జైలు శిక్ష పడింది. 2015లో గ్రూప్ ఫోసన్ ఇంటర్నేషనల్ చైర్మన్ గువో గ్వాంగ్‌చాంగ్ కూడా అదృశ్యమయ్యారు. అతన్ని చైనా వారెన్ బఫెట్ అని పిలిచేవారు. అలాగే జాక్ మా చైనా ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించడంతో అతను కూడా అదృశ్యమయ్యాడు.

## భారత్‌లో అమ్మకాలపై ఆపిల్ ఫోకస్

**వాషింగ్టన్, మార్చి 9:** భారత దేశంలో తమ ఉనికిని నిరంతరం విస్తరించుకోవడంలో భాగంగా ఆపిల్ కంపెనీ తమ నాయకత్వ నిర్మాణాన్ని పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు తెలిపింది. కేవలం మార్కెట్ కోసం మాత్రమే కాకుండా దేశంలో తమ ఉత్పత్తులను తయారు చేయడానికి, అభివృద్ధి చేయడానికి కంపెనీ తగిన సన్నాహాలు సిద్ధం చేసుకుంటోంది. బ్లూమ్‌బెర్గ్ నివేదికల ప్రకారం, మాజీ ఉపాధ్యక్షుడు హ్యూగ్స్ అస్సేమాన్ పదవీ విరమణ తర్వాత ఇండియా, యూరప్, ఆఫ్రికా వంటి దేశాలలో ఈ మార్పు వచ్చింది. అస్సేమాన్‌స్థానంలో భారత అధినేత ఆశిష్ చౌదరి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆశిష్ చౌదరి ఆపిల్ ఉత్పత్తుల విక్రయాల అధిపతి మైఖేల్ ఫెంగర్‌కు రిపోర్ట్ చేస్తారు. వాస్తవానికి ప్రపంచ వ్యాప్తంగా ఆపిల్ విక్రయాలకు బాధ్యత వహించే ఇద్దరు వ్యక్తులలో మైఖేల్ ఫెంగర్ ఒకరు. అయితే ఈయన డౌగ్ బెక్‌తో కలిసి నేరుగా టిమ్ కుక్‌కి రిపోర్ట్ చేస్తాడు. ప్రపంచ దేశాల్లో ఆపిల్‌కు భారత్ ముఖ్యమైన మార్కెట్. కంపెనీ ఇండియా నుంచి ప్రతి సంవత్సరం మంచి ఆదాయాన్ని గడిస్తోంది. ఆపిల్ కంపెనీ మరిన్ని అమ్మకాలను పొందడానికి ఈ సంవత్సరం చివరి నాటికి మొదటి రిటైల్ అవుట్‌లెట్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది. భారతపర్యటన సందర్భంగా టిమ్‌కుక్ దేశం ప్రాధాన్యతను గురించి ప్రస్తావించారు. ఆపిల్ కంపెనీకి ఫాక్స్‌కాన్, పెగాట్రాన్, విస్ట్రాన్ వంటి మూడు ముఖ్యమైన సరఫరాదారులు ఉన్నారు.



## పాక్‌కు హోండా గుడ్‌బై

**న్యూఢిల్లీ, మార్చి 9:** తీవ్ర ఆర్థిక, ఆహార సంక్షోభంతో అల్లాడుతున్న పాకిస్థాన్‌కు మరోషాక్ తగిలింది. సరఫరాగొలుసులో తీవ్ర అంతరాయం ఏర్పడిందని పేర్కొంటూ మరో కార్ల తయారీ సంస్థ హోండా తన ప్లాంట్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ప్రముఖ కంపెనీలు పాక్‌కు గుడ్‌బై చెబుతుండగా, ఈ జాబితాలో తాజాగా ఆటోమొబైల్ దిగ్గజం హోండా కూడా చేరింది. ప్రస్తుతం పాక్‌లోని హోండా అట్లాస్ కార్స్ పేరుతో కార్లను అసెంబుల్ చేస్తోంది. దేశంలోని ప్రస్తుత ఆర్థిక పరిస్థితులే మూసి వేతకు కారణమని ప్రకటించింది. పాక్ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఉత్పత్తిని కొనసాగించలేని కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అక్కడి స్టాక్ ఎక్ఛేంజ్‌కు అందించిన సమాచారంలో కంపెనీ తెలిపింది. ప్రభుత్వం పూర్తి నాక్-డౌన్ కిట్ల దిగుమతి కోసం లెటర్ ఆఫ్ క్రెడిట్ నిషేధం, ముడిసరుకు, విదేశీ చెల్లింపుల స్తంభన లాంటి చర్యలతో సరఫరాగొలుసు తీవ్రంగా దెబ్బతిందని కంపెనీ తెలిపింది. కాగా అధిక ద్రవ్యోల్బణం, పాక్ కరెన్సీ క్షీణత, దిగుమతులపై ఎక్కువగా ఆధార పడిన పాకిస్థాన్ ఆటో పరిశ్రమ సంక్షోభంలో చిక్కుకుందన్న సంగతి తెలిసిందే. వాణిజ్య లోటును నియంత్రించేందుకు సంకీర్ణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిగుమతుల ఆంక్షలతో ఆటో పరిశ్రమ కూడా దెబ్బతిన్నదని వ్యాఖ్యానించింది. ఉత్పత్తి కార్యకలాపాలు దెబ్బతినడమే కాకుండా కంపెనీలు తమ సికెడి మోడళ్ల ధరలను కూడా పెంచాయి. ఇది ఇప్పటికే ప్రజల కొనుగోలు శక్తిని ప్రభావితం చేసిందని పేర్కొంది. ఇప్పటికే పాక్‌లోని టయోటా-బ్రాండ్ ఆటోమొబైల్స్‌కు చెందిన సుజుకీ మోటార్ కంపెనీ (పిఎస్‌ఎంసి) ఇండస్‌మోటార్స్ కంపెనీ (ఐఎంసి)అసెంబ్లర్లు తమ ఉత్పత్తి ప్లాంట్లను పూర్తిగా మూసివేస్తున్నట్లు ప్రకటించాయి.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, మార్చి 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. వడ్డీరేట్ల పెంపుపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ చీఫ్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ మార్కెట్లను ప్రభావితం చేశాయి. దీంతో అమెరికా సహా ఇతర కేంద్ర బ్యాంకులు మరోసారి వడ్డీరేట్లు పెంచుతాయన్న అంచనాల నేపథ్యంలో మార్కెట్లు నష్టాల్లో ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 60,467 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమై చివరికి 541.81 పాయింట్ల నష్టంతో 59,806.28 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 164.80 పాయింట్లు క్షీణించి 17,589.60 పాయింట్ల వద్ద నిలిచింది. టాటాస్టీల్, ఎల్‌అండ్‌టి, భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మినహా అన్ని షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఎఫ్‌ఎంసిజి, రియాల్టీ, ఆటో, ఐటి షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తగా మెటల్, పవర్ షేర్లలో కొనుగోళ్లు జరిగాయి.

## మెర్సిడెస్ బెంజ్ ధరలు పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 9:** ప్రముఖ లగ్జరీకార్ల తయారీ సంస్థ మెర్సిడెస్ బెంజ్ ఇండియా తన కార్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. వివిధ మోడళ్లపై రూ.2 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు పెరుగుదల ఉంటుందని, పెంచిన ధరలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని కంపెనీ వెల్లడించింది. పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులతో పాటు విదేశీ మారకం ఖరీదైన పరిణామాలను దృష్టిలో పెంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దాంతో మూడు నెలల వ్యవధిలో మెర్సిడెస్ బెంజ్ తన వాహనాలధరలను పెంచడం ఇది రెండోసారి. కంపెనీ అధికారిక వివరాల ప్రకారం, కంపెనీ మోడళ్ల ఎక్స్‌షోరూమ్ ధరలపై 5శాతం వరకు పెంపు ఉండనుంది. గత కొన్ని నెలల నుంచి యూరో కరెన్సీతో పోలిస్తే భారత రూపాయి మారకం క్షీణిస్తోందని, అందుకే కార్ల ధరలు పెంచాలని నిర్ణయించినట్లు మెర్సిడెస్ బెంజ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ సంతోష్ అయ్యర్ అన్నారు. ఏప్రిల్ 1 నుంచి మెర్సిడెస్ బెంజ్ ఏ-క్లాస్ లిమోసిన్ ధర రూ.2లక్షలు, జిఎల్ఎ ఎస్‌యువి ధర రూ.7 లక్షల వరకు పెరగనుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14